ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
16
బుధవారం 3 జనవరి 2018





తారక చంద్రుడు

కర్నూలు నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మంగళవారం రాత్రి పున్నమి చంద్రుడు.. అన్న నందమూరి తారక రామారావు చేతిలో ఇమిడిపోయినట్లుగా..

టికెట్ వార్





- రాబోయే ఎన్నికల్లో కర్నూలు నుంచే పోటీ చేస్తా: ఎస్వీ..
- కర్నూలు అసెంబ్లీ టికెట్ నాదే: టీజీ భరత్
- ఏడాదిన్నర ముందే కర్నూలులో 'సీటు' గొడవ..
- అధికారపార్టీ నాయకుల మధ్య భగ్గుమన్న విభేదాలు

కర్నూలు అసెంబ్లీ టికెట్ నూటికి నూరు శాతం నాకే వస్తుంది. నగర ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా..? ఎప్పుడు టీజీ భరత్‌ను గెలిపించాలా? అని ఎదురు చూస్తున్నారు. నా తండ్రి టీజీ వెంకటేశ్ గత పదేళ్లలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచారు.

-టీజీ భరత్

అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా కర్నూలు నుంచే పోటీ చేస్తా. ఆళ్లగడ్డ, పత్తికొండ, విజయ వాడ నుంచి పోటీ చేస్తానని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి వదంతులు నమ్మకండి. ఓట్లకోసం త్వరలో మళ్లీ మీ ఇళ్ల వద్దకు వస్తా. ఆశీర్వదించండి.

-ఎస్వీ

9

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన

కలెక్టర్, ఎస్పీ

సిద్ధాపురం ఎత్తిపోతల ట్రయల్ రన్

6

బీజేపీకి పుట్టగతులు

ఉండవు

వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెబుతాం

ఫారూఖ్‌ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నాలో ముస్లిం ప్రతినిధులు



నగరంలో ముస్లింల ర్యాలీ



పులికొండలో రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న డిప్యూటీ సీఎం

ఊరును మరవకూడదు

- ఎక్కడ స్థిరపడినా పుట్టిన ఊరును గుర్తుంచుకోవాలి
- అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తాం
- జన్మభూమిలో ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి

7



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ సత్యనారాయణ, ఎమ్మెల్యే బుడ్డా

మౌలిక సదుపాయాలే లక్ష్యం

- పార్టీలకు అతీతంగా ప్రభుత్వ ఫలాలు అందిస్తాం
- సమాజ వికాసంలో ప్రజలందరు భాగస్వాములు కావాలి
- జన్మభూమి-మాఊరులో కలెక్టర్ ఎస్.సత్యనారాయణ

ఇంకెంతమంది చావాలి?

- నిర్లక్ష్యానికి నాలుగు ప్రాణాలు బలి
- కొటేకల్లు వద్ద ఆటోను ఢీకొన్న లారీ
- మరో పది మందికి తీవ్రగాయాలు
- మిన్నంటిన కుటుంబీకుల రోదన

వివరాలు 3లో..

630 కిలోమీటర్ల దూరం.. ఒక్కడే డ్రైవర్.. అదీ లారీలో.. చంపేయండని రోడ్డు మీదకు వదిలేస్తారా? చనిపోయేది ఎవరో కదాని మిన్నకుండి పోతారా? అయితే గియితే కేసు.. అరెస్టు.. రిమాండ్.. బెయిల్.. ఓస్ ఇంతేకదా అన్న నిర్లక్ష్యమా? పాలకులు, అధికారులు అస్సలు పట్టించుకోరా? ఎమ్మిగనూరు మండలం కోటేకల్లు సమీపాన ఆటోను లారీ ఢీకొనడంతో నలుగురు మృతి చెందారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆటోతో జీవనం సాగించే భీమ లింగారెడ్డి(32), బతుకుదెరువు కోసం వలసబాట పట్టిన కర్రెమ్మ(55), సంతకు వెళ్తున్న ఖాదర్‌బాషా(45), పింఛన్ డబ్బు కోసం వెళ్తున్న అంజినమ్మ(55).. వీరే మృతులంతా. పెద్దదిక్కును కోల్పోయిన వీరి కుటుంబాలకు ఆసరా ఎవరు? సాయం చేస్తారు సరే.. ప్రాణం తెచ్చివ్వగలరా? ఇంకా ఎన్నాళ్లీ నిర్లక్ష్యం? ఇంకా ఎంతమంది చావాలి?



మృతి చెందిన కర్రెమ్మ, బోయ బండ్రు అంజినమ్మ, ఖాదర్‌బాషా, భీమలింగారెడ్డి (ఫైల్ ఫొటోలు)



ఘటనా స్థలం



ఒకటో తేదీనే..

నంద్యాలలో ఎస్‌పీజీ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల



- ఎయిడెడ్ సిబ్బందికి ఇక ప్రతి నెలా తొలిరోజే జీతం
- నెరవేరిన 30 ఏళ్ల డిమాండ్
- ఖాజానా శాఖకు అందిన ఉత్తర్వులు
- ఉపాధ్యాయ, అధ్యాపక, సిబ్బందిలో ఆనందం

నంద్యాల (ఎడ్యుకేషన్) జనవరి, 2: ఎయిడెడ్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపక, సిబ్బంది డిమాండ్‌ను ఎట్టకేలకు ప్రభుత్వం అలకించింది. ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ఉన్నతాధికారులు విస్తృతస్థాయిలో సమీక్షించాక 30 ఏళ్లుగా ఎయిడెడ్ సిబ్బంది పోరాటాన్ని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వం జారీ చేసిన 182 జీవోను సవరించి జీవో నంబర్ 196ను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర మంగళవారం విడుదల చేశారు. ఈనెల నుంచే ఈ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉన్నా సాంకేతికపరమైన సర్దుబాట్లు చేయకోవడంతో కొత్త సంవత్సరం జనవరి ఒకటి నుంచి చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి ప్రతి మూడు, నాలుగు నెలలకోసారి మాత్రమే ఇప్పటి వరకు జాతాలు చెల్లించేవారు. అది కూడా ప్రభుత్వం విడుదల చేసే గ్రాంట్లను బట్టి ఉండేది. ప్రభుత్వ ఉపాధ్యాయులకు సమానంగా వారు పని చేస్తున్నా అరకొర వేతనం వచ్చేది. అందువల్ల తమకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బందిలాగే జీతాలు ఒకటో తేదీన ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌తో ఎయిడెడ్ ఉద్యోగుల సంఘం గత ముప్పై ఏళ్లుగా పోరాడుతోంది. అనేక ప్రభుత్వాలు మారినా ఈ సమస్యను పట్టించుకోలేదు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎయిడెడ్ ఉద్యోగుల ప్రధాన సమస్య పరిష్కారానికి ఆర్థిక శాఖతో చర్చించి ఈ నిర్ణయం తీసుకుంది.

సాంకేతిక సర్దుబాట్లు

ఎయిడెడ్ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు నేరుగా ఇవ్వడానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. అయి తే జిల్లా ఖజానా నుంచి సంబంధిత ఉప ఖజానా కార్యాలయాలకు నిర్దిష్టమైన ఆదేశాలు ఇంకా చేరలేదు. సాంకేతికపరమైన సర్దుబాట్లు చేస్తున్నందున కొత్త సంవత్సరం కానుకగా జీతాలు వస్తాయనే ఆశతో ఉద్యోగులున్నారు.

జిల్లాకు ఆదేశాలు

ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లించేందుకు డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ జీవో ప్రకారం 010 పద్దులోకి మార్చి ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లించేలా ఉత్తర్వులు జ ా రీ చేసింది. స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక(పాలిటెక్నిక్), వైద్య విద్యా సంస్థలకు వర్తించేలా నిర్ణయం తీసుకున్నారు. వేతనాలు చెల్లించేందుకు రూపొందించిన విధి విధానాలను అమలు చేయాలని జిల్లా అధికారులకు అదేశాలు జారీ చేశారు.

బయోమెట్రిక్ తప్పని సరి

ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన ఆదేశాల ప్రకారం డిసెంబర్ 31వ తేదీ నుంచి అన్ని విద్యాసంస్థల్లో బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేయాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఆయా ఎయిడెడ్ విద్యాసంస్థల నిర్వాహకులు, అధికారులు బయోమెట్రిక్ యంత్రాలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు.

హర్షించదగ్గ విషయం

ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో సమానంగా పని చేస్తున్న ఎయిడెడ్ ఉపాధ్యాయులకు జీతాలు ఎప్పుడుపడితే అప్పుడు ఇస్తున్నారు. ఈ సమస్యపై ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశాం. ఈ నిర్ణయం ఎయిడెడ్ సిబ్బందికి సంతోషకరం. అలాగే ఎయిడెడ్ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

-బీజే మాణిక్యంరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఏపీటీఎఫ్, నంద్యాల



30 ఏళ్ల పోరాట ఫలితం

ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న బోధన, భోధనేతర సిబ్బందికి జీతాలు ఒకటో తేదీనే ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం హర్షించదగ్గ విషయం. ఇది 30 ఏళ్ల పోరాట ఫలితం. ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించి కారుణ్య నియామకాలకు సీఎం ఆమోదం తెలిపారు. కాగా ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో బోధనేతర సిబ్బంది పోస్టులు ఉండవు కాబట్టి వాటిని ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ చేసి మార్చి ఇవ్వాలని కోరుతున్నాం.

-విక్టర్ ఇమ్మానియేలు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఏపీ టీచర్స్ గిల్డ్ (ఎయిడెడ్), కర్నూలు



గ్రాట్యుటీ - సరెండర్ లీవ్‌పై ట్యాక్స్ మినహాయించాలి

- విద్యుత్ 1104 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణయ్య

కర్నూలు(రాజ్‌విహార్), జనవరి 2: విద్యుత్ ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత వచ్చే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌పై విధించే ఇన్‌కం ట్యాక్స్ మినహాయించాలని విద్యుత్ 1104 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణయ్య డిమాండ్ చేశారు. జెన్‌కో జారీ చేసిన డిస్కంలో కూడా అమలు చేయాలనుకుంటున్న ఈ ప్రతిపాదనకు సంబంధించిన ఎఫ్ నెం. 15/2017-3 తేదీ 21.2.2017ను రద్దు చేయాలన్నారు. 30 ఏళ్లకు పైగా ప్రజలకు సేవలందిస్తే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అయిన గ్రాట్యుటీ - సరెండర్ లీవ్‌లో 1/3 భాగంపై ఇన్‌కం ట్యాక్స్ విధించడం సమంజసం కాదన్నారు. దీని వల్ల లక్షల రూపాయలు ఉద్యోగి సంపాదన నుంచి ట్యాక్స్ రూపంలో ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు వీటిపై మినహాయింపు ఇచ్చారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు కూడా ప్రభుత్వ ఆదీనంలో పనిచేస్తున్నామన్నారు. కనుక తమ ఉద్యోగులకు కూడా గ్రాట్యుటీ, సరెండర్ లీవ్ 1/3పై విధించే ఇన్‌కం ట్యాక్స్ మినహాయించాలని డిమాండ్ చేశాం. దీనిపై తమ యూనియన్ తరపున ఇప్పటికే ట్రాన్స్‌కో యాజమాన్యానికి వినతిపత్రం అందజేశామన్నారు.



ఖాళీలు భర్తీ చేయాలి

- పదోన్నతులు కల్పించాలి
- ఆర్ అండ్ బీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.ప్రసాద్‌రెడ్డి

కర్నూలు(రాజ్‌విహార్), జనవరి 2: పని ఒత్తిడి పెరిగింది.. పర్యవేక్షణ తగ్గింది.. ఎప్పటికప్పుడు పదవీ విరమణలు జరుగుతున్నాయి.. అయినా కొన్నేళ్లుగా ఖాళీలు భర్తీ చేయడం లేదని ఆర్ అండ్ బీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.ప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన ఆర్ అండ్ బీలోని సమస్యలు ఇంకా ఇలా ప్రస్తావించారు.

- ఆర్ అండ్ బీ జిల్లా సర్కిల్‌లో 14 జూనియర్ టెక్నికల్ అధికారులు, 7 టెక్నికల్ అధికారుల ఖాళీలున్నాయి.
- ఖాళీలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా కానీ, కారుణ్య నియామకాల ద్వారా కానీ భర్తీ చేయాలి.
- జోన్-4లో ఏళ్ల తరబడి పదోన్నతులు నిలిచిపోయాయి. జూనియర్ టెక్నికల్ అధికారులకు ఏఈలుగా, టెక్నికల్ అధికారులకు డీఈఈలుగా పదోన్నతులు కల్పించాలి.
- అంతేకాకుండా శాఖలో అన్ని కేడర్లలో ఖాళీల భర్తీ, పదోన్నతులు కల్పించాలి.
- ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.
- 2014 పీఆర్‌సీ అరియర్స్ బకాయి వెంటనే మంజూరు చేయాలి.
- 2018 పీఆర్‌సీ కమిటీ వేయాలి.
- సీపీఎస్(కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) విధానం రద్దుచేయాలి.

సీపీఎస్ రద్దు చేయాల్సిందే

- దశలవారీ ఉద్యమానికి సిద్ధం
- 9న జన్మభూమి-మా ఊరును బహిష్కరించి ధర్నాలు
- ఏపీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడి పిలుపు

కర్నూలు(కలెక్టరేట్) జనవరి 02 : సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ ఏపీఎన్జీవో నాయకులు ఉద్యమం ఆరంభించారు. మంగళవారం ఎన్జీవోస్ హోంలో సంస్థ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెంగళ్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి.. పాత పెన్షన్ విధానం కొనసాగించాలని ప్రభుత్వానికి పదేపదే విన్నవిస్తున్నా పట్టించుకోకపోవడంతో ఉద్యమాన్ని ప్రారంభించామని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం నిర్వహించామన్నారు. సీపీఎస్ విధానం రద్దుపై ఈనెల 9న జిల్లాలో కలెక్టరేట్, తాలుకా కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలనే నిర్ణయించామని తెలిపారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని బహిష్కరించి ఈ ధర్నా కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ నాన్ గజిటెడ్ ఉద్యోగులు పాల్గొనాలని సూచించారు. ప్రధానంగా సీపీఎస్ రద్దు, ఉద్యోగులకు పీఆర్‌సీ, పీసీఆర్, డీఏ అరియర్స్ తదితర డిమాండ్లతో ఆందోళన చేపడతామని అన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ధర్నాలు జరుగుతాయని అన్నారు. అప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోతే దశలవారీగా ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జవహర్‌లాల్, కోశాధికారి పి.రామకృష్ణారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు దస్తగిరి రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ, సుధాకరరెడ్డి, రాజశేఖరరెడ్డి, తాలుకా కమిటీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు వెంగళ్‌రెడ్డి

ఎకో టూరిజం కేంద్రానికి విదేశీయులు

ఆత్మకూరు, జనవరి 2: నల్లమల అటవీ ప్రాంతంలోని బైర్లూటి వద్ద ఏర్పాటు చేసిన ఎకోటూరిజం కేంద్రాన్ని మంగళవారం ఫ్రాన్స్ దేశస్థులు సందర్శించారు. సోమవారం రాత్రి వారు ఈ కేంద్రానికి చేరుకుని అక్కడే బస చేశారు. మంగళవారం ఉదయం అక్కడి ప్రకృతి అందాలను వీక్షించారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కాటేజీల్లో గడపడం మధురానుభూతి కలిగినట్లు తెలిపారు. జంగిల్ సఫారీలో పాల్గొని నల్లమలలోని సహజ సిద్ధమైన అందాలను తిలకరించారు. దారి పొడవునా భారీ వృక్షాలు, వన్యప్రాణులను, పక్షు లను వీక్షించారు. ఇదిలావుంటే ఇంటర్నెట్‌లో నల్లమల జంగిల్ సఫారీ పేరిట ఉన్న వెబ్‌సైట్ ద్వారా ముందస్తుగా కాటేజీలను బుక్ చేసుకుని ఇక్కడి చేరుకున్నట్లు వారు తెలిపారు.



ఎకోటూరిజం కేంద్రాన్ని సందర్శించిన ఫ్రాన్స్‌వాసులు

ఘోర రోడ్డు ప్రమాదం

ఎమ్మిగనూరు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎమ్మిగనూరు నుంచి ఆదోనికి ప్రయాణికులతో బయల్దేరిన ఆటోను కర్ణాటక రాష్ట్రం దావణగేరి నుంచి గుంటూరుకు ఎక్స్‌కవేటర్‌ను తీసుకెళ్తున్నలారీ ఢీ కొట్టింది. కోటేకల్ మలుపు వద్ద జరిగిన ఈ ఘటనలో అక్కడికక్కడే నలుగురు మృత్యువాతపడ్డారు. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను పోలీసులు, స్థానికులు వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

» ఆటోను ఢీకొన్న లారీ » నలుగురి మృతి
» 10 మందికి తీవ్రగాయాలు » కోటేకల్లు మలుపు వద్ద ఘటన

ఎమ్మిగనూరుటౌన్, జనవరి 2: ఎమ్మిగనూరు పట్టణం ఎస్ఎంటీ కాలనీకి చెందిన భీమలింగారెడ్డి(32) సెంట్రింగ్ పని చేసేవాడు. కూలీ గిట్టుబాటు కాకపోవడంతో రెండు నెలల క్రితం టాటా ఏసీ ఆటో కొని తిప్పుతున్నాడు. కలుగొట్ల గ్రామానికి చెందిన జయ్యన్న, ఆదోనికి చెందిన నూర్‌అహ్మద్, చిలకలడోణకు చెందిన రామాంజినేయులు, విరుపాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసాచారి, ఎమ్మిగనూరుకు చెందిన బసిరెడ్డి పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, ఎమ్మిగనూరుకు చెందిన హెచ్.మురవణి ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్, ముగతికి చెందిన అన్వర్‌బాషా ఆటోలో ఉన్నారు. వీరితో పాటు బనవాసిఫారానికి చెందిన ఖాదర్‌బాషా, బనవాసికి చెందిన మాదిగ రాజు, కోటేకల్లు గ్రామం వద్ద ఈరన్న, దేవదాసు, అంజినమ్మ, కర్రెమ్మ అతని ఆటో ఎక్కారు. ఆటో ఎమ్మిగనూరు నుంచి ఆదోనికి బయల్దేరింది. కోటేకల్లు మలుపుదాటాక వీరి ఆటోను కర్ణాటకలోని దావణగేరి నుంచి గుంటూరుకు ఎక్స్‌కవేటర్ తరలిస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ భీమలింగారెడ్డి(32) ఆటోలోనే ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో వెనుకవైపు కూర్చున్న కర్రెమ్మ (55), బోయ బంద్రు అంజినమ్మ(55) ఆటోలోంచి కింద పడి రహదారి పక్కన రక్షణ కోసం ఏర్పాటుచేసిన ఇనుపరేకుకు బలంగా కొట్టుకుని అక్కడికక్కడే మృతి చెందారు. ఖాదర్ భాషా (45) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యవాతపడ్డాడు.

క్షతగాత్రులు వీరే

ఆటోలో ప్రయాణిస్తున్న మిగతా వారు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు రెండు 108 అంబులెన్స్‌లు, పోలీస్ రోడ్ సెఫ్టీ వాహనాల్లో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమచికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ప్రముఖుల పరామర్శ

ప్రమాద ఘటన తెలిసి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఎంపీపీ శంకరయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొండయ్య, మాజీ మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ సంజన్న చౌదరి, కౌన్సిలర్లు, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, జనసేన పార్టీ నాయకుడు వల్లా వరుణ్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు మృతదేహాలను చూసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. క్షతగ్రాతులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి మృతుల కుటుంబాలకు చంద్రన్నబీమా పథకం తక్షణ ఆర్థిక సాయంగా ఒక్కో కుటుంబానికి రూ.5వేలు అందజేసి, మృతుల కుటుంబాలను ఆదుకుంటామన్నారు. మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఒక్కో కుటుంబానికి రూ.4వేలు చొప్పున ఆర్థిక సాయం చేశారు.



మృతిచెందిన ఖాదర్‌బాషా



అంజినమ్మ



భీమాలింగారెడ్డి



కర్రెమ్మ



ప్రమాదానికి కారణమైన లారీ

మృతుల వివరాలు

వలస వెళ్తూ..:

ఎమ్మిగనూరు మండలం కోటేకల్లుకు చెందిన కర్రెమ్మ(55) బతుకు దెరువు కోసం బొంబాయికి వలస వెళ్లాలని ఆటో ఎక్కింది. రైలు దాకా వస్తానని ఆమె పెద్దకుమారుడు దేవదాసు కూడా ఆటో ఎక్కాడు. ఆటో ఎక్కిన పది నిమిషాలకే ఘోరం జరిగింది. దేవదాసు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. కర్రెమ్మ చనిపోయింది. కర్రెమ్మకు భర్త నాగన్న, ఇద్దరు కుమారులు ఉన్నారు.

సరుకుల కోసం ..

ఎమ్మిగనూరు మండలం బనవాసి ఫారం గ్రామానికి చెందిన ఖాదర్‌బాషా (45) గ్రామంలో హోటల్ నిర్వహిస్తున్నాడు. సరుకులు ఆగిపోవడంతో కూరగాయాలు, నిత్యావరాలు కొందామని రోడ్డుపైకి వచ్చి ఆటో ఎక్కాడు. ఖాదర్‌బాషాకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

ఫించన్ కోసం బయల్దేరి..

ఎమ్మిగనూరు మండలం కోటేకల్లుకు చిన్నబసప్ప భార్య బోయ బంద్రు అంజినమ్మ (55) ఆదోని బ్యాంకులో ఫించన్ తీసుకునేందుకు ఆటో ఎక్కింది. అంజినమ్మ భర్త ఐదేళ్ల క్రితం చనిపోయాడు. కొడుకు, ఇద్దరు కుమార్తెలకు పెళ్లి చేశారు. మరో ఇద్దరు కూతుర్లకు పెళ్లి చేయాల్సి ఉంది.

లారీకి ఒక్కడే డ్రైవర్

దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు వాహనాల్లో ఇద్దరు డ్రైవర్లు ఉండాలి. కానీ ఎక్స్‌కవేటర్‌ను తీసుకెళ్తున్న లారీకి ఒక్కడే డ్రైవర్ ఉన్నాడు. డ్రైవర్ నిద్రలేమి, అలసట ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. కాగా ఎమ్మిగనూరు- ఆదోని 167వ జాతీయ రహదారిని గత ఏడాది నిర్మించారు. అక్కడక్కడా రహదారి కుంగిపోయింది. ప్రమాదం జరిగిన చోట రహదారి కుంగిపోవడంతో వేగంగా వస్తు న్న రెండు వాహనాలు అదుపు తప్పి ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు.

ఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ

ఆదోని డీఎస్పీ అంకినీడు ప్రసాద్, ఎమ్మిగనూరు తాలుకా సీఐ ప్రసాద్ ఘటన స్థలాన్ని చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. సీఐ మాట్లాడుతూ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, లారీ డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేస్తామని చెప్పారు.

చెన్నంపల్లి కోటలో కొనసాగుతున్న తవ్వకాలు



చెన్నంపల్లి కోటలో తవ్వకాలు చేస్తున్న కూలీలు

పత్తికొండ, జనవరి2: తుగ్గలి మండల పరిధిలోని చెన్నంపల్లి కోటలో ప్రభుత్వం ఖనిజ నిక్షేపాల కోసం చేపడుతున్న తవ్వకాలు 21వరోజు కొనసాగాయి.

కోట బురుజు ప్రాంతంలో చేపట్టిన తవ్వకాలు మంగళవారం 15 అడుగుల లోతుకు చేరుకున్నాయి. ఆదోని ఆర్డీవో ఓబులేసు పనులను పర్యవేక్షించారు. కాగా కోటలో ఖనిజనిక్షేపాల అన్వేషణ కోసం రావాల్సిన యంత్రాలు కలకత్తా నుంచి రావాల్సి ఉందని, మరో రెండు రోజుల్లో తవ్వకాల ప్రాంతానికి యంత్రాలు చేరుకునే అవకాశం ఉందని అధికారుల వర్గాల సమాచారం. కాగా 21రోజుల తవ్వకాల్లో ఎముకలు, ఏనుగు దంతాలు తప్ప ఇప్పటి వరకు ఖనిజనిక్షేపాల ఆనవాళ్లు తవ్వకాల్లో బయటపడలేదు.

21వరోజు నామమాత్రపు పనులు

పత్తికొండ/తుగ్గలి, జనవరి2: ఆర్డీవో ఓబులేసు ఆధ్వర్యంలో ఐదుగురు కూలీలు కోట బురుజు ప్రాంతంలో మంగళవారం 5 అడుగుల మేర తవ్వకాలు చేపట్టి సాయంత్రానికి పనులు నిలిపివేశారు. ప్రస్తుతం స్కానర్లు గుర్తించిన ప్రాంతంలో తవ్వకాలు చేపడుతున్నామని చెబుతున్న అధికారులు ఖనిజనిక్షేపాలు గుర్తించే యంత్రాలు వచ్చే వరకు పనులు వేగవంతం కాబోవని చెబుతున్నారు.

జీఎస్ఐ అధికారుల రాకకు కారణమేంటో?

చెన్నంపల్లి కోటలో తవ్వకాలను పరిశీలించేందుకు సోమవారం జీఎస్ఐ అధికారులు వచ్చి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే అధికారుల సమాచారం ప్రకారం తవ్వకాల ప్రాంతంలో భూమి లోపల నేల స్వభావం, ఖనిజనిక్షేపాల ఉనికి పరిశీలించే యంత్రాల ఉపయోగించే వాతావరణం ఆ ప్రాంతంలో ఉందో లేదోనని తెలుసుకునేందుకే జీఎస్ఐ అధికారులు వచ్చి వెళ్లినట్లు చెబుతున్నారు.

సదరు స్కానర్లు కలకత్తా నుంచి విమానంలో హైదరాబాద్‌కు అక్కడ నుంచి వాహనంలో చెన్నంపల్లికి చేరుకునే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

విత్తనాల అనధికార నిల్వలపై దాడులు

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 2: పత్తి విత్తనాలను అనధికారికంగా నిల్వ చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్, క్వాలిటీ కంట్రోల్ జిల్లా అధికారి మల్లికార్జునరావు హెచ్చరించారు. కమిషనర్ ఆదేశాల మేరకు బీటీ పత్తివిత్తనాలను అనుమతులేకుండా నిల్వ చేస్తున్న వ్యాపారులపై కేసులు పెడుతున్నామని స్పష్టం చేస్తున్నారు. వచ్చే ఖరీఫ్‌లో రైతులకు నాశిరకం పత్తివిత్తనాలు పంపిణీ జరక్కుండా నివారించేందుకే ఈ చర్యలు చేపట్టామని డిప్యూటీ డైరెక్టర్ స్పష్టం చేశారు.

టెండరు ప్రకటన

టెండరు నోటిస్1/2018 తేది.3.01.2018

క్రింద కనబరచిన దేవస్థానమునకు గాను సీల్డు టెండర్లను దేవదాయశాఖ మరియు ఇతర ప్రభుత్వ శాఖలలో రిజిస్టర్ కాబడిన కాంట్రాక్టర్ల నుండి టెండర్లను ఆహ్వానించబడుచున్నవి.

వ.నెం.	దేవాలయం పేరు గ్రామం	పనిపేరు	అంచనా విలువ	కాంట్రాక్టర్ల శ్రేణి	ధరవత్తు పైకం	టెండర్ల ఖరీదు	పనిపూర్తి చేయుకాలం
1.	శ్రీ గౌరీభోగేశ్వర స్వామి దేవస్థానము చకరాజువేముల (గ్రా) దొర్నిపాడు (మండలం)	స్లాబు కారకుండా ప్లాస్టింగ్ చేయుట మరియు దేవస్థానమునకు రంగులు వేయుట	1,77,166/-	5 ఆపైన	4,429/-	1,000/-	3 నెలలు

షరతులు:1. టెండరు షెడ్యూల్స్ కొరకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారికి 8.01.2018 తేదిలోగా దరఖాస్తు చేసుకోనవలెను. దరఖాస్తుతో పాటు ధరవత్తు పైకం డి.డి. ద్వారా చెల్లించవలెను. మరియు కాంట్రాక్టరు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా జతపరుచవలెను. టెండరు ఖరీదు నగదుగా చెల్లించవలయును. **2.** పై పనికిగాను ధరవత్తు పైకం డి.డి. కార్యనిర్వహణాధికారి శ్రీ గౌరీభోగేశ్వర, లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానము చకరాజువేముల (గ్రా) పేరు పై డి.డి. తీయవలయును. **3.** టెండర్ షెడ్యూల్స్ ఈ క్రింది తెలిపిన చిరునామ కార్యాలయములో తేది 12-01-18 నుండి 14-01-18వరకు జారీచేయబడును. సీల్డు కవరుపై పనిపేరు, సొంత చిరునామా రాయవలయును. **4.** సీల్డు టెండరులు తేదీ 17.01.2018న సాయంత్రం 3 గంటలలోగా క్రింద తెలిపిన కార్యాలయంలో అందచేయవలయును అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు హాజరైన టెండర్ల దార్ల సమక్షంలో 17.01.18 టెండర్లు తెరువబడును. **5.** ఏ కారణం చూపకయే ఏ ఒక్క టెండరు కానీ లేదా అన్నీ టెండర్లు కానీ రద్దు చేయు అధికారం కార్యనిర్వహణాధికారికి కలదు.

ఇట్లు, యస్.మోహన్ కార్యనిర్వాహణాధికారి

నంద్యాల టౌన్



వాసవీ మాతకు ఊంజల సేవ

నంద్యాల (కల్చరల్), జనవరి 2: నంద్యాల పట్టణంలోని మెయిన్ బజార్‌లో గల వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఊంజల సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకూరు విజయకుమార్‌శెట్టి, గుండా చిన్న వెంకటేశ్వర్లు, గుండా సుబ్బయ్య, మహిళలు పాల్గొన్నారు.

జన్మభూమి సేవలో భాగం కండి: ఫరూక్

నందవ్యాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల టౌన్, జనవరి 2: ప్రతి ఒక్కరూ జన్మభూమి సేవలో భాగం కావాలని శాసనమండలి చైర్మన్ ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 1,2,3,4 వార్డుల్లో మంగళవారం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్ ఫరూక్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జన్మభూమి కార్యక్రమం చేపట్టారని పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేదలందరికీ అందేవిధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి ఆశలు, ఆశయాలకు అనుగుణంగా నంద్యాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. నంద్యాలకు మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.140 కోట్లు వెలుగోడు రిజర్వాయర్ నుంచి నంద్యాలకు నీరు అందించడానికి పైపు లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పట్టణంలో ఇరుకుగా ఉన్న రోడ్లను వెడల్పు చేసి సుందర నంద్యాలగా మార్చుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మోదకొండ, వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్‌కుమార్, కౌన్సిలర్లు, పలువురు పాల్గొన్నారు.

'సిబ్బంది పనితీరుతోనే గ్రామాభివృద్ధి'

నంద్యాల రూరల్, జనవరి 2: ప్రభుత్వ శాఖల సిబ్బంది పని తీరుపైనే గ్రామాల అభివృద్ధి ఆధారపడి ఉంటుందని మండల నోడల్ అధికారి జయకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దకొట్టాల గ్రామంలో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నోడల్ అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలో రేషన్ సరిగా అందుతుందా లేదా.. అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయా లేదా, గృహాలు లేని వారు ఎంత మంది ఉన్నారు అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరారు. చంద్రన్న బీమాకు కూడా గ్రామంలో అందరూ దరఖాస్తు చేసుకున్నట్లు ఏపీఎం రాంశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సత్యరాజు, ఎంపీపీ రామోజీ ప్రభాకర్, సర్పంచ్ జయపాపిరెడ్డి, విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖ, ఐసీడీఎస్, గ్రామ పొదుపు సంగం సభ్యులు పాల్గొన్నారు.

'పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు'

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 2: బడుగు, బలహీన, పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వినూత్న సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని నంద్యాల ఆర్డీవో కార్యాలయం ఏవో శివరామిరెడ్డి అన్నారు. మంగళవారం రామకృష్ణా విద్యాసంస్థల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద ఆడిటోరియంలో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం ఏవో శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలలోనికి తీసుకెళ్లేందుకు, ప్రజల సమస్యల పరిష్కారానికి జన్మభూమి వేదికగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శివారెడ్డి, జన్మభూమి కార్యక్రమ సమన్వయకర్త ఎన్‌వీ రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ పీవోలు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, మేరీ, రమణమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండలి చైర్మన్ ఎన్ఎండీ ఫరూక్, చిత్రంలో ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

'అర్హులందరికీ సంక్షేమ పథకాలు'

గడివేముల, జనవరి 2: ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గడివేముల మండల ప్రత్యేక అధికారి, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ అంజద్ ఆలీ తెలిపారు. మంగళవారం గడివేముల మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో తహసీల్దార్ వెంకటేష్ నాయక్ బృందం, బూజునూరు గ్రామంలో ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల అధికారుల బృందం ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. బూజునూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలు తమకు కూలి డబ్బులు ఇవ్వలేదని, ఓసీ కాలనీలో మంచినీటిని సరఫరా చేసే పైపు లైన్లను మార్చాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బిలకలగూడూరు గ్రామంలో 43 మందికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అధికారులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు లూయిస్ బ్రెయిలీ జయంతి

నంద్యాల రూరల్, జనవరి 2: అంధుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను ఈ నెల 4వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా స్థానిక ఎస్‌పీజీ పాఠశాల ఆవరణలో 3వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు అంధ విద్యార్థులకు, దివ్యాంగులకు ఆటలు, సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 4న విజేతలకు బహుమతులను ప్రముఖ వ్యాపారవేత్త పోచా బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా అందజేస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిబ్బంది చర్చిల్, శాంతమ్మ పాల్గొన్నారు.

'విద్యార్థుల్లో పెరుగుతున్న దృష్టి లోపం'



విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

పాణ్యం, జనవరి 2: నేటి విద్యార్థుల్లో దృష్టి లోపం నానాటికీ పెరిగిపోతుందని కంటి వైద్యాధికారి కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో 432 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 22 మందికి దృష్టిలోపం గుర్తించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. పోషకాహార లోపం, టీవీలు, స్మార్ట్ ఫోన్‌ల వాడకం ఇందుకు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జ్యోత్స్న, వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'మౌజాన్ హత్యపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరగాలి'

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 2: రాజమండ్రి లాలా చెరువు నూరానీ మసీదు మౌజాన్ ఫరూఖ్ సాహెబ్ హత్యపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరగాలని ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ముర్తుజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మసీదులపై మతోన్మాద దాడులు, హత్యాకాండలపై నిరసన అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక కుబ్రా షాదిఖానాలో జరిగిన ఈ సమావేశానికి వివిధ ముస్లిం మైనార్టీ సంఘాలు, సీపీఐ, సీపీఎం, అనుబంధ సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎండీ ముర్తుజా మాట్లాడుతూ మౌజాన్ ఫరూఖ్ సాహెబ్‌ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మౌలానా అబ్దుల్ షుకూర్, హఫీజ్ అహ్మద్‌బాషా, మస్తాన్‌వలి, గౌస్, సద్దాం హుసేన్ పాల్గొన్నారు.

పేద పిల్లలకు దుస్తుల పంపిణీ

గోస్పాడు, జనవరి 2: ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మండలంలో 50 మంది పేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేసినట్లు ఎంఆర్‌పీఎస్ నాయకులు మోహన్, ఓబులపతి తెలిపారు. ఎంఆర్‌పీఎస్ పేదల పక్షాన ఉంటుందని, వారికి న్యాయం జరిగేందుకు అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు.



పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు

విద్యార్థులకు మిఠాయిల పంపిణీ

నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని గోస్పాడు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మీసేవ నిర్వాహకులు మనోజ్, ఉసేన్ మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు.

ఎన్‌సీపీ సచిన్ క్రికెట్ పోటీలు ప్రారంభం

నంద్యాల రూరల్, జనవరి 2: నంద్యాల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్‌సీపీ సచిన్ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో పోటీలను ప్రారంభించారు. క్రికెట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు పోచా బ్రహ్మానందరెడ్డి సౌజన్యంతో గత 15 సంవత్సరాలుగా ఎన్‌సీపీ-సచిన్ టెండూల్కర్ ట్రోఫీ పోటీలను నిర్వహిస్తున్నారు. సంఘం అధ్యక్షుడు డాక్టర్ జి.రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవానికి స్పాన్సర్ పోచా బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ నాకౌట్ విధానంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభ మ్యాచ్‌కు గురురాజ స్కూల్, చైతన్య స్కూల్ జట్ల మధ్య టాస్ వేసి క్రీడాకారులను అతిథులు పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ స్వామిరెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు చేరువలో ఏపీజీబీ సేవలు: సుజల

నంద్యాల, జనవరి 2: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో వివిధ రకాల సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బ్యాంకింగ్ సేవలు ప్రజలకు చేరువ కావడం అభినందనీయమని నంది గ్రూపు సంస్థల ఎండీ సుజల అన్నారు. మంగళవారం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ హ్యాపీ హోమ్ ధ్వమాసోత్సవాలను ఆమె ప్రారంభించారు. రీజనల్ మేనేజర్ శివశంకర్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుజల మాట్లాడుతూ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ రోజు రోజుకూ ప్రజలు, ఖాతాదారుల సహకారంతో ఉన్నత స్థాయికి ఎదుగుతున్నదని అన్నారు. ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలో ఎంతో పోటీ ఉన్నప్పటికీ జాతీయ బ్యాంక్‌లకు పోటీగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ దీటుగా నిలుస్తూ సేవలు అందిస్తోందని అన్నారు. ఏపీజీబీ కొత్త ఏడాదిలో ఇంటి రుణాల మంజూరుకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టిందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్ఎం శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం గృహ రుణాలపై ఇతర బ్యాంక్‌ల కంటే తక్కువగా, ఎటువంటి ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా, తక్కువ వడ్డీ 8.95 శాతం (నూటికి 75పైసలు)తో ప్రత్యేక పథకాన్ని ప్రారంభించామన్నారు. రూ.50 లక్షలు పైబడిన రుణాలకు 8.45 శాతం వడ్డీ (నూటికి 70 పైసలు)లతో ఏపీజీబీలోనే రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. రూ.7.50 లక్షల వరకు రుణాలకు ఎటువంటి ఐటీ రిటర్న్స్ అవసరం లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. హ్యాపీహోమ్ ధ్వమాసోత్సవాలను ఈ నెల 28వ తేదీ వరకు అన్ని శాఖల సిబ్బంది పాటిస్తారన్నారు. ఔత్సాహికులు ఎవరైనా సంప్రదించి తమ సొంత ఇంటి కలను నిజం చేసుకోవాలని కోరారు. అనంతరం నంది గ్రూపు సంస్థల ఎండీ సుజల, ఆర్ఎం శివశంకర్‌రెడ్డి, అధికారులు హ్యాపీ హోమ్ ధ్వమాసోత్సవాల వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. వివిధ ఏపీజీబీ శాఖల్లో మొదటి గృహ రుణ మంజూరు పత్రాన్ని లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కార్యాలయ సీనియర్ మేనేజర్లు సంపత్‌కుమార్, రవిమోహన్, ప్రాసెసింగ్ మేనేజర్లు భాస్కర్‌రావు, మురళి, మేనేజర్లు ఆదినారాయణరెడ్డి, మునాఫ్, ప్రసాద్, జయకుమార్, కృష్ణవేణి, ఎస్‌వీ ప్రసాద్ పాల్గొన్నారు.



గృహ రుణ మంజూరు పత్రాన్ని లబ్ధిదారులకు అందజేస్తున్న సుజల, ఆర్ఎం

నంద్యాల

వైభవంగా సత్యసాయి వ్రతం

నంద్యాల (కల్చరల్), జనవరి 2: నంద్యాల పట్టణంలోని నాగుల కుంట రోడ్డులో వెలసిన సత్యసాయి బాబా మందిరంలో షిరిడీ సాయి బాబా వారి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సత్యసాయి వ్రతాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రవీణ్‌కుమార్ ఆచారత్వమున సత్యసాయి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు.



మహిళా సంక్షేమంపై దృష్టి సారించాలి: ఎమ్మెల్యే

పాణ్యం, జనవరి 2: ప్రభుత్వం మహిళా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. 5వ విడత జన్మభూమిలో భాగంగా కొనిదేడులో జరిగిన గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో కొన్ని కుటుంబాలకు ఇంటి స్థలాలు కూడా లేవన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలం లేని వారికి సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. గత నాలుగు విడతలు జన్మభూమి కార్యక్రమాల్లో అధికార పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలు అందాయని విమర్శించారు. జన్మభూమి కేవలం పింఛన్లు, రేషన్ కార్డులకే పరిమితమయిందని అన్నారు.





పాణ్యం మండలం కొణిదేడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరిత, బండిఆత్మకూరు మండలం నారాయణపురంలో తహసీల్దార్ సుధాకర్

పాఠశాల సమస్యపై గ్రామస్థుల ఆగ్రహం

కొనిదేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో వర్షాకాలంలో నీరు నిలిచి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్య పరిష్కారం కాలేదని రైతులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టాల్సి ఉండగా ఇప్పటివరకు పనులు చేపట్టలేదని టీడీపీ నాయకుడు రాంపుల్లారెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఫిరోజ్‌ఖాన్, జడ్పీటీసీ నారాయణమ్మ, సర్పంచ్ పద్మావతి, ఎంపీపీ చిన్న సంజీవుడు, ఎంపీటీసీ తిరిపాలు, ఎంపీడీవో చంద్రశేఖర్ రావు, అధికారులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న మహానంది తహసీల్దార్ సుబ్బరాయుడు

'జన్మభూమితో సమస్యల పరిష్కారం'

బండిఆత్మకూరు, జనవరి 2: ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరిస్తుందని తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో సుబ్బమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని నారాయణపురం, చిన్నదేవళాపురం గ్రామాల్లో సర్పంచ్‌లు పుల్లమ్మ, సునీతల అధ్యక్షతన అధికారులు జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు జన్మభూమి సభలకు వచ్చి గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, అలాగే ఎన్టీఆర్ గృహాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పింఛన్ మంజూరు పత్రాలు, కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్‌రెడ్డి, మధు, బుగ్గరాముడు, చిన్న పుల్లయ్య, విశ్వరూపం, ఆన్రోస్, రామకృష్ణుడు, కార్యదర్శులు మొహిద్దీన్, బాలకృష్ణ, వీఆర్వో ఫర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి రుణం తీర్చుకోవాలి'

నంద్యాల టౌన్, జనవరి 2: ప్రతి ఒక్కరూ జన్మభూమి రుణం తీర్చుకోవాలని మహానంది తహసీల్దార్ సుబ్బరాయుడు అన్నారు. జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా సీతారాంపురంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికి జన్మభూమి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సమస్యలు తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి'

గోస్పాడు, జనవరి 2: గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నోడల్ అధికారి నాగరాజు తెలిపారు. మంగళవారం తేళ్లపురి, రాయపాడు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సబ్సిడీ పథకాలను వివరించారు. సమస్యలు ఉంటే చెప్పాలన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు, పింఛన్, రేషన్‌కార్డు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పొదుపు మహిళల పిల్లలకు ఇచ్చే ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. పింఛన్లు, పక్కా ఇల్లు కావాలని ప్రజలు అధికారులకు అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణశ్రీ, తహసీల్దార్ సుధాకర్, డీటీ రామనాథ్‌రెడ్డి, ఈవో జనార్దన్, ఏపీవో రామేశ్వరమ్మ, ఏపీఎం ఎల్లయ్య, జన్మభూమి కమిటీ సభ్యులు తులసీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

6న విద్యాసంస్థల బంద్



మాట్లాడుతున్న నాగన్న

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 2: నంద్యాలలో ప్రభుత్వ డిగ్రీ, పీజీ మహిళా కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 6వ తేదీన నంద్యాలలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఆర్‌వీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీసీ నాగన్న తెలిపారు. రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ చేపడుతున్నామన్నారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ, పీజీ కళాశాలలు బంద్ పాటించాలని కోరారు. సుబ్బయ్య, దస్తగిరి, వెంకట్, నబీరసూల్, శంకర్, మునవర్, గిరి, ఖాజా పాల్గొన్నారు.

జిందాల్ పరిశ్రమ సమీపంలో దారి దోపిడీ

రూ.38 వేల నగదు, సెల్‌ఫోన్ అపహరణ

గడివేముల, జనవరి 2: గడివేముల మండలంలోని జిందాల్ పరిశ్రమ సమీపంలో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు దాడి చేసి రూ.38 వేల నగదు, ఒక సెల్‌ఫోన్ అపహరించిన కేసు నమోదైనట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు డోన్ పట్టణం శ్రీరాంనగర్‌కు చెందిన మనోహర్ జిందాల్ పరిశ్రమ సమీపంలోని శివ ట్రాన్స్‌పోర్టులో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహించేవాడని, తన విధి నిర్వహణలో భాగంగా సోమవారం రాత్రి బైక్ మీద వెళ్తుండగా జిందాల్ పరిశ్రమ సమీపంలో నలుగురు వ్యక్తులు కత్తితో బెదిరించారు. మనోహర్ వద్ద నుంచి రూ.38 వేల నగదు, ఒక సెల్‌ఫోన్ అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎంసీఐ రద్దును వ్యతిరేకిస్తూ వైద్యుల ఆందోళన

నంద్యాల, జనవరి 2: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ)ను రద్దు చేస్తూ ఆ స్థానంలో నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ ఐఎంఏ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. మంగళవారం ఐఎంఏ పిలుపు మేరకు దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా నంద్యాల శాఖ ఆధ్వర్యంలో వైద్యులు తమ తమ ఆసుపత్రుల్లో ఓపీ సేవలను పగలంతా నిలిపివేశారు. మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో వైద్యులు సమావేశమై కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా నిరసించారు. ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ అనిల్‌కుమార్, నంద్యాల శాఖ అధ్యక్షుడు డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, కార్యదర్శి బుడ్డా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ మెడికల్ కమిషన్ బిల్లు దేశంలో ఆరోగ్య రంగాన్ని కలుషితం చేసి ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతోందని అన్నారు.



కేంద్ర నిర్ణయాన్ని నిరసిస్తున్న నంద్యాల ఐఎంఏ నాయకులు

వైద్యుల ప్రమేయం లేకుండా వైద్య, ఆరోగ్య రంగాన్ని కేంద్ర నియంత్రించాలని ప్రయత్నిస్తుండటం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. బిల్లును తక్షణమే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఆసుపత్రులపై జరుగుతున్న దాడులను నిరోధించేందుకు కేంద్ర స్థాయిలో వైద్యుల రక్షణ చట్టం తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. వైద్యుల డిమాండ్‌లను పరిష్కరించాలని, లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ఐఎంఏ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల శాఖ మాజీ అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ గెలివి సహదేవుడు, డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ మధుసూదన్‌రావు, డాక్టర్ హరినాథ్‌రెడ్డి, డాక్టర్ భార్గవవర్ధన్‌రెడ్డి, డాక్టర్ మాదన్న, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ నర్మద, డాక్టర్ శిరీష, డాక్టర్ లక్ష్మీప్రసన్న, భారీ సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

5 నుంచి త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలు

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 2: నంద్యాల పట్టణం కోటవీధిలో వెలసిన పార్వతీ చంద్రమౌళీశ్వర హనుమత్ లక్ష్మణ సీతారామ సహిత త్యాగరాజ స్వామి ఆలయంలో ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు త్యాగరాజ స్వామి 251వ జయంతి, 171వ ఆరాధన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఆర్ త్యాగరాజు తెలిపారు. 5వ తేదీ శుక్రవారం త్యాగరాజ స్వామి ఆలయం నుంచి త్యాగరాజస్వామి స్వర్ణ విగ్రహంతో పురవీధుల గుండా భిక్షాటన, గ్రామోత్సవం ఉంటుందన్నారు. 6న సుప్రభాత సేవ, అభిషేకం, అష్టోత్తర పూజ ఏర్పాటు చేశామన్నారు. 7న స్థానిక విద్వాంసులచే సంగీత కచేరీలు, మహామంగళ హారతితో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. కార్యక్రమాలకు హాజరు కావాలని ఆయన కోరారు.



కన్న ఊరిని మరువరాదు

- కాంగ్రెస్ హయాంలో పెళ్లికానివారికీ ఫించన్లు
- పేదల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం
- డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి



ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కేఈ

పత్తికొండటౌన్, జనవరి2: ఎక్కడ స్థిరపడినా కన్న ఊరిని మరువరాదని డిప్యూటీ సీఎం కేఈ.కృష్ణమూర్తి పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం మొదటి రోజు పత్తికొండ మండలం పులికొండ గ్రామంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన ఊరి కోసం శక్తి మేర భాగం కావాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు పేదరిక నిర్మూలన కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. మహిళల భద్రత కోసం ప్రతి కుటుంబానికి నెలకు రూ.10వేల ఆదాయం వచ్చేలా ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెళ్లికాని వారికి కూడా ఫించన్లు ఇచ్చేవారని, కానీ చంద్రబాబు ప్రభుత్వం అర్హులకు మాత్రమే అందిస్తోందని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం చంద్రబాబు చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. పులికొండ గ్రామంలో రూ.52 లక్షలతో నీటి కుంటలు నిర్మించి ఆదర్శంగా నిలిచారన్నారు. పేదలందరికీ పక్కాగృహాలు, రేషన్‌కార్డులు, ఫించన్లు మంజూరు చేస్తామని తెలిపారు. సమస్యలున్నా, సంక్షేమ పథకాలు కావాలన్నా జన్మభూమిలో అధికారులకు అర్జీలు ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా పందికోన నుంచి పులికొండకు రోడ్డు, కొత్తపల్లి రిజర్వాయర్ నుంచి ప్రత్యేక పైపులైన్ ద్వారా శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు డిప్యూటీ సీఎంని కోరారు. సమస్యలు పరిష్కరిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో రేషన్‌కార్డులు, పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రసన్నవెంకటేష్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, ఆర్డీవో ఓబులేసు, మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివాసులు వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు ఘనస్వాగతం: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొనడానికి పులికొండ గ్రామానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం కేఈ.కృష్ణమూర్తికి గ్రామ టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. రంగనాథస్వామి దేవాలంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు.

పందికోనలో: మండల పరిధిలోని పందికోన గ్రామంలో మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు మాట్లాడుతూ పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయంటే అది చంద్రబాబు ప్రభుత్వం కృషేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, నరసింహచౌదరి, అంజినయ్యగౌడ్ పాల్గొన్నారు.

పరిష్కారానికే..

- జన్మభూమి-మాఊరులో మంత్రి అఖిలప్రియ
- సీఎంకు అండగా నిలుద్దామని పిలుపు



బత్తలూరులో చంద్రన్న కానుక పంపిణీ

ఆళ్లగడ్డ, జనవరి 2: సమస్యల పరిష్కారానికే ముఖ్యమంత్రి జన్మభూమి-మా ఊరు కార్యక్రమం చేపట్టారని మంత్రి అఖిలప్రియ అన్నారు. మంగళవారం మండలంలోని బత్తలూరు, నగర పంచాయతీలో మొదటిరోజు జరిగిన జన్మభూమి-మాఊరులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ సీఎం చంద్రబాబునాయుడు పేదలు, వృద్ధులు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నారని అన్నారు. బత్తలూరు గ్రామంలో 518 మందికి పింఛన్‌లు పంపిణీ జరుగుతున్నదని, మరో 38 మందికి కొత్తగా మంజూరయ్యాయని తెలిపారు. గ్రామంలో ఇప్పటి వరకు 9 కి.మీ రోడ్ల నిర్మాణం జరిగిందని, మిగిలిన 11 కి.మీ రోడ్లు వేయటానికి రూ.4 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని అన్నారు. పొదుపు మహిళలు నెలకు రూ.10 వేలు సంపాదించుకునేలా సీఎం చంద్రబాబునాయుడు చర్యలు తీసుకోవాలని సూచించారని తెలిపారు. ఈ మేరకు మహిళలకు కుట్టు శిక్షణ, స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పిస్తామని అన్నారు. పసుపు, కుంకుమ కింద రూ.20 లక్షలు మంజూరయ్యాయని, చంద్రన్న బీమాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో శ్మశాన వాటిక కోసం అవసరమైన స్థలం త్వరలోనే మంజూరు చేయిస్తామని అన్నారు. బీసీలకు చంద్రన్న పెళ్లికానుక కింద రూ.35 వేలు, ముస్లిం మహిళలకు దుల్హన్ పథకం కింద రూ.50 వేలు నేరుగా వారి ఖాతాల్లో పడతాయని అన్నారు. ఇళ్లు లేని వారికి ఇళ్ల నిర్మాణం, బత్తలూరు గ్రామంలో పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలోని రైతులకు కేసీ, తెలుగుగంగ వంటి పథకాలకు సకాలంలో సీఎం నీరు విడుదల చేయిస్తున్నారని అన్నారు. నగర పంచాయతీలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కౌన్సిలర్లతో వార్డు పర్యటన చేస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబునాయుడు నియోజకవర్గానికి కొత్తగా 2 వేల పింఛన్‌లు మంజూరు చేశారని, ఈ జన్మభూమి-మాఊరులో దరఖాస్తు చేసుకున్న వారికి ఉగాది నాటికి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నగర పంచాయతీలో మంచి నీటి సమస్య నివారణకు గండ్లేరు రిజర్వాయర్ నుంచి నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ములకల వాగు అభివృద్ధికి రూ.3 కోట్లతో టెండర్లు పిలిచామని, నగర పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాన్ని రూ.50 లక్షలతో చేపడతామని అన్నారు. నగర పంచాయతీలో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందికరంగా మారిన ఆవులు, పందులు, కుక్కలు వంటి వాటిని నగర పంచాయతీ అధికారులు తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ బీవీ రామిరెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ శేఖర్‌రెడ్డి, ఎంపీపీ చంద్రుడు, చైర్‌పర్సన్ ఉషారాణి, నోడల్ అధికారి వెంకటరమణశర్మ, ఎంపీడీవో రాముడు, తహసీల్దార్ లక్ష్మీదేవి, డిప్యూటీ తహసీల్దార్ సత్యశ్రీనివాసులు, కమిషనర్ వెంకట్రామిరెడ్డి, పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ అంబటి మహేశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ చాంద్‌బాషా, ఈవోపీఆర్డీ మధుసూదన్‌రెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీమంతం చేసిన మంత్రి

నగర పంచాయతీలో ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన గర్భిణిల సీమంతంలో మంత్రి పాల్గొన్నారు. అలాగే అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను కార్డుదారులకు పంపిణీ చేశారు. కొత్తగా రేషన్ కార్డులను, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.

సర్పంచ్ దూరం



చెట్టుకింద నిలబడ్డ సర్పంచ్

బత్తలూరులో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి గ్రామ వైసీపీ సర్పంచ్ పుల్లారెడ్డి దూరంగా ఉన్నారు. నోడల్ అధికారి వెంకటరమణ శర్మ వేదికపైకి ఆహ్వానించినప్పటికీ ఆయన వెళ్లలేదు. దీనిపై సర్పంచ్‌ను వివరణ కోరగా మంత్రి అఖిలప్రియ గ్రామంలోని 20 మంది వితంతువులకు పింఛన్‌లను మంజూరు చేయించారని, అయితే ఆమె వర్గీయులు వైసీపీకి చెందిన వితంతువుల పేర్లు తొలగించారని అన్నారు. దీనికి నిరసనగా తాను కార్యక్రమానికి దూరంగా ఉంటున్నాని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.

మౌలిక వసతులే లక్ష్యం

- పార్టీలకు అతీతంగా ప్రభుత్వ ఫలాలు
- జన్మభూమి-మాఊరులో కలెక్టర్

ఆత్మకూరు, జనవరి 2: రాష్ట్రంలో ఆర్థికలోటు ఉన్నప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించడంపట్ల ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. ఆత్మకూరు మండలం అమలాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి-మాఊరులో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కుటంబ, సమాజ వికాసం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని అన్నారు. ప్రజలు వాటిని వినియోగించుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రధానంగా జిల్లాకు 2వేల పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, అలాగే చంద్రన్న బీమా ద్వారా రూ.14కోట్ల స్కాలర్‌షిప్‌లను విద్యార్థులకు అందించామని తెలిపారు. స్త్రీనిధి కింద రూ.7.10 కోట్ల రుణాలు, ఎస్సీ ఎస్టీలకు గొర్రెలు, పాడిపశువుల కొనుగోలు కోసం రూ.8.03 కోట్ల రుణాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రజాసాధికారిక సర్వే ద్వారా గుర్తించిన 1.56 లక్షల మందికి ఇల్లు నిర్మించి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద రైతులకు రూ.370 కోట్ల నిధులు విడుదలైనట్లు తెలిపారు. యూఎన్‌డీపీ అంతర్జాతీయ సర్వే సంస్థ నివేదికల ప్రకారం ప్రజలందరికి ఆరోగ్యం, ఆదాయం, విద్య, ఆనందం లాంటివి అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకుపోతోందని అన్నారు. పథకాలను పార్టీలకు అతీతంగా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. చెంచుగూడేల్లో మాతా శిశు మరణాల నియంత్రణపై వైద్యాధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. చెంచులు ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి వాటిని వియోగించుకునేలా చూడాలని అన్నారు. ఓడీఎఫ్‌గా ఎంపికైన గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన జరగరాదన్న నిబంధనలు అధికారులు తప్పనిసరిగా అమలుచేయాలని ఆదేశించారు. అలాగే తడి, పొడి చెత్త సేకరణతో సంపద తయారీ చేపట్టి గ్రామాభివృద్ధికి నిధులను సమకూర్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ సేవల్లో ఏవైనా లోపాలు ఉంటే 1100కు ఫిర్యాదు చేయాలని గ్రామస్థులకు తెలియజేశారు. అనంతరం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జన్మభూమి - మాఊరు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ జన్మభూమిలో సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు మున్ముందు తప్పక ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. 7న సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని సీఎం చంద్రబాబు ఆరంభిస్తారని అన్నారు. ప్రజలందరూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని గర్భిణిలకు సీమంతాలు నిర్వహించారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను కలెక్టర్, ఎమ్మెల్యేతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు తిలకరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డీఎఫ్‌వో సెల్వం, కర్నూలు ఆర్డీవో హుసేన్‌సాహెబ్, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్ఈ భార్గవరాముడు, ప్రత్యేక అధికారి సత్యరాజ్, తహసీల్దార్ రాజశేఖరబాబు, ఎంపీడీవో శశికళ, ఎంఈవో జానకీరామ్, ఏడీఏ షాలురెడ్డి, ఏవో సురేష్‌కుమార్, సీడీపీవో లావణ్య, హౌసింగ్ డీఈ సుధాకరరెడ్డి, ఎంపీపీ సౌజన్య, జెడ్పీటీసీ వెంకటరాముడు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

[redacted] వార్తలు

ఇదేం పని?

- పాఠశాల ఆవరణలో మలవిసర్జన వద్దు
- జన్మభూమి సభలో విద్యార్థినులు



మాట్లాడుతున్న చిన్నారులు

గడివేముల, జనవరి 2: పిల్లలు తప్పు చేస్తే పెద్దలు మందలిస్తారు. మరి పెద్దలే తప్పు చేస్తే...? గడివేముల మండలం బుజునూరు గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థినిలు తమ స్కూలు ఆవరణలో బహిరంగ మల విసర్జన చేయవద్దని పెద్దలకు విన్నవించుకున్నారు. బుజునూరు ప్రాథమిక పాఠశాలలో 79 మంది విద్యార్థులు చదువుతున్నారు. బుజునూరు గ్రామాన్ని ఓడీఎఫ్ గ్రామంగా ప్రభుత్వం ప్రకటించినా ఆ గ్రామ ప్రజలు పాఠశాల ఆవరణలో బహిరంగ మల విసర్జన చేస్తున్నారు. ప్రతిరోజు విద్యార్థులు స్కూల్ ఆవరణను శుభ్రం చేయాల్సి వస్తోంది. దీంతో విసిగిపోయిన పాఠశాల విద్యార్థినిలు మీనా, సుమతి, అంజు గ్రామంలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్ళారు. ప్రజలనుద్దేశించి వారు మీ ఇంటి పరిసరాల్లో మల విసర్జన చేసి అపరిశుభ్రపరుచుకోరు కదా.. మరి మా పాఠశాల ఆవరణలో ఎందుకు మల విసర్జన చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ దుర్వాసన మధ్య విద్యార్థులు ఎలా చదువుకుంటారు? ఎలా మధ్యాహ్న భోజనం చేస్తారని అడిగారు. దీనికి అధికారులు స్పందిస్తూ పాఠశాల ఆవరణలో మల విసర్జన చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

మొదటి రోజు 122 గ్రామ సభలు

కర్నూలు (కలెక్టరేట్), జనవరి 02 : జిల్లా వ్యాప్తంగా ఐదవ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని జిల్లా అధికారులు, రాజకీయ నాయకులు అట్టహాసంగా ప్రారంభించారు. మంగళవారం పత్తికొండ నియోజకవర్గంలో పులికొండ గ్రామంలో ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి ప్రారంభించారు. 91 గ్రామపంచాయితీలు, 31 వార్డులలో కలిపి మొత్తం 122 గ్రామ సభలు జరిగాయి. ప్రతి నియోజకవర్గంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జీలు పాల్గొన్నారు. కొత్తగా వచ్చిన పెన్షన్లు, రేషన్‌కార్డులను లబ్దిదారులకు అందజేశారు. కొన్ని ప్రాంతాల్లో సంక్షేమ పథకాల కోసం నాయకులను, అధికారులను ప్రజలు నిలదీశారు. సభల్లో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే నాయకలు, అధికారులు పరిష్కరించారు.

అన్యాక్రాంతం



- కబ్జాకు గురైన 8 వేల ఎకరాల వక్ఫ్ భూములు
- పాసు పుస్తకాలు.. అక్రమ నిర్మాణాలు
- 1953 నుంచి సర్వేలతోనే కాలయాపన
- చోద్యం చూస్తున్న అధికారులు

కఠిన చట్టాలు ఉన్నా..

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చట్టాలు ఉన్నాయి. అయిన అక్రమార్కులు అడ్డదారుల్లో భూముల ఆక్రమణ సాగిస్తున్నారు. వేలాది ఎకరాలు కాజేసి వాటి నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్‌లు చేసుకుంటున్నారు. వక్ఫ్‌బోర్డు సర్వే నంబర్‌ను కాకుండా వేరే సర్వే నంబర్‌లను వేసి రిజిస్ట్రర్ చేయించుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. వక్ఫ్‌బోర్డు యాక్ట్ 52(1)సవరణ 2013 ప్రకారం ఈ భూములు కొన్న, అమ్మిన వారిపై కేసులు నమోదు చేయాలి. కానీ ఇప్పటి వరకు కేవలం 20 లోపు మాత్రమే కేసులు నమోదైనట్లు తెలిసింది. స్థలాలు అమ్ముతున్న వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకునేందుకు అధికారులు సైతం సాహసించలేక పోతున్నారు.

చాగలమర్రి జనవరి 2: జిల్లాలో వక్ఫ్‌బోర్డు ఆస్తులకు రక్షణ కొరవడింది. మసీదు, ఈద్గా, దర్గాల కోసం కేటాయించిన వక్ఫ్ బోర్డు భూములు అక్రమార్కుల గుప్పిట్లోకి వెళ్లిపోయాయి. ఏకంగా 8 వేల ఎకరాలకు పైగా భూములు అన్యాక్రాంతమయ్యాయి. అక్రమార్కులు వీటిని ఎళ్ల తరబడి అనుభవిస్తున్నారు. ప్రభుత్వ అలసత్వం, పాలకుల నిర్లక్ష్యం, సిబ్బంది కొరత కారణంగా ఈ వ్యవహారం అడిగేవారు లేకుండాపోయారనే విమర్శలు ఉన్నాయి. ఇదే అదునుగా కొందరు భూములను తమ పేర్లతో రిజిస్టర్ చేయించుకోడానికి అడ్డదారులు తొక్కుతున్నారు. మసీదు, దర్గాల బాగోగులు చూసేందుకు నియమించిన మతవల్లులు, ముజావర్లే కొందరు ఆ స్థలాలను సొంత భూముల్లా విక్రయించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదు తరువాత అత్యధికంగా ముస్లింలు ఉన్న జిల్లా కర్నూలు. జిల్లాలోని మసీదుల భూములను బోర్డు తమ గెజిట్‌లో పొందుపరిచింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,104 సంస్థలు వక్ఫ్‌బోర్డు పరిధిలో ఉండగా 741 సంస్థలు ఆస్తులు ఉన్నాయి. వీటి పేర్లతో 22,599.89 ఎకరాల భూమి గేజిట్‌లో నమోదు కాగా మరో 10 వేల ఎకరాలు గెజిట్‌లో నమోదు కాలేదు. మసీదులు, దర్గాల నిర్వహణ చూసే మతవల్లులు, ముజావర్లు ఆ భూములను సాగు చేసుకొని వచ్చిన ఆదాయంలో బోర్డు నిబంధనల మేరకు కౌలు సొమ్ము(వక్ఫ్ ఫండ్)పేరుతో ప్రతి ఏటా చెల్లించాలి. ఉన్న భూముల్లో వివిధ సంక్షేమ పథకాలు, రోడ్డు విస్తరణ, ఇతర అవసరాల కోసం ప్రభుత్వం 1,200.42 ఎకరాలు మార్కెట్ ధర చెల్లించి తీసుకుంది. అయితే డెబిట్‌లో నమోదైన 3,099.35 ఎకరాలతో పాటు గెజిట్‌లో లేని మరో 5 వేల ఎకరాలు కూడా ఆక్రమణకు గురయ్యాయి. వీటి విలువ రూ.500 కోట్లకు పైగా ఉంటుందని అంచన.



వక్ఫ్ భూముల్లో సాగైన పత్తి, జొన్న

అన్యాక్రాంమైన మసీదు భూములు

జిల్లాలో వందలాది వక్ఫ్ ఆస్తులు ఉన్నాయి. వీటిలో చాగలమర్రి మండలంలోనే సుమారు 400 ఎకరాలు ఉన్నాయి. వీటిలో 200 ఎకరాల దాకా అన్యాక్రాంతమైనట్లు సమాచారం.

- కోటగడ్డ మసీదుకు చెందిన 1.5 ఎకరాల భూమిని 2011లో రూ.1.20 లక్షలకు అమ్మి అక్రమంగా రిజిస్ట్రర్ చేయించినట్లు తెలిసింది. ఈ మసీదుకు 90 ఎకరాల భూమి ఉండేది. ఇందులో 50 ఎకరాల దాకా అన్యాక్రాంతమైంది. మిగిలిన 40 ఎకరాలను కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని పంటలు సాగు చేసుకుంటున్నారు.
- కూలూరు రహదారిలో లాల్‌స్వామి దర్గాకు సంబంధించిన 12 ఎకరాల భూమిని ఎకర రూ.70 వేలతో చాగలమర్రికి చెందిన ఓ వ్యక్తి కొనుగోలు చేసి రిజిస్టర్ చేయించుకున్నట్లు తెలిసింది. ఈ భూమికి అప్పట్లో రెవెన్యూ అధికారులు పాసు పుస్తకాలు కూడా ఇచ్చినట్లు సమాచారం.
- చాగలమర్రిలో అరబ్ మసీదుకు 20 ఎకరాలు, జామియా మసీదుకు 25 ఎకరాలు, ఈద్గాకు 10 ఎకరాలు ఉన్నాయి. ఈ భూములు కూడా ఎక్కడ ఉన్నాయో కూడా తెలియదు.
- పెద్దవంగలి గ్రామంలో 136 సర్వే నంబర్‌లో 10.26 ఎకరాలు, 145 సర్వే నంబర్‌లో 42.60 ఎకరాలు, 162 సర్వే నంబర్‌లో 1.69 ఎకరాలు, చిన్నవంగలిలో 208 సర్వే నంబర్‌లో 9.52 ఎకరాలు, పెద్దబోదనంలో 36.67 ఎకరాలు, మద్దూరు 73.63 ఎకరాలు, చాగలమర్రిలో 169.18 ఎకరాలు, శెట్టివీడులో 20.80 ఎకరాలు, చిన్నబోదనంలో 22.23 ఎకరాలు, ముత్యాలపాడులో 20.10 ఎకరాలు, మల్లేవేములలో 10.20 ఎకరాలు ఉన్నాయి. ఈ భూములు కూడా ఎక్కడ ఉన్నాయో, ఎవరు అనుభవిస్తున్నారో తెలియని పరిస్థితి.
- మద్దూరులోని మసీదు భూములు 82వ సర్వే నంబర్‌లో 4 సెంట్లు, 87 సర్వే నంబర్‌లో 8.42 ఎకరాలు, 296 సర్వే నంబర్‌లో 12.10 ఎకరాలు, 299 సర్వే నంబర్‌లో 8.10 ఎకరాలు, 303 సర్వే నంబర్‌లో 1.40 ఎకరాలు, 423 సర్వే నంబర్‌లో 2.76 ఎకరాలు, 222.1 సర్వే నంబర్‌లో 88.87 ఎకరాలు, 222.2 సర్వే నంబర్‌లో 1.67 ఎకరాలు, 619 సర్వే నంబర్‌లో 5.50 ఎకరాలు, 727 సర్వే నంబర్‌లో 2.08 ఎకరాల భూములను కొంత మంది ఆక్రమించుకొని దర్జాగా అనుభవిస్తున్నారు.

64 ఏళ్లుగా తెగని సర్వే..

వక్ఫ్‌బోర్డు అధికారుల వినతి మేరకు భూములను గుర్తించడానికి రెవెన్యూ అధికారులు 1953లో సర్వే ప్రారంభించారు. కొన్ని చోట్ల ఆక్రమణకు గురైన భూములను గుర్తించారు. అయితే ఆక్రమణల చెర నుంచి విడిపించటంలో ఘోరంగా విఫలమయ్యారు. క్రయ విక్రయాలు రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపితే ఆక్రమణల భూములు మరిన్ని వెలుగు చూస్తాయని పలువురు ముస్లిం పెద్దలు చెబుతున్నారు.

జిల్లా వక్ఫ్ సంస్థల వివరాలు

ఆస్తులు ఉన్న సంస్థలు-741
ఆస్తులు లేని సంస్థలు-363
వక్ఫ్‌బోర్డు పరిధిలోని మొత్తం ఆస్తులు-22,599.89 ఎకరాలు
భూ సేకరణలో ప్రభుత్వం తీసుకున్నది-1,200.42 ఎకరాలు
ఆక్రమణకు గురైన భూములు-3,099.35 ఎకరాలు
కోర్టుల్లో బోర్డు కోల్పోయిన భూమి-639.84 ఎకరాలు
బోర్డు చర్యల్లో ఉన్న భూమి -850.06 ఎకరాలు
స్వాధీనం చేసుకున్నది- 79 ఎకరాలు
ప్రస్తుతం బోర్డు ఆధీనంలో ఉన్నది-18,600.28 ఎకరాలు

పట్టించుకోని అధికారులు..

వక్ఫ్ ఆస్తులు ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదన్న విమర్శలు ఉన్నాయి. వక్ఫ్ ఆస్తులు కబ్జాకు గురైన అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. భూములకు వేలం పాటలు నిర్వహించి కౌలు వసూలు చేయటం లేదు.

భూముల్లో అక్రమ నిర్మాణాలు..

వక్ఫ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. వక్ఫ్‌బోర్డు స్థలాల్లో నిర్మాణాలు చేపట్టాలంటే అధికారుల నుంచి ప్లానింగ్ అనుమతి ఉండాలి. అనుమతి లేకుండా ఇప్పటికే పలువురు షాపింగ్ కాంప్లెక్సులు, ఇళ్లు కుట్టుకుంటున్నారు.

వాస్తవమే



మండలంలో మసీదు భూముల ఆక్రమణ వాస్తవమే. మసీదు భూములకు కౌలు చెల్లించకుండా కొందరు దర్జాగా పంటలు సాగు చేసుకుంటున్నారు. దీని వల్ల మసీదులకు ఈ భూముల నుంచి ఆదాయం రావటం లేదు. చందాలతోనే మసీదులు అభివృద్ధి చేయాల్సి వస్తోంది.

-యూనస్, ప్రభుత్వ ఖాజీ, చాగలమర్రి.

రక్షణ కల్పించాలి



జామియా మసీదుకు చెందిన భూములు అన్యాక్రాంతమయ్యాయి. కొన్ని భూములు ఎక్కడా ఉన్నదీ తెలియదు. భూముల గురించి సర్వే చేయాలని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. కోట్లాది రూపాయలు విలువ చేసే భూములు, స్థలాలు ఉన్నా.. మసీదుకు ఎలాంటి ఆదాయం రావడం లేదు.

-మహబూబ్‌బాషా, కమిటీ సభ్యుడు, చాగలమర్రి

మోయలేని భారం

- కమిషనర్ ఆదేశాలతో సర్పంచుల్లో ఆందోళన
- అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్, వంట సామగ్రి
- పంచాయతీ నిధులతోనే కార్యదర్శులకు సెల్‌ఫోన్లు



హత్తిబెళగల్ గ్రామ పంచాయతీ



పంచాయతీ కార్యదర్శులకు సెల్‌ఫోన్లను అందజేస్తున్న జిల్లా పంచాయతీ అధికారిని (ఫైల్)

ఆలూరు, జనవరి 2: మాలిగే నక్కపై తాటకాయపడ్డ అన్న చందంగా నిధుల లేమితో కొట్టుమిట్లాడుతున్న గ్రామ పంచాయతీలపై అదనపు భారం పడింది. అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్లు, వంట సామగ్రితో పాటు పంచాయతీ కార్యదర్శులకు ఖరీదైన సెల్‌ఫోన్లను పంచాయతీ నిధుల నుంచే ఇవ్వాలని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ రామాంజనేయులు ఆదేశాలు ఇచ్చారు. దీంతో సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీలకు నిధులు ఇప్పుడిప్పుడే సమకూరుతున్నాయి. పల్లెల్లో మాత్రం ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోతున్నాయి. పంచాయతీలకు ప్రస్తుతం సాధరణ నిధులు, 14వ ఆర్థిక సంఘ నిధులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ నిధులు ఇచ్చినట్లే ఇచ్చి వాటికి సవాలక్ష ఆంక్షలు విధించడంతో పాలకులకు, అధికారులకు తలనొప్పిగా మారింది. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఖర్చు చేద్దామనుకుంటే ప్రభుత్వం వెంటనే ఇతర వాటికి మళ్లించడంపై సర్పంచ్‌లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

నిధులు ఖర్చులు చేయాల్సింది వీటికే..

జిల్లాలో 889 గ్రామ పంచాయతీలు ఉండగా ఈ ఏడాది జిల్లాకు 14వ ఆర్థిక సంఘ నిధులు దాదాపుగా రూ.59.29కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో 25 శాతం తాగునీటి పథకాలకు, 25 శాతం పారిశుధ్యానికి, బోరు మెటీరియల్ కొనుగోలుకు ఖర్చు చేయాలి. బోరు మరమ్మతులకు ఒక్కో దానికి రూ.1,000 చొప్పున 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి జడ్పీ ఖాతాకు మళ్లించారు. సాధారణ నిధుల నుంచి పారిశుద్ధ్యం, తాగునీటి అవసరాలు, విద్యుత్ ఉపకరణాలు, సిబ్బంది జీతభత్యాలు కింద ఖర్చు చేయాల్సి ఉంది. పంచాయతీ విషయంలో సాధారణ నిధులు తక్కువగా వసూలు కావడంతో నిధుల కొరత ఏర్పడింది. దీంతో పంచాయతీ పాలన కుంటుపడుతోంది. ప్రస్తుతానికి 14వ ఆర్థిక సంఘ నిధులు మాత్రమే వస్తున్నాయి. ఈ నిధులు కూడా ఇతర శాఖలకు మళ్లిస్తున్నారు.

- ఆలూరు మండలంలో మొత్తం 14 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో ఆలూరు, మొళగవల్లి, హత్తిబెళగల్, పెద్దహోతూరు, అరికెర వంటి పంచాయతీలకు పెద్దమొత్తంలో ఆర్థిక సంఘ నిధులు ఉన్నప్పటికీ తుంబళబీడు, మరకట్టు, ముద్దనగేరి వంటి చిన్న పంచాయతీలకు తక్కువ నిధులు విడుదలయ్యాయి. తుంబళబీడు గ్రామానికి రూ.2.99లక్షలు విడుదలయ్యాయి. ఇందులో 25 శాతం తాగునీటి పథకాలకు పోను, వంట సామగ్రికి రూ.5వేలు, సెల్‌ఫోన్లకు రూ.9,075 పోను మిగిలిన నిధులతోనే పారిశుధ్యం, విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది.
- ఆదోని డివిజన్‌లో 130 గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులకు రూ.9075 ధరతో 4జీ సెల్‌ఫోన్లను పంపిణీ చేశారు. ఈ నిధులన్నీ ఆయా గ్రామ పంచాయతీల నుంచే చెల్లించారు.
- జిల్లాలో 899 గ్రామ పంచాయతీల్లో 400 మంది పంచాయతీ కార్యదర్శులకు సెల్‌ఫోన్లను అందించారు. ఇందుకు రూ.3.6లక్షల పంచాయతీ నిధులను మళ్లించారు. కొన్ని పంచాయతీల్లో సర్పంచ్‌లు ఇచ్చేందుకు మొండికేయడంతో అధికారులు వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. మన అంగన్‌వాడీ కేంద్రంగా భావించి 14వ ఆర్థిక సంఘం నిధులలో రూ.5వేలు ఖర్చు చేయాలని సూచించారు.

ఇతర శాఖలకు మళ్లింపు..

గ్రామ పంచాయతీలకు అరకొర నిధులు ఉన్నప్పటికీ ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పంచాయతీలే చెల్లించాలని ఒకసారి, అంగన్‌వాడీ కేంద్రాల్లో రూ.5వేలు విలువగల వంట సామగ్రి కొనుగోలు చేయాలని మరోసారి ఆదేశాలు జారీ అయ్యాయి. తాజాగా పంచాయతీ కార్యదర్శులకు ఇటీవల సెల్‌ఫోన్లను సరఫరా చేసింది. ఆ డబ్బులు కూడా ఒక్కో సెల్‌ఫోన్‌కు రూ.9,075 చొప్పున పంచాయతీ నుంచే చెల్లించాలని పంచాయతీరాజ్ కమిషనర్ రామాంజనేయులు ఉత్తర్వులు జారీ చేశారు. మరో వైపు బయోమెట్రిక్ కూడా పంచాయతీల్లో అమలు చేయనున్నారు. వీటికి సంబంధించిన ట్యాబుల మరమ్మతులు పంచాయతీ నిధులే వినియోగించాలని ప్రభుత్వం చెప్పడంతో సర్పంచ్‌లు అవాక్కవుతున్నారు. జిల్లాలో 889 పంచాయతీల్లో 480 మంది పంచాయతీ కార్యదర్శులకు ఇటీవల స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశారు.

టికెట్ వార్

- కర్నూలు నుంచే పోటీ చేస్తా - ఎస్వీ
- టికెట్ నాదే - టీజీ భరత్
- కర్నూలులో జన్మభూమి వేదికగా టికెట్ పంచాయితీ
- మరోసారి భగ్గుమన్న విభేదాలు

కర్నూలు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి):

నాయకులు విభేదాలు వీడండి .. సమన్వయంతో పని చేయండి.. రాబోయే ఎన్నికల్లో విజయానికి సమష్టిగా జనం మధ్యకు వెళ్లండి. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో కలిసి పాల్గొనండి.. పార్టీ ఐక్యత చాటండి..

- ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగు తమ్ముళ్లకు పదే పదే చెబుతున్న మాటలివి

అధినేత సూచనలు జిల్లా టీడీపీ నాయకులు పట్టించుకోవడం లేదు. ఆయన హితోక్తులతో అంతర్గత విభేదాలు చల్లారడం లేదు. వేర్వేరు సందర్భాల్లో విభేదాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా కర్నూలు నియోజకవర్గం టికెట్ విషయంలో రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ తనయుడు టీజీ భరత్, ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి మధ్య జన్మభూమి-మా ఊరు వేదికపై మరోసారి విభేదాలు బయటపడ్డాయి. 'రాబోయే ఎన్నికల్లో తాను వేరే నియోజకవర్గం నుంచి పోటీ చేస్తాననే అసత్య ప్రచారం చేస్తున్నారు.. కర్నూలు నుంచే బరిలో ఉంటాన'ని మంగళవారం నగరంలో జరిగిన జన్మభూమి వేదికపైనే ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. ఆ తర్వాత కొన్ని గంటలు కూడా గడవక ముందే ఎంపీ టీజీ వెంకటేష్ తనయుడు టీజీ భరత్ కౌంటర్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో తాను నియోజకవర్గం నుంచి బరిలో ఉంటానని, వంద శాతం టీడీపీ టికెట్ తనకే వస్తుందని అన్నారు. ఇలా ఇద్దరు నేతల ప్రకటనలు పార్టీలో ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఎవరి వెంట వెళ్లాలో తెలియక దిక్కులు చూస్తున్నారు.

టికెట్ పోరు:

కర్నూలు నియోజకవర్గం నుంచి 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి టీజీ వెంకటేశ్ పోటీ చేస్తే.. వైసీపీ అభ్యర్థిగా ఎస్వీ మోహన్‌రెడ్డి బరిలో దిగారు. ఆ ఎన్నికల్లో టీజీ ఓటమి చవిచూశారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో టీజీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగుతూ వచ్చారు. ప్రభుత్వ కార్యక్రమాలు దాదాపు ఆయన కనుసన్నలలోనే జరుగుతూ వచ్చాయి. 2015లో వైసీపీని వీడి ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి టీడీపీలో చేరారు. ఎస్వీ చేరికను మొదట్లో టీజీ వ్యతిరేకిస్తూ వచ్చారు. అయితే జిల్లాలో పార్టీ బలపడి రాబోయే ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో విజయం సాధించాలంటే రాజకీయ సమీకరణలు తప్పవని, కొత్త పాత నాయకులు సమష్టిగా, సమన్వయంతో పని చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. కొన్నాళ్లు టీజీ, ఎస్వీలు ఇద్దరు కలిసి పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు. సీఎం చంద్రబాబు టీజీని రాజ్యసభకు పంపడంతో ఎస్వీకి టికెట్ విషయంలో క్లియర్ అయిందని టీడీపీ శ్రేణులు భావించాయి.

టీజీ భరత్ రంగంలోకి

టీజీ వెంకటేశ్ రాజ్యసభకు వెళ్లినా.. తన తండ్రి స్థానంలో తాను పోటీలో ఉంటానంటూ గతంలోనే టీజీ తనయుడు టీజీ భరత్ సంచలన ప్రకటన చేశారు. అంతేకాదు.. యువజన కార్యక్రమాల పేరుతో రోజూ ప్రజల్లో ఉంటున్నారు. అదే క్రమంలో ఎమ్మెల్యే ఎస్వీ సైతం వివిధ కార్యక్రమాల పేరుతో జనం వద్దకు వెళ్తున్నారు. అధినేత చంద్రబాబు సమన్వయంతో నేతలు పని చేయాలని సూచిస్తున్నా.. ఇక్కడ మాత్రం ఎవరికి వారే తమ బలాలను పెంచుకోవడానికి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. టికెట్ పంచాయితీ అధి నాయకత్వం వరకు వెళ్లింది. ఇది మరిచిపోకముందే నగర వాసులకు హైదరాబాదులోని ఓ నెంబర్ నుంచి ఫోన్లు వచ్చాయి. కర్నూలు టీడీపీ టికెట్ టీజీ భరత్‌కు ఇవ్వాలనుకుంటారా..? ఎమ్మెల్యే ఎస్వీకి ఇవ్వాలని భావిస్తున్నారా..? టీజీ భరత్‌కు అయితే ఒకటి నొక్కండి.. ఎమ్మెల్యే ఎస్వీకి అయితే 2 నొక్కండి.. అంటూ ఐవీఆర్ సర్వే ఫోన్లు వచ్చాయి. దీనిపై ఆగ్రహించిన ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సర్వే ఎవరు చేశారో నిగ్గు తేల్చాలని పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా అధినాయకత్వానికి ఫిర్యాదు చేశారు. ఎస్వీ ఫిర్యాదుపై టీజీ భరత్ అప్పుడే స్పందించారు. ఆ సర్వే ఎవరు చేయించారో తమకు తెలియదని, తమ కార్యకర్తలకు ఫోన్లు వస్తే పార్టీ చేయించిందని అనుకున్నామని తెలిపారు. ఆ ఫోన్ నెంబరును ట్రూకాల్‌లో పరిశీలిస్తే హైదరాబాద్ అపోలో ఆసుపత్రి నెంబర్ వస్తోందని టీజీ భరత్ తెలిపారు. ఇలా టికెట్ ఎవరికి ఇవ్వాలనే సర్వే ఫిర్యాదుల దాకా వెళ్లి ఎస్వీ, టీజీల మధ్య టికెట్ పోరు బైటపడింది. తాజాగా జన్మభూమి సదర్భంగా తిరిగి రంగం మీదికి వచ్చింది. ఈ వివాదాలు ఇలాగే కొనసాగితే రాబోయే ఎన్నికల్లో పార్టీకి మేలు కన్నా చేటు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

కర్నూలు వదలను: ఎస్వీ

కర్నూలు(కార్పొరేషన్): రాబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా కర్నూలు నుంచే పోటీ చేస్తానని సిట్టింగ్ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి తేల్చి చెప్పారు. మంగళవారం ఆయన నగరంలోని కండేరిలో జరిగిన జన్మభూమి - మాఊరు గ్రామ సభలోనూ అనంతరం మీడియా సమావేశంలోనూ మాట్లాడుతూ తనకు రాజకీయ భిక్ష పెట్టింది కర్నూలు ప్రజలేనని, ఈ నియోజకవర్గాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదనియ అన్నారు. ఆళ్లగడ్డ, పత్తికొండ, విజయవాడ లాంటి ఏదో ప్రాంతం నుంచి ఎస్వీ మోహన్‌రెడ్డి పోటీ చేస్తారని కొందరు పనిగట్టుకొని తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి వదంతులు నమ్మవద్దని ఎమ్మెల్యే ఎస్వీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాను ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే చదువుకొన్నానని, తన రాజకీయ జీవితం కూడా ఇక్కడి నుంచే ప్రారంభమైందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ప్రజల అండదండలు ఉన్నంత వరకు తనను నియోజకవర్గం నుంచి ఎవ్వరూ వేరు చేయలేరని తెలిపారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం మీ ఇళ్ల వద్దకు వస్తానని ఆశీర్వదించి మళ్లీ సేవ చేసే భాగ్యం కల్పించాలని ఎస్వీ మోహన్‌రెడ్డి నియోజకవర్గ ఓటర్లను కోరారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్టీ నగర అధ్యక్షుడు ఎస్ఏ షరీఫ్, రమణ, టీడీపీ తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ పాల్గొన్నారు.

నూరు శాతం నాకే: టీజీ భరత్

2019 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కర్నూలు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా టికెట్ నూరు శాతం తనకే వస్తుందని టీజీబీ యూత్ అధ్యక్షుడు టీజీ భరత్ ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం మౌర్యాఇన్‌లోని తన కార్యాలయంలో ఆయన ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడుతూ నగర ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఎప్పుడు టీజీ భరత్‌ను గెలిపించాలా? అని ఎదురు చూస్తున్నారని తెలిపారు. తన తండ్రి టీజీ వెంకటేశ్ గత పదేళ్ల కాలంలో అనేక సేవా కార్యక్రమాలు అందించి ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. కర్నూలు అభ్యర్థిని నిర్ణయించాల్సింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అని అన్నారు. టీజీబీ యూత్ ఆధ్వర్యంలో ఎన్నో సేవాకార్యక్రమాలు చేపడుతున్నానని, జాబ్‌మేళా, మెడికల్ క్యాంపులు, సైక్లోథాన్ లాంటి కార్యక్రమాలు ప్రజలకు, యువతకు చేరువయ్యామని అన్నారు. యుఎస్ తరహాలో కర్నూలు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి విషయంలో ఎన్నికలు నిర్వహిస్తే తాను సిద్ధమని భరత్ తెలిపారు.

What do you do to start the slide show

Computer Awareness

1. Object Oriented Programming (OOP) is a _______philosophy:
a) Network b) Design
c) Data Type d) None of These

2. OOP uses a different set of programming languages than old procedural programming languages such as:
a) C b) Pascal c) Both of Above
d) None of These

3. One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:
a) Networks b) Modules
c) Data Slates d) None

4. Which among the following definitions are correct:
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above

5. Which one among the following is incorrect about 'class':
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These

6. ______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:
a) Object b) Inheritance
c) Class d) None of These

7. An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:
a) Object b) Interface
c) Package d) None of These

8. A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:
a) Inheritance b) Object
c) Package d) None of These

9. SRP stands for:
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These

10. OCP stands for:
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These

11. LSP stands for:
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These

12. DIP stands for:
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These

13. ISP stands for:
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These

14. OOP was practiced in the:
a) 1970s b) 1980s
c) 1960s d) None of These

15. Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:
a) 1930s b) 1960s
c) 1950s d) None of These

16. Full form of DOS:
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These

17. DOS file names are restricted to:
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These

18. OLE stands for:
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These

19. Which shows the name of file:
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These

20. Open, Print and Save display on:
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These

21. Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These

22. Presentations made on:
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These

23. Slides prepares in:
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These

24. Full form of DBMS:
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These

25. RDBMS means:
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These

26. Full form of WWW:
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These

27. Full form of IP:
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These

28. PPP stands for:
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These

29. URL is:
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These

30. KVM stands for:
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These

31. SAN refers to:
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These

32. Full form of COMPUTER is:
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These

33. COBOL is:
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These

34. Ctrl + A is for:
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These

35. Ctrl + S is for:
a) To Italic b) To Redo
c) To Save d) None of These

36. SIM means:
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These

37. CPU is:
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These

38. Cable TV network is example of:
a) MAN b) LAN
c) VAN d) None of These

39. RAM stands for:
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These

40. ROM stands for:
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These

41. Which device connects LAN to Internet :
a) HTML b) Bridge
c) Router d) None of These

42. Sending an E-mail is similar to:
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These

43. What do you do to start the slide show:
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These

44. To print the power point presentation, press:
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These

45. Shortcut key for Subscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

46. Shortcut Key for Superscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

47. Shortcut Key for insert hyperlink in document is:
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These

48. We can detect spelling and grammar error by:
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These

49. Shortcut Key for font dialog box is:
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These

50. Shortcut Key for Find and Replace dialog box is:
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్


టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

Describe Darwin's theory of evolution

Heredity

1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.
So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.
Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.
According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.
1.Population remains fairly constant even though all species produce a large number of off springs.
2. This is due to 'competition' or struggle for existence between same and different species.
3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.
4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.
Variations are beneficial to the species because:
1. They enable the organisms to adapt themselves in changing environment.
2. Variations form the basis of heredity.
3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:
1. Sexual reproduction results into variations.
2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.
3. Genetic drift provides diversity without any adaptation.
4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.
Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.


9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.
Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.
The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:
1. DNA studies.
2. Number of chromosome is same,
3. All have a common ancestor.
4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.


11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.
The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to off-spring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)
With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:
- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.
Due to variation during sexual reproduction one green beetle evolved among them.
This green beetle can pass the colour to its progeny which are green beetles.
Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.
The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.
The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

10th Biology

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.
(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.
(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.
Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.
(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.
Thus, fossils have an importance in deciding evolutionary relationship.
Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

ఆళ్లగడ్డ టౌన్

నేడు దివ్యదర్శనం యాత్ర

ఉయ్యాలవాడ, జనవరి 2: మండలంలో బుధవారం దివ్యదర్శనం ప్రయాణం ఉంటుందని దేవాదాయశాఖ ఈవో వీరయ్య తెలిపారు. మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ 300 మంది దరఖాస్తు చేసుకోగా 200 మందికి దివ్యదర్శన సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటలకు స్థానిక ఉయ్యాలవాడలోని కోదండరామస్వామి దేవాలయం వద్దకు ప్రయాణికులు రావాలని ఆయన తెలిపారు. ఎంపికైన వారందరూ ఈ యాత్రకు రావాలని సూచించారు.

నేడు మంత్రి పర్యటన

రుద్రవరం, జనవరి 2: రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ బుధవారం ఆలమూరు గ్రామంలో నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి హాజరవుతున్నట్లు మార్కెట్‌యార్డ్ చైర్మన్ బీవీ రామిరెడ్డి తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి సంక్షేమ పథకాలపై ప్రజలకు మంత్రి వివరిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలు సమస్యను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని మార్కెట్‌యార్డు చైర్మన్ అన్నారు.

చాగలమర్రిలో..

ముత్యాలపాడులో ఉదయం 11 గంటలకు జన్మభూమి కార్యక్రమంలో మంత్రి అఖిలప్రియ పాల్గొననున్నట్లు టీడీపీ కన్వీనర్ నరసింహారెడ్డి తెలిపారు. నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.

కార్యకర్త మృతికి మంత్రి సంతాపం

ఆళ్లగడ్డ, జనవరి 2: ఉయ్యాలవాడ మండలం మాయలూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వరప్రసాద్ (40) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. అంతకు ముందు ఆయనను చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ వైద్యశాలకు తరలించారు. అయితే కోలుకోలేక మృతి చెందారు. మంత్రి అఖిలప్రియ వైద్యశాలకు వెళ్లి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆమె మాట్లాడుతూ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ బీవీ రామిరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు బాచ్చాపురం శేఖర్‌రెడ్డి కార్యకర్త మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
భవాని:	హలో!
శ్రీరామ మినీ:	ప్రాజెక్ట్ జెడ్
ఏవీ:	ఒక్క క్షణం
లక్ష్మీప్రసన్న:	తొలి పరిచయం
రామలక్ష్మి:	కంత్రీస్

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోటా	10
వంకాయలు	30
బంగాళాదుంప	20
మట్టికాయలు	40
బీన్స్	40
కాకరకాయలు	40
క్యాలీఫ్లవర్	30
బెండకాయలు	40
క్యారెట్	40
క్యాబేజీ	30
ముల్లంగి	40
బీరకాయలు	30
దొండకాయలు	30
బీట్‌రూట్	40
పచ్చిమిర్చి	30
ఉల్లిగడ్డలు	40
చిక్కుడు కాయలు	40
అల్లం	90

పండుగలా జన్మభూమి

ఆళ్లగడ్డ, జనవరి 2: నియోజకవర్గంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం పండుగలా ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా సీఎం సందేశాన్ని నోడల్ అధికారులు గ్రామసభలో చదివి వినిపించారు. ఆళ్లగడ్డ మండలంలోని బత్తలూరు గ్రామంలో నోడల్ అధికారి వెంకటరమణశర్మ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గ్రామ ప్రజల నుంచి సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్‌లకు వినతి పత్రాలను స్వీకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాముడు, తహసీల్దార్ లక్ష్మీదేవి, ఈవోఆర్డీ మధుసూదన్‌రెడ్డి, ఏపీవో నర్సిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సత్యశ్రీనివాసులు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.



మాయలూరులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

చాగలమర్రిలో..

సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని నోడల్ అధికారి సంజీవరాజు తెలిపారు. మంగళవారం డి.వనిపెంట, గొడిగనూరు గ్రామాల్లో సర్పంచులు పుల్లమ్మ, దేశంరెడ్డి అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ప్రజలు, రైతుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. గొడిగనూరు గ్రామంలో పెట్టుబడి నిధి పత్రాలను పంపిణీ చేశారు. గొడిగనూరు, డి.వనిపెంటలో విద్యర్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాలకొండయ్య, ఎంపీడీవో రాణెమ్మ, ఎంఈవో అనూరాధ, ఏఈలు సిద్ధారెడ్డి, కొండారెడ్డి, సత్యనారాయణమూర్తి, ఏపీఎం రాజశేఖర్‌రెడ్డి, ఏపీవో రామసుబ్బయ్య, పశువైద్యాధికారి పుల్లయ్య, సూపర్‌వైజర్ పద్మావతి, కో-ఆర్డినేటర్ రాజ్‌కుమార్, కార్యదర్శులు స్వర్ణకుమార్, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం నుంచి 18 స్పెషల్ అధికారుల ఆధ్వర్యంలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శిరివెళ్లలో..

గుంప్రమాన్‌దిన్నె గ్రామంలో అధికారులు మంగళవారం జన్మభూమి-మాఊరు సదస్సును నిర్వహించారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, గుంప్రమాన్‌దిన్నె మజరా గ్రామమైన రాజనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని గ్రామస్థులు అధికారులకు అర్జీలు ఇచ్చారు. రేషన్ కార్డులు, పింఛన్‌లు తదితర వాటి కోసం 32 అర్జీలు వచ్చినట్లు నోడల్ అధికారి సాంబశివరావు తెలిపారు. యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సంక్షేమం-సంతృప్తి అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం కళాశాల దత్తత గ్రామమైన వెంకటాపురంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో సద్గుణబాయి, తహసీల్దార్ ఇంద్రాణి, ఈవోపీఆర్డీ సాల్మన్, ఎంఈవో మహబూబ్‌బాషా, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఈసీ సుబ్బన్న, శిరివెళ్ల సర్పంచ్ రత్నమ్మ, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసాదరావు, ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి నాగేశ్వరరావు, అధ్యాపకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రుద్రవరంలో..

కోటకొండ, ఎల్లావత్తుల గ్రామాల్లో సర్పంచులు పాములేటి, భూలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. గ్రామసభలో మండల నోడల్ అధికారి సోమశివారెడ్డి ప్రతిజ్ఞతో జన్మభూమి-మాఊరు గ్రామ సభలు ప్రారంభించారు. గృహాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాల దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నీరజ, పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ సంచాలకుడు వెంకటేశ్వర్లు, ఎంఈవో హుస్సేన్ సాహెబ్, ఏపీఎం నాగమ్మ, ఏఈలు చంద్రశేఖర్, రాజారఘువర్మ, రామకృష్ణనాయక్, మదన్‌మోహన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీల, ఈవోపీఆర్డీ రామకృష్ణవేణి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, ఏవో ప్రసాదరావు, డిప్యూటీ తహసీల్దార్ జార్జీ, పశువైద్యుడు మనోరంజన్‌ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

దొర్నిపాడులో..

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని నోడల్ అధికారి వరప్రసాద్ , ఏపీవో రాముడు అన్నారు. మంగళవారం ఎంపీడీవో సుజాతమ్మ ఆధ్వర్యంలో గుండుపాపల గ్రామంలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. గుండుపాపల కేడీసీసీ బ్యాంకు ద్వారా కొందరు రైతులకు రైతు రుణమాఫీ కాలేదని ముస్లింలు అధికారులకు తెలియజేశారు. అభయహస్తం కింద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రాలేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. నోడల్ అధికారి వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతిసాయి, ఎంపీపీ గుర్రెడ్డియాదవ్, ఎంఈవో మనోహర్‌రెడ్డి, సర్పంచ్ పుల్లన్న, పీఆర్ఏఈ క్రిష్ణకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరీష్, హౌసింగ్ ఏఈ రామాంజనేయరెడ్డి, వ్యవసాయాధికారి కల్యాణ్‌కుమార్, పశువైద్యాధికారి కిషోర్‌కుమార్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సాలమ్మ, ఈవోపీఆర్డీ సరోజినిదేవి, ఆర్ఐ తులసీబాయి, ఏపీవో రాముడు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడలో..

మాయలూరు, అల్లూరు గ్రామాల్లో మంగళవారం మండలస్థాయి అధికారులు జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. మాయలూరులో ఎంపీడీవో మహేష్‌కుమార్, అల్లూరులో తహసీల్దార్ మోజస్ ప్రసన్ హాజరయ్యారు. ముందుగా ప్రార్థన చేసి ప్రతిజ్ఞ చేశారు. అల్లూరులో గ్రామానికి చెందిన నాగేంద్రమ్మ అనే మహిళకు సీమంతం చేశారు. మూడో విడత రుణమాఫీ ఖాతాల్లో జమ కాలేదని అల్లూరు గ్రామానికి చెందిన ఓబుళరెడ్డి అధికారులను ప్రశ్నించారు. నాలుగో విడత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలు, ఫిర్యాదులు ఎంతవరకు పరిష్కరించారంటూ మాయలూరు గ్రామస్థులు అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కూడాల నారాయణరెడ్డి, అల్లూరు సర్పంచ్ శివరామకృష్ణారెడ్డి, మాయలూరు సర్పంచ్ రవిచంద్రుడు పాల్గొన్నారు.



డి.వనిపెంటలో మాట్లాడుతున్న నోడల్ అధికారి సంజీవరాజు



ఎల్లావత్తులలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

'ఎస్సీలకు రక్షణ కల్పించాలి'

ఆళ్లగడ్డ, జనవరి 2: రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామములోని ఎస్సీ కుటుంబాలకు రక్షణ కల్పించాలని జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శి రత్నమయ్య జిల్లా పోలీసు అధికారులను కోరారు. గ్రామములోని ఎస్సీ అగ్రవర్ణాల వారికి వెట్టి చాకిరి చేయలేదనే భావనతో ఎస్సీలను వెలివేశారన్నారు. ఈ విషయాలను సీఎం, సాంఘీక సంక్షేమశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. దళితుల పట్ల వివక్ష చూపిన అగ్రవర్ణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యుత్ తీగలు తాకి వరి గడ్డి దగ్ధం

చాగలమర్రి, జనవరి 2: మండలంలోని మూడురాళ్లపల్ల గ్రామ సమీపంలో విద్యుత్ తీగలు తగిలి వరి గడ్డి ట్రాక్టర్ మంగళవారం దగ్ధమైంది. కడప జిల్లా గాజగూడురు గ్రామానికి చెందిన మల్లికార్జున్‌రెడ్డి అనే రైతు రూ.10 వేలకు వరి గడ్డిని కొనుగోలు చేసుకొని స్వగ్రామానికి తీసుకెళ్తుండగా మూడురాళ్లపల్లె గ్రామం సమీపంలో విద్యుత్ తీగలు వరిగడ్డికి తగిలి మంటలు వ్యాపించి దగ్ధమైంది. ట్రాక్టర్ ట్రాలిని తప్పించటంతో వరి గడ్డి రోడ్డుపైనే పడి పూర్తిగా కాలిపోయింది. దీంతో ఘోర ప్రమాదం తప్పినట్లైంది. విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

రుద్రవరం, జనవరి 2: మండలంలోని ఆలమూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాబువలి, ప్రవీణ్, రాము, మనోహర్, శివల మిత్ర బృందం మంగళవారం విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్‌గౌడ్, పీఈటీ ప్రతాప్, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఇజావుద్దీన్, నాగరత్నం, గోపాల్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, సరోజిని, సుబ్బారావు, రాజ్యలక్ష్మణుడు తదితరులు పాల్గొన్నారు.



క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న యువకులు, ఉపాధ్యాయులు

ఆళ్లగడ్డ

5న లక్ష పుష్పార్చన

చాగలమర్రి, జనవరి 2: మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీమాతకు లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని 5న నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు శివయ్య, కార్యదర్శి మల్లికార్జున మంగళవారం తెలిపారు. వాసవీ మహిళా మండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

ఆళ్లగడ్డ అధికారుల నెంబర్లు

హోదా	నెంబరు
డీఎస్పీ	9121101163
వ్యవసాయాధికారి	8886613109
ఈవోఆర్డీ	9866288231
ఎక్సైజ్ సీఐ	9490723562
హౌసింగ్ డీఈ	7093931244
కమీషనర్	8978885220
ఎంఐ డీఈ	9550194481
సీఐ	9121101164
పట్టణ ఎస్ఐ	9121101165
రూరల్ ఎస్ఐ	9121101167
సబ్‌జైలు సూపరింటెండెంట్	9494633410
అగ్నిమాపక అధికారి	8074215713
వైద్యాధికారిణి	9441990984
ఎంపీడీవో	9704234591
తహసీల్దార్	9440751233
ఆర్టీసీ డీఎం	9959225803
విద్యుత్ ఏఈ	9440813403
సర్వేయర్	9550157158
సబ్ రిజిస్ట్రార్	7093921690

ఆందోళన చెందవద్దు

- అందరికీ న్యాయం జరుగుతుంది
- నక్కలదిన్నె గ్రామాన్ని సందర్శించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు

రుద్రవరం, జనవరి 2: ఎవరూ ఆందోళన చెందవద్దని, చట్టం అందరికీ న్యాయం చేస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు నరహరి వీరప్రసాద్ అన్నారు. నక్కలదిన్నె గ్రామంలో దళిత కాలనీని మంగళవారం సందర్శించారు. దళితులతో జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో పైపులైన్ పగలగొట్టి తయారు చేసిన ప్రాంతాలను పరిశీలించారు. కొళాయిలను తిప్పి నీరు వస్తుందా లేదా అని గమనించి నీరు తాగారు. అనంతరం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నక్కలదిన్నె గ్రామంలో రెవెన్యూ అధికారులు, పోలీసులు ఇప్పటికే గ్రామాన్ని సందర్శించి చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ ఘటనకు పాల్పడిన 11 మంది పోలీసుల అదుపులో ఉన్నారని ఆయన తెలిపారు. ఆళ్లగడ్డ డీఎస్పీ చక్రవర్తి, నంద్యాల ఆర్డీవో రామసుందరరెడ్డితో జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు

రిమాండ్‌కు తరలింపు

ఘటనకు పాల్పడిన 11 మందిని 15 రోజుల పాటు రిమాండ్‌కు తరలించినట్లు మంగళవారం ఎస్ఐ హనుమంతయ్య తెలిపారు.

సంజీవరాయస్వామికి ఆకుపూజ


పూజలందుకుంటున్న స్వామి

చాగలమర్రి, జనవరి 2: మల్లేవేముల సమీపంలో వెల్లాల క్షేత్రంలో వెలసిన సంజీవరాయస్వామికి మంగళవారం ధనుర్మాసం సందర్భంగా లక్ష తమలపాకులతో వేద పండితులు పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఈవో మద్దిలేటి, ధర్మకర్త మండలి సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

శరభేశ్వరస్వామికి అన్నాభిషేకం

చాగలమర్రి, జనవరి 2: ముత్యాలపాడు శరభేశ్వరస్వామికి అన్నాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని ప్రధాన అర్చకుడు రవికుమార్ మంగళవారం నిర్వహించారు. దీక్ష చేపట్టిన శివస్వాములు శరభేశ్వరుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మహిళలు తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రేడియో నరసింహులు, కమిటీ సభ్యులు, శివస్వాములు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న శివస్వాములు

9న త్యాగరాయ స్వామి ఆరాధనోత్సవం

ఆళ్లగడ్డ, జనవరి 2: పట్టణంలోని నాయి బ్రాహ్మణుల కాలనీలో ఈనెల 9వ తేదీన త్యాగరాయస్వామి ఆరాధనోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు సంజీవరాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. నాయి బ్రాహ్మణులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చాగలమర్రి, జనవరి 2: మండలంలోని పెద్దబోదనం గ్రామానికి చెందిన మల్లికార్జున రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మంగళవారం బాధిత కుటుంబానికి మాజీ ఆర్‌ఐటీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి రూ.40 వేలు ఆర్థిక సాయాన్ని మంజూరు చేశారు. ఈ ఆర్థిక సాయాన్ని గ్రామ ఉప సర్పంచు నారపురెడ్డి, ఏవీ యూత్ సభ్యులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవీ యూత్ సభ్యులు ఉసేన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న ఉప సర్పంచ్, ఏవీ యూత్ సభ్యులు

'కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

ఆళ్లగడ్డ, జనవరి 2: విద్యుత్ శాఖలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నంద్యాల విద్యుత్ డీఈ ప్రదీప్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు యూఈఈయూ జిల్లా కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ఎస్‌పీఎంలో 13 మంది కార్మికులు పని చేయాల్సి ఉండగా కేవలం 8 మందితో పని చేయిస్తూ కార్మికులపై పనిభారం పెంచారని తెలిపారు. కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం ఇవ్వటం లేదని వినతి పత్రంలో తెలిపినట్లు చెప్పారు. కార్మికులకు ఏడాదికి రూ.1000 బోనస్, రెండు జతల దుస్తులు, షూస్ ఇవ్వాల్సి ఉండగా అందటం లేదని తెలిపారు. దీనిపై స్పందించిన డీఈ ప్రదీప్‌కుమార్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు చెప్పారు. కార్యక్రమంలో విజయభాస్కర్, మౌలాలిబాషా, సుధాకర్, నాగేష్‌గౌడ్, అంజి, మస్తాన్, జనార్దన్ పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

'ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం'

చాగలమర్రి, జనవరి 2: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా ఏపీజీబీ పని చేస్తోందని ఆ బ్యాంకు మేనేజర్ మహబూబ్‌బాషా అన్నారు. తోడెండ్లపల్లె గ్రామంలో మంగళవారం రుణాల రికవరీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు పరిధిలో రూ.35 కోట్లు డిపాజిట్లు ఉండగా రూ.56 కోట్లతో వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నామని తెలిపారు. ఖాతాదారులకు అన్ని బ్యాంకులకంటే వడ్డీశాతం అధికంగా ఇస్తున్నామని తెలిపారు. ధనలక్ష్మి డిపాజిట్లు చేసిన ఖాతాదారులకు బాండ్లు పంపిణీ చేశామన్నారు. ప్రజలకు ఆర్థికాభివృద్ధి చేకూర్చేందుకు బ్యాంకు సేవలు ఎప్పుడు అందుబాటులో ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకొని తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లించే విధంగా ప్రజలు బ్యాంకులతో లావాదేవీలు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అధికారి మహేశ్వర్‌రెడ్డి, పాండే పాల్గొన్నారు.

5న కంటి వైద్య శిబిరం

చాగలమర్రి, జనవరి 2: మండల కేంద్రంలోని మార్కెట్ సమీపంలో ప్రసాద్ వైద్యశాలలో 5న ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సల్లా రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు ప్రసాద్ తెలిపారు. కాశినాయన సేవా సంస్థ సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఉయ్యాలవాడ, జనవరి 2: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మండల ఉపాధ్యాయ బృందం మంగళవారం పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఎంఈవో రఘురామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఉపాధ్యాయులకు అందించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ వెంకటయ్య, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, శివయ్య, నాగేశ్వరరావు, శివారెడ్డి పాల్గొన్నారు.

చాగలమర్రిలో..

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు అజరయ్యబాబు కోరారు. బాలుర ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ క్యాలెండర్లను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బెన్ని జాన్సన్, కార్యదర్శి బెన్నయ్య, ఉపాధ్యక్షుడు జీవయ్య, సభ్యులు భాస్కర్‌రాజు, హేమాద్రి, హరినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుద్రవరంలో..

ఎల్లావత్తుల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్టీయూ క్యాలెండర్, డైరీ, గోడ పత్రికలను ఎంఈవో హుస్సేన్ సాహెబ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ సంఘం అధ్యక్షుడు నాగేంద్రకుమార్, ప్రధాన కార్యదర్శి సుబ్బయ్య, జిల్లా నాయకులు పురుషోత్తమ్‌రెడ్డి, మౌలాలి, వెంకటసుబ్బయ్య, రాజేశ్వరి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కాలువలో పడ్డ స్కార్పియో

- వ్యక్తికి స్వల్ప గాయాలు

రుద్రవరం, జనవరి 2: మండలంలోని కోటకొండ గ్రామ సమీపంలో మంగళవారం గాజులపల్లె నుంచి రుద్రవరం వైపు వేగంగా వెళ్తున్న స్కార్పియో అదుపు తప్పి కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న నరేష్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. తృటిలో పెను ప్రమాదం తప్పినట్లైంది. క్రేన్ సహాయంతో స్కార్పియోను కాలువలో నుంచి బయటకు తీశారు. నరేష్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ఆల్‌రౌండ్ చాంపియన్ దొర్నిపాడు

దొర్నిపాడు, జనవరి 2: కోవెలకుంట్ల జోనల్‌స్థాయి క్రీడల్లో దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆల్‌రౌండ్‌చాంపియన్‌షిప్ కప్పు కైవసం చేసుకున్నారని ప్రధానోపాధ్యాయుడు వైవి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 29 నుంచి 31వ తేది వరకు అవుకులో నిర్వహించిన జోనల్‌స్థాయి పోటీల్లో దొర్నిపాడు విద్యార్థులు వివిధ రకాల ఆటల పోటీల్లో విద్యార్థులు 8 ఆటల విభాగాల్లో రాణించారని తెలిపారు. ఖోఖోలో అండర్-14, 17, బాస్కెట్‌బాల్ అండర్ 14-17, హ్యాండ్‌బాల్ అండర్-17, సాఫ్ట్‌బాల్ అండర్-17, చపక్‌టక్ర అండర్-14 విభాగాల్లో మొదట బహుమతులు కైవసం చేసుకున్నారని తెలిపారు. అలాగే హ్యాండ్‌బాల్ అండర్-14 విభాగంలో జాతీయస్థాయిలో రాజ్‌కుమార్ పాల్గొన్నటకై తెలిపారు. 1500 మీటర్ల పరుగు పందెంలో ఎల్.వంశీ గోల్డ్‌మెడల్ సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో రాణించటంతో అభినందన సభను ఏర్పాటు చేసి వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహుడు, విద్యార్థులను అభినందించారు. అనంతరం డ్రమ్స్ వాయిద్యాల మధ్య విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.


బహుమతులతో విద్యార్థులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సాయిబాబా ఆలయానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న టీచర్ ప్రసాద్

డోన్, జనవరి 2: పట్టణ సమీపంలోని హైవే పక్కన నిర్మిస్తున్న షిరిడీ సాయిబాబా ఆలయానికి విరాళాలు ఇచ్చేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. మండలంలోని యు.కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న ప్రసాద్ మంగళవారం ఆలయ నిర్మాణానికి రూ.1,00,116 విరాళం ప్రకటించారు. సాయి కమిటీ ప్రధాన కార్యదర్శి భాష్యం రమణగౌడ్, ధర్మవరం సుబ్బారెడ్డి, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, మురళీకృష్ణగౌడ్, సి.యం.శ్రీనివాసులుకు ఆయన చెక్కును అందజేశారు. టీచర్ వృత్తిలో ఉన్న ప్రసాద్ విరాళమిచ్చి స్ఫూర్తిగా నిలిచారని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సాయికమిటీ సభ్యులు కందుకూరి పార్థసారధి, ఆలా మల్లికార్జునరెడ్డి, కొండా సురేష్ పాల్గొన్నారు.

జిల్లాకు చేరిన కొత్త రేషన్ కార్డులు

కర్నూలు(కలెక్టరేట్) జనవరి 2: మూడు మండలాలు మినహా అన్ని మండలాలకు కొత్తకార్డులు వచ్చాయని డీఎస్‌వో సుబ్రహ్మణ్యం తెలిపారు. రాష్ట్రంలోనే అధికంగా జిల్లాకు 27,940 రేషన్ కార్డులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. గోనెగండ్ల, పాణ్యం, ఆస్పరి మండలాల కార్డులు త్వరలో, మిగతా అన్ని మండలాలకు కార్డులను ఇప్పటికే అందజేశామని తెలిపారు.

సావిత్రిబాయి పూలే అవార్డుకు

ఎనిమిది మంది ఎంపిక

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 2: రాష్టస్థాయి సావిత్రి బాయిపూలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు 8 మంది ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. బనవాసి (ఏపీఆర్ఎస్) ప్రిన్సిపాల్ సాజిద్‌బేగం, అవుకు మండలం, వేములపాడు ఎంపీవీపీ స్కూల్ రాజేశ్వరి, గూడూరు ఐఆర్‌సీఈ ఎస్తేరురాణి, బేతంచెర్ల మండలం హనుమాన్‌నగర్ ఎంపీపీఎస్ ఎస్‌జీటీ రుక్మిణమ్మ, నంద్యాల కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, కల్లూరు కేజీబీవీ సీఆర్టీ సోషియల్ జయలక్ష్మి, డోన్ కేజీబీవీ సీఆర్టీ బయాలజికల్ సైన్స్ పరుశునాంభ అవార్డు అందుకోనున్నారు. వీరు బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి అవార్డు, ప్రశంసాపత్రం అందుకుంటారని సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి రామచంద్రారెడ్డి తెలిపారు.

'మార్కెట్ యార్డులో 18 నుంచి వాము కొనుగోళ్లు'

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 2: కర్నూలు మార్కెట్ యార్డులో 18వ తేదీ నుంచి వాము కొనుగోళ్ల ప్రారంభమవుతాయని సెక్రటరీ జయలక్ష్మి తెలిపారు. జిల్లాలోని వాము రైతులు యార్డుకు వాము తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

పంట	వచ్చింది	కనిష్టం	గరిష్టం
వేరుశనగ	184	2052	4100
ఆముదం	199	3700	3978
వాము	68	6120	10099
ఉల్లి	76	1000	3650
ఎండుమిర్చి	18	1950	8400
శనగ	5	2892	4182
కందులు	47	4232	4392
మొక్కజొన్న	18	1205	1235

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	7707	3657	5367
వేరుశనగ	488	2126	4085
ఆముదం	70	3712	3958
పొద్దుతిరుగుడు	89	2811	2931

ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ ధరలు

వేరుశనగ	569	2,409	4,340
ఆముదాలు	74	3,737	3,912
పత్తి	388	3,811	5,389
కందులు	10	4,164	4,170

రూ.249లకే బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్: బీఎస్ఎన్ఎల్ జీఎం

కర్నూలు(న్యూసిటీ), జనవరి 2: ప్రజల సౌకర్యార్థం రూ.49కే కొత్త ల్యాండ్ లైన్, రూ.249కే బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ ఇస్తున్నామని బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ పీఎస్.జాన్ వెల్లడించారు. మంగళవారం ఆయన సంస్థ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. కొత్త ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ వినియోగదారులకు ఇన్ స్టలేషన్ చార్జెస్ నుంచి సంవత్సరం పాటు పూర్తి మినహాయింపు ఉంటుందన్నారు. రూ.675 అంతకు మించి బ్రాడ్ బ్యాండ్ కనెక్ష న్ తీసుకున్న వారికి మోడెమ్ ధర రూ.1500 క్యాష్ బ్యాక్ ఆఫర్ ఉందన్నారు. అన్ని నెట్‌వర్క్‌లకు రాత్రి 10.30 నుంచి ఉదయం 6 గంటల వరకు, ప్రతి ఆదివారం ఉచిత అన్‌లిమిటెడ్ కాల్స్ చేసుకోవచ్చ న్నారు. జనవరి 1 నుంచి బ్రాడ్‌బ్యాండ్ కనీస స్పీడు 8 ఎంబీపీఎస్ ఇస్తున్నామని, గతంలో 2 ఎంబీపీఎస్ ఉండేదన్నారు. రూ.186 ప్రీపెయిడ్ ప్లాన్‌లో 28 రోజులకు 3 జీబీ డేటా, అన్ని నెట్‌వర్క్‌లకు అన్‌లిమిటెడ్ కాల్స్ చేసుకోవచ్చని వివరించారు. సమావేశంలో ఫైనాన్స్ డీజీఎం నరసింహులు, అడ్మిన్, ప్లానింగ్ డీజీఎం నాగరాజరావు, సీఏఓ శర్మ, ఏజీఎం మార్కెటింగ్ డీఈ శ్రీనునాయక్, ఎస్‌డీఈ ప్రాజెక్ట్స్ వెంకటరమణ, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాన్

'లైవ్ సర్టిఫికెట్లు తీసుకోండి'

కర్నూలు(కలెక్టరేట్) జనవరి2: పెన్షనర్ల నుంచి లైవ్ సర్టిఫికెట్లు తీసుకోవా లని ఖజానాశాఖ ఏటీవోలు, ఎస్‌టీవోలను ఆశాఖ డీడీ శివార్జున కుమార్ ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో జిల్లాలోని 14 ట్రెజరీ కార్యాలయాల ఏటీవోలు, ఎస్‌టీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా గడువుదాటిన , పెండింగులో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. పెన్షనర్లకు లైవ్ సర్టిఫికెట్ కోసం తీసుకునే బయోమెట్రిక్ విధానం వేలిముద్రలను తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా బయోమెట్రిక్ మిషన్లు పనిచేయకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వేలిముద్రలు పడని పెన్షనర్ల కోసం మార్చిలోగా ఐరిష్ కెమెరాలు వస్తాయని, అప్పటికీ లాభం లేకపోతే మ్యానువల్‌గా పెన్షన్లు ఇస్తామన్నారు. పేషెంట్లు, కదలలేని వారు ఉంటే వారి ఇంటి వద్దకే సిబ్బంది వచ్చి పెన్షన్లు ఇస్తారన్నారు.

డిప్యూటీ సర్వేయర్ల సర్టిఫికెట్ల పరిశీలన

కర్నూలు(కలెక్టరేట్) జనవరి2: జిల్లాకు నియమితులైన డిప్యూటీ సర్వేయర్ల ఒరిజనల్ సర్టిఫికెట్లను సర్వే, భూమి రికార్డుల శాఖ ఏడీ కె.చిన్నయ్య పరిశీలించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సర్వే, భూమి రికార్డుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు నియమితులైన 21 మంది డిప్యూటి సర్వేల సర్టిఫికెట్లను ఆశాఖ ఏడి సిబ్బంది పరిశీలించారు. బుధవారం నియామకపత్రాలను అందజేస్తున్నట్లు ఏడీ తెలిపారు.

ముచ్చుమర్రి నుంచి కేసీకి నీటి విడుదల

పగిడ్యాల, జనవరి 2: ముచ్చుమర్రి ఎత్తిపోతల నుంచి రెండు పంపుల ద్వారా కేసీ కాల్వకు మంగళవారం నీటిని విడుదల చేశారు. కేసీ కాల్వలోకి నీరు ప్రవహించేందుకు ఏర్పాటుచేసిన పైపులకు మరమ్మతులు చేపట్టడం వల్ల రెండు రోజుల క్రితం ఎత్తిపోతల నుంచి నీటి విడుదల ఆపేశారు. పైపుల వద్ద గ్రిడ్ పనులు పూర్తి కావడంతో రెండు పంపుల ద్వారా 400 క్యూసెక్కులను విడుదల చేస్తున్నట్లు నీటి పారుదల శాఖా అధికారులు తెలిపారు.



కేసీ కాల్వకు నీటిని విడుదల దృశ్యం


పీఎంఎస్‌వై బీమాపై ఎంపీ బుట్టా గళం

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 2: ప్రకృతి వైపరీత్యాలతో పంటనష్టానికి గురవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులను ఆదుకోనేందుకు కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన పథకం సక్రమంగా అమలు జరుగడం లేదని కర్నూలు ఎంపీ బుట్టారేణుక మంగళవారం లోక్‌సభలో గళమెత్తారు. ఈ పథకాన్ని క్షేత్ర స్థాయిలో అధికారులు సక్రమంగా అమలు చేయడం లేదని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. రైతులకు ఈ పథకం ప్రయోజనాలపై అవగాహన కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని లోక్‌సభలో గళమెత్తారు. ప్రీమియంను రైతుల నుంచి వసూలు చేసుకొనేందుకు ఉత్సాహం చూపుతున్న బీమా కంపెనీలు పంటనష్టం జరిగితే బీమా చెల్లింపునకు మాత్రం చొరవ తీసుకోవడం లేదని మంత్రులు స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనల ప్రకారం పంటనష్టం జరిగిన నెల వ్యవధిలో రైతుల నుంచి వచ్చిన క్లయిం దరఖాస్తులను పరిష్కరించి పరిహారాన్ని అందించాల్సి ఉందనీ ఎంపి బుట్టారేణుక స్పష్టం చేశారు. రైతులకు ప్రయోజనం చేకూర్చాలని కేంద్రన్ని ఎంఈప కోరారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: జవాన్, హలో, ఖాకీ, టైగర్, ఎంసీఎ, **శ్రీరామ:** హలో, **రాజ్:** ఎంసీఎ, **వెంకటేష్ కాంప్లెక్స్:** రాజుగారి గది 2, మహానుభావుడు, జై లవకుశ, **భరత్ కాంప్లెక్స్:** మళ్లీ రావా, హలో, టెన్ **విక్టరీ:** రాజా ది గ్రేట్

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.



రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్ఱిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి
1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి
1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



కర్నూలు సిటీ

రేపు పోస్టాఫీసులో క్విజ్ పోటీలు

కర్నూలు(న్యూసిటీ), జనవరి 2: పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాల్ స్పర్ష్ యోజనా స్కాలర్ షిప్ కోసం కర్నూలు డివిజన్ పోస్టాఫీసులో ఈ నెల 4న క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పోస్టల్ సూపరింటేండెంట్ కేవీ సుబ్బారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు క్విజ్‌పోటీలకు దరఖాస్తు చేసుకున్న వారు నగరంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో ఐడీ ప్రూఫ్ చూపించి హాల్‌పర్మిట్‌ను తీసుకోవాలని ఆయన సూచించారు.

దాటాలంటే.. దడ

- రాజ్ విహార్ సహా పలు కూడళ్లలో రద్దీ
- కాలేజీ వదిలితే ట్రాఫిక్ జామ్


రాజ్ విహార్ కూడలిలో వాహనాల గందరగోళం


కాలేజీ వదిలితే.. ఇలా..

కర్నూలు(సి.క్యాంప్), జనవరి 1: నగర నడిబొడ్డున రాజ్‌విహార్ సర్కిల్, చందన బ్రదర్స్ సెంటర్‌లో ట్రాఫిక్ రద్దీతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్‌ఎంకే ప్లాజాలో ఉన్న కళాశాల ఉదయం ప్రారంభమయ్యేటప్పుడు, సాయంత్రం వదిలేటప్పుడు ఆటోలు, ద్విచక్రవాహనాలతో రహదారి కిక్కిరిసిపోతోంది. ప్రజలు నడకదారిన అవతలివైపు వెళ్లాలన్నా కష్టతరంగా మారుతోంది. దాదాపు రెండు గంటలు రహదారి రద్దీగా మారుతోంది. కళాశాలకు చెందిన కొందరు విద్యార్థులు ద్విచక్రవాహనాలతో భారీ శబ్దాలతో అదే రహదారిపై చక్కర్లు కొడుతుండటంతో పరిస్థితి మరీ దారుణంగా తయారవుతోంది.

నారాయణ కళాశాల, మౌర్యా ఇన్ దగ్గర, చైతన్య కళాశాల సమీపంలో ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ దారుల నుంచి ప్రభుత్వ ఆసుపత్రి, కొత్తబస్టాండ్, రైల్వేస్టేషన్లకు ప్రజలు నిత్యం వెళుతుంటారు. ఏ మాత్రం ఆలస్యమైనా గమ్యస్థానాలు చేరుకోలేని పరిస్థితి. ఆసుపత్రికి ఆలస్యమైతే ప్రాణాలమీదకు వస్తోంది. కళాశాలలు వదిలినపుడు అల్లరిమూకలు ద్విచక్రవాహనాలతో చేసే విన్యాసాలను ఎవరూ అడ్డుకోవడం లేదు. ఇదే రహదారిలో ఉన్న సినిమా థియేటర్‌లో కొత్త సినిమాలు ప్రదర్శించే రోజుల్లో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఎక్కడి ఆటోలు అక్కడే నిలిపివేస్తున్నారు. ట్రాపిక్‌ను నియంత్రించడానికి పోలీసులు అందుబాటులో ఉండటంలేదు. ట్రాఫిక్ పోలీసులు జిల్లా పరిషత్, రాజ్‌విహార్ సెంటర్‌లో ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తుంటారు. సైలెంట్ రోడ్డులో నియంత్రించే వారు లేరు.

స్పీడ్ బ్రేకర్లు వేయాలి



ఆర్‌ఎస్ రోడ్డు, రాజ్‌థియేటర్ ముందున్న రహదారిపై స్పీడు బ్రేకర్లు వేయాలి. ఉదయం, సాయంత్రం ద్విచక్రవాహనాల రద్దీతో రహదారిపై నడవలేక పోతున్నాం. కొంత మంది యువకులు అదే పనిగా వాహనాలతో చక్కర్లు కొడుతున్నారు. ఎన్నిసార్లు ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. లన్నా ఇ బ్బందిగా ఉంది. ట్రాఫిక్ సమస్యపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

- మురళీమోహన్‌రావు, వాహనదారుడు

ప్రత్యేక పోలీసు నిఘా పెట్టాలి



కళాశాలలు వదిలినప్పుడు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాలి. ద్విచక్ర వాహనాలతో చక్కర్లు కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి. కల్హార హోటల్ ముందు అమ్మాయిలను వేధించే కుర్రాలు నిలబడుతున్నారు. కళాశాల చుట్టుపక్కల ఉన్న అపార్టుమెంట్లలో నివాసాలకు వెళ్లాలన్నా ఇ బ్బందిగా ఉంది. ట్రాఫిక్ సమస్యపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

- ధనుంజయ

రేపటి నుంచి సాయి తత్వబోధ

కర్నూలు (కల్చరల్), జనవరి 2 : షిర్డీ సాయిబాబా అనుగ్రహ పాత్రుడైన బీవీ రెడ్డిచే సాయిబాబా తత్వప్రబోధన, సాయిబాబా పారాయణ సప్తాహం, ధ్యానం కార్యక్రమాలు గురువారం నుంచి ప్రారంభమవుతాయని కార్యక్రమ నిర్వాహకులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 తేదీ వరకు స్థానిక రాఘవేంద్ర నగర్‌లోని రఘునాథ ఫంక్షన్ హాలులో ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు బాబా సేవా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఉదయం 6 గంటలకు హారతి, ధ్యానం, సాయిబాబా సచ్చరిత్ర ప్రతిరోజూ మూడు అధ్యాయాల పారాయణం ఉంటుందని, అనంతరం బాబా ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు హారతి తదుపరి బీవీ రెడ్డిచే షిర్డీ సాయిబాబా తత్వప్రబోధం, బాబా ప్రసాద వితరణ, రాత్రి 8.30 గంటలకు హారతి కార్యక్రమాలు ఉంటాయని, ఈనెల 10 రాత్రి అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

6న శ్రీకృష్ణ రాయబారం ఏకపాత్రాభినయ పోటీలు

- వందేళ్లు పూర్తయిన సందర్భంగా..
- టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబుళయ్య

కర్నూలు (కల్చరల్), జనవరి 2: తిరుపతి వేంకటకవులు చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, దివాకర్ల తిరుపతిశాస్త్రి రాసిన శ్రీకృష్ణరాయబారం నాటకంలోని పద్యాలు వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నాటకంలోని పద్యాలపై ఏకపాత్రాభినయ పోటీలు ఏర్పాటు చేసినట్లు టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తెలిపారు. ఈ నెల 6న టీజీవీ కళాక్షేత్రంలో ఉదయం 11 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు. 5వ విడుత జన్మభూమి సాంస్కృతికోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ పోటీలను రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్, సీనియర్ రంగస్థల నటీమణి రజనీబాయి ప్రారంభిస్తారని తెలిపారు. తిరుపతి వేంకట కవులు 1910లో ప్రారంభించిన శ్రీకృష్ణరాయబారం (పాండవోద్యోగము, పాండవ విజయము) 1917లో పూర్తిచేశారని, ఈ నాటక రచన చేసి నూరేళ్లు అయిన సందర్భంగా ఈ ఏకపాత్రాభినయ పోటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. కళాకారులు మేకప్ అవసరం లేకుండా, సంప్రదాయ పంచె, చొక్కా ధరించి పద్యాలు పాడాల్సి ఉంటుందని, శ్రీకృష్ణరాయబారంలో శ్రీకృష్ణుడు, అర్జునుడు, దురోధనుడు, భీముడు, కర్ణుడు పాడిన (ఒకే పాత్రకు సంబంధించిన) అయిదు పద్యాలు పాడాల్సి ఉంటుందని తెలిపారు. హార్మోనియం, హార్మోనిస్టులను ఎవరికి వారే సమకూర్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మొదటి బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలు ఉంటుందని తెలిపారు. పాల్గొన్న ప్రతి కళాకారునికి శాలువతతో సత్కరించి, ప్రశంసాపత్రం అందజేస్తామని అన్నారు. ఈపోటీలకు ఎలాంటి ఎంట్రీ రుసుము లేదని, సాహిత్యం, సంగీతం, అభినయం సమపాళ్లలో ఉండాలని తెలిపారు. విజేతలకు జనవరి 6న జరిగే సభా కార్యక్రమంలో నగదు బహుమతులు అందజేస్తారని, ఈనెల 5వ తేదీ రాత్రి 8 గంటల వరకు దరఖాస్తులు టీజీవీ కళాక్షేత్రంలో అందజేయాలని, లేదా తమ పేర్లు సెల్ నెం.9000493683కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు. బహుమతుల అనంతరం తెనాలికి చెందిన రాష్ట్రస్థాయి రంగస్థల కళాకారుడు ఎం. రామలింగేశ్వరరావుచే శ్రీకృష్ణరాయబారంలోని పడకసీను ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

సెపక్ తక్రా బ్రోచర్ ఆవిష్కరణ


బ్రోచర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 2: ఈ నెల 16వ తేదీ నుంచి 20 వరకు కర్నూలు నగరంలో నిర్వహించే జాతీయ సబ్‌జూనియర్ సెపక్‌తక్రా పోటీల బ్రోచర్‌ను ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ మంగళవారం తన గృహంలో విడుదల చేశారు. జాతీయ సెపక్‌తక్రా పోటీలకు మాంటిస్సోరి గురుకుల పాఠశాల వేదిక కావడం శుభదాయకమని ఆయన అన్నారు. అన్ని క్రీడా సంఘాలు, జిల్లా యంత్రాంగం పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోటీలకు ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహక కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు విజయ్‌కుమార్, క్రీడాసంఘాల ప్రతినిధులు సునీల్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ పీవో సర్దార్ హుస్సేన్ రిలీవ్

కర్నూలు(రూరల్), జనవరి 2: ఆర్టీసీ పర్సనల్ అధికారి సర్దార్ హుస్సేన్ రిలీవ్ అయినట్లు రీజనల్ మేనేజర్ పీ చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. ఆయనను నంద్యాల డిపో మేనేజర్‌గా బదిలీ చేస్తూ ఎండీ మాలకొండయ్య ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఆయన స్థానంలో అనంతపురం పీవో చంద్రాయుడుని నియమించినట్లు వెల్లడించారు. రెండు రోజుల్లో చంద్రాయుడు విధుల్లో చేరనున్నట్లు వివరించారు. సర్దార్ హుస్సేన్‌తో పాటు ఆళ్లగడ్డ డిపో మేనేజర్ గత నెల 31న రిలీవ్ అయ్యారు.

సంక్షిప్తం

విత్తన ఉత్పత్తిదారులపై దాడులు ఆపాలి: రమేష్


మాట్లాడుతున్న రమేష్ కుమార్

కర్నూలు(సి.క్యాంప్), జనవరి 2: బీటీ-3 పేరుతో విత్తన ఉత్పత్తిదారులపై అధికారులు చేసేదాడులను ఆపాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కార్మిక కర్షక భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సుస్థిర వ్యవసాయ సహకార సంఘం రాష్ట్ర కార్యదర్శి శివరామప్రసాద్, సభ్యులు వేణుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీటీ-3 కలుపు మందు తట్టుకొని నిలబడగలిగే జీన్స్ విత్తనం తయారు చేసే పరిజ్ఞానం లేనప్పుడు జిల్లా రైతులు ఏ విధంగా ఉత్పత్తి చేయగలరని ప్రశ్నించారు. రైతులు, చిన్న వ్యాపారస్తులపై దాడులు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. దేశ వ్యాప్తంగా 4 కోట్ల పత్తి విత్తనాల ప్యాకెట్లు తెలుగు రాష్ట్రాలతో పాటు గుజరాత్, మహారాష్ట్రలో పండిస్తున్నారని, ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి దాడులు లేవని, కేవలం ఏపీలో ఎందుకు దాడులు చేస్తున్నారో అధికారులు సమాధానం చెప్పాలని నిలదీశారు. రైతులపై దాడులు ఆపి ఉత్పత్తి చేసిన బహుళ కంపెనీలపై కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చట్టాలపై అవగాహన


విద్యార్థినిక బహుమతి అందజేస్తున్న జడ్జి

కర్నూలు (కల్చరల్), జనవరి 2: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంఏ సోమశేఖర్ గృహహింస నిరోధక చట్టం డీవీసీ, 498(ఎ) చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని, కృషి, పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో విద్యార్థినులు ఉన్నతంగా రాణించాలని సూచించారు. మహిళలకు అందుబాటులో అనేక రక్షణ చట్టాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ మాధ్యమాలలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎంఏ తిరుపతయ్య, పాపారావు, భరత్ భూషణ్, కళాశాల ప్రిన్సిపల్ సీవీ రాజేశ్వరి, అధ్యాపకులు శాంతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు సిటీ

క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 2: బీ క్యాంప్ ఐఏఎస్ఈ కళాశాలలో మంగళ వారం నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ రాఘవ రెడ్డి ఆవిష్కరించారు. మంచి సమాజం కోసం విద్య అనే అంశంపై భవిష్యత్తులో ఎన్‌టీఏ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వ హిస్తామని రాష్ట్ర గౌరవ సలహాదారు చాలన్న తెలిపారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు ధనుంజయరెడ్డి, ఈశ్వరయ్య, ఎం.విజయకుమార్, వసుంధరరాణి, లెక్చ రర్స్ వసుంధరాదేవి పాల్గొన్నారు.

సంక్షిప్తం

జన్మభూమి అర్జీలకు పరిష్కారం చూపాలి: సీపీఎం


సమస్యలపై నిలదీస్తున్న సీపీఎం బృందం

కల్లూరు, జనవరి 2: జన్మభూమిలో ప్రజలు ఇచ్చిన అర్జీలు పరిష్కరించడంలో ప్రభుత్వ అధికారులు ఘోరంగా విఫలమ య్యారని సీపీఎం కల్లూరు నగర కార్యదర్శి రాముడు విమర్శించారు. మంగళవారం 19వ వార్డు గణేష్‌నగర్‌లో జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో వారు అధికారులను నిలదీ శారు. గత 4 విడతల్లో జరిగిన జన్మభూమిలో ఎన్ని అర్జీలు వచ్చాయి, వాటి పరిష్కారం చూపారా..? అని కార్పొరేషన్ అధికారులను ప్రశ్నించారు. 19వ వార్డులోని సోమిశెట్టి నగర్, నాల్గవ తరగతుల ఎంప్లాయిస్ కాలని, న్యాయవాదుల కాలని, గణేష్ నగర్ 1, 2 కాలనీలో కనీస వసతులు, రోడ్లు, కాల్వలు, తాగునీటి పైపులైన్లు వేయాలని కోరారు. గతంలోని అర్జీలకు పరిష్కారం చూపకుండా మళ్లీ జన్మభూమి సభలు నిర్వహించడం ఎందుకు అని ప్రశ్నించారు. హౌస్ ఫర్ ఆల్ పేరుతో పిచ్చుకగూళ్లు నిర్మించి ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని ఆరోపించారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీహెచ్ సాయిబాబా, సీ.వీరన్న, చెన్నయ్య, సీతమ్మ, రుద్రమ్మ, క్రిష్ణ, రోషణ్ పాల్గొన్నారు.

జన్మభూమి ఫ్లాప్ షో

» బీవై రామయ్య

కర్నూలు(న్యూసిటీ) జనవరి 2: హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, జన్మభూమి ఫ్లాప్ షో అని వైసీపీ కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు బీవై రామయ్య విమర్శించారు. నాలుగు విడతల్లో వచ్చిన లక్షలాది దరఖాస్తులే ఇందుకు నిదర్శనమని అన్నారు. మంగళ వారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ చేస్తున్న పాదయాత్రలో ప్రజలు చెబుతున్న సమస్యలను చూసి జన్మభూమి పేరుతో చంద్రబాబు ప్రభుత్వం హడావుడి చేస్తోం దని అన్నారు. జన్మభూమి అంటేనే టీడీపీ ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నా యని, సమస్యలు పరిష్కారం కాకపోవడం తో ఏ మొహం పెట్టుకుని జన్మభూమి వెళ్లాలో అర్థం కాక చాలా మంది ప్రజాప్రతినిధులు మీమాంసలో పడ్డారని అన్నారు. నాలుగేళ్లుగా దాదాపు 6,18,839 దరఖాస్తులు వచ్చాయని అందులో కేవలం 10 శాతం మాత్రమే పరిష్కరించారని అధికారిక గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. మిగతావి ఎందు కు పరిష్కారం కాలేదో ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శౌరి విజయకుమారి, మద్దయ్య, ధనుంజయ ఆచారి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సంక్షేమం

జన్మభూమి - మా ఊరు సభలో కుడా చైర్మన్ సోమిశెట్టి, ఎమ్మెల్యే ఎస్వీ

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 2: రాష్ట్రం రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నగరంలో మంగళవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమైంది. 1, 2, 3 వార్డుల పరిధిలోని కండేరి, గడియారం ఆసుపత్రి, బండిమెట్ట ప్రాంతాల్లో జరిగిన గ్రామ సభల్లో సోమిశెట్టి వెంక టేశ్వర్లు, ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, రాయలసీమ ఐజీ ఇక్బాల్, మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిశెట్టి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. పేదలందరికీ పక్కా ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు లాంటి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఒకప్పటి రాజధాని కర్నూలును అమరావతి తరహాలో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ముందు కు వెళ్తున్నామన్నారు ఎన్నడూ లేని విధంగా కర్నూలు నగరా నికి ముఖ్యమంత్రి 10 వేల ఇళ్లు మంజూరు చేశారని, మరో 15 వేల ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. సంక్రాంతికి వెయ్యి ఇళ్లు తయారవుతున్నాయని, వచ్చే సంక్రాంతికి అన్ని ఇళ్లలో గృహ ప్రవేశం చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టాలు లేని వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హులైన వారందరికీ ఉగాదిలోగా పింఛన్లు మంజూరు చేస్తా మని తెలిపారు. 3వ వార్డులో కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కమిషనర్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ కర్నూలు సాధించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ వస్తువులు వాడరాదనీ, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరు రాజశేఖర్, మెప్మా పీడీ రామాంజనేయులు, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుశీలమ్మ నగర అధ్యక్షుడు షరీఫ్, రమణ, నాగమణి, ఆరోగ్య సమన్వయ కర్త శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


సీమంతాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే


రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న సోమిశెట్టి, ఎమ్మెల్యే

సాంస్కృతిక సందడి

» జన్మభూమి-మా ఊరులో నృత్య, గాన ప్రదర్శనలు


నృత్య ప్రదర్శనలు

కర్నూలు (కల్చరల్), జనవరి 2: ఐదో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ, రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాల ఇన్‌ర్టి, ప్రభుత్వ శారదా సంగీత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోవవరం రామచంద్రన్ ప్రారంభించారు. జానపద గాయకుడు సాయిరాం బృందం కళారూపాలు ఆకట్టుకున్నా యి. కళాకారులు సాయిరాం, ధనుంజయ, శ్యామ్‌కుమార్, అరవింద్, సాయి ప్రేక్షకులను అలరింపజేశారు. నటరాజ కళా నిలయం కళాకారులు కూచిపూడి నృత్యాలతో ఆకట్టుకున్నారు. నాట్యాచార్యుడు కరీముల్లా, ఆయన శిష్యులు సాయి రక్షిత, మయూరి, హరిప్రియ, రేణులు ప్రదర్శనలో పాల్గొన్నారు. కార్యక్రమానికి రమణ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

ఒకేషనల్ కాలేజీలో జన్మభూమి

కర్నూలు(న్యూసిటీ) జనవరి 2: బీ.క్యాంపులోని గవర్నమెంట్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగ ళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గాంధీ, ఎన్ఎస్ఎస్ పీవో విజయ శేఖర్, లెక్చరర్లు సురేష్ చంద్ర, మాధవ రావు, అవని ప్రసన్న, నాగరాజు, రవీంద్ర కుమార్ గౌడ్, రామకృష్ణ, వరలక్ష్మీ, గిరిజ రాణి, అంజన్‌కుమార్, సోమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



సుందరీకరిస్తాం: ఏరాసు

కల్లూరు, జనవరి 2: కల్లూరు అర్బన్‌లోని వార్డులను సుందరకాలనీలుగా తీర్చిదిద్దుతామని మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మంగళవారం 19, 20 వార్డులలో శివాలయం, టెలికాంనగర్ వాటర్ ట్యాంక్ వద్ద జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జిలు ప్రభాకర్‌యాదవ్, లక్ష్మిరెడ్డి, సిరిగిరి విష్ణువర్ధన్‌రెడ్డి, 14 వార్డుల ఇన్‌చార్జి పెరుగు పురుషోత్తంరెడ్డి, సింగారం రంగా, మౌలాలి, నగర పాలక సంస్థ ఎస్ఈ శివరామిరెడ్డి, ఎంఈ రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరాసు మాట్లాడుతూ రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉన్న అనుభవజ్ఞుడైన చంద్రబాబు సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్నారన్నారు. కల్లూరు అర్బన్ వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ప్రజలు సూచించిన సమస్యలపై రూ.40 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని వివరించారు. మహిళలకు సీమంతం, సంక్రాంతి చంద్రన్న కానుకలను మాజీమంత్రి ఏరాసు పంపిణీ చేశారు.


సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న ఏరాసు

క్యాలెండర్ ఆవిష్కరణలు

» ఎన్టీఆర్ అభిమానులు


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 2: టైగర్ టీమ్ ఎన్టీఆర్, ఎన్‌కేఆర్ అభిమాన సంఘం నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బోయపాటి మధు, నాగ, సత్య, రవి, అంజి, రాఘవేంద్రనాయుడు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

» విద్యాశాఖ కార్యాలయంలో డీటీఎఫ్..


డీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో తాహెరా సుల్తానా

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 2: జిల్లా విద్యాశాఖ కార్యాల యంలో డీటీఎఫ్ క్యాలెండర్‌ను డీఈవో తాహెరా సుల్తానా మంగ ళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రత్నం ఏసేపు, జిల్లా అధ్యక్షులు కరేకృష్ణ, ప్రధాన కార్యదర్శి గట్టు తి మ్మప్ప, అల్లాబక్ష్, ముద్దురంగప్ప, అబ్రహాం లింకన్, మద్దయ్య, స్వామిశేఖర్, జారప్ప తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి షెడ్యూల్ మార్పు: ఎంపీడీవో



ఓర్వకల్లు, జనవరి 2: 5వ విడత జన్మభూమి - మా ఊరు షెడ్యూల్ మార్పు చేసినట్లు ఎంపీడీవో మాధవీలత మంగళవారం తెలిపారు. గ్రామసభ వివరాలు వెల్లడించారు. ఈ నెల 3న కేతవరం, పూడిచర్ల, 4న బ్రాహ్మణపల్లె, శకునాల, 5న లొద్దిపల్లె, బైరాపురం, 6న ఎన్.కొంతలపాడు, గుట్టపాడు, పాలకొలను, 7న నన్నూరు, మీదివేముల, 8న ఉప్పలపాడు, ఉయ్యాలవాడ, 9న హుసేనాపురం, కాల్వ, 10న కన్నమడకల, తిప్పాయపల్లె, 11న ఓర్వకల్లు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలి: ఎమ్మెల్యే మణిగాంధీ



జన్మభూమి - మా ఊరులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే



రైతు రుణ ఉపశమన పత్రాలు అందజేస్తున్న ఏరాసు

సి.బెళగల్, జనవరి 2: ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందాలని కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ అన్నారు. మంగళవారం సి.బెళగల్ మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వరాలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి 80 దరఖాస్తులు అందాయని ఎంపీడీవో సిద్ధలింగమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే గడ్డం ప్రకాశ్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్‌రావు, తహసీల్దార్ అన్వర్‌హుసేన్, ఎంపీడీవో సిద్ధలింగమూర్తి, ఈవోఆర్డీ సుమిత్రమ్మ, మండల అధికారులు హాజరయ్యారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఏరాసు

కల్లూరు, జనవరి 2: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పాణ్యం టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తహసీల్దార్ వై. నరేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన తడకనపల్లి గ్రామంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రార్థనా గీతం, ముఖ్యమంత్రి సందేశం అనంతరం ప్రజలు మహిళలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమణయ్య, ఎంపీపీ మాధవీ, సిరిగిరి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ రావ రాం జనే యులు, ఎంపీటీసీ మర్రి శేఖర్, మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరాసు మాట్లాడుతూ అనుభవజ్ఞుడైన చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

చెరువును హంద్రీనీటితో నింపాలి

తడకనపల్లె చెరువుకు హంద్రీనీరు నింపాలని ప్రజలు, రైతులు ఏరాసుకు విన్నవించారు. స్పందించిన ఏరాసు జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కరెంటు కనెక్షన్ పునరుద్ధరించి మోటార్ల ద్వారా చెరువును హంద్రీనీటిని నింపాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఏరాసు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ నూర్జహాన్, పీఆర్, హౌసింగ్ ఏఈలు రవిమోహన్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెలుగు ఏపీఎం చంద్రశేఖర్, ఏవో అనీల్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మరియమ్మ, నాయకులు సింగారం రంగ, మారెన్న, మాదేస్ పాల్గొన్నారు.

'అధికార వాంఛ లేదు.. పార్టీని బలహీన పరిచే దుష్టశక్తులను తరిమికొట్టాలి'

గూడూరు, జనవరి 2: అధికార వాంఛ తనకు ఎన్నడూ లేదని తెలుగుదేశం పార్టీని బలహీన పరిచేందుకు కొన్ని దుష్టశక్తులు పనిచేస్తున్నాయని, వాటిని ప్రజలే తరిమికొట్టాలని కోడుమూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరు నగర పంచాయతీ పరిధిలో 1వ వార్డులో 5వ విడత జన్మభూమి - మా ఊరు గ్రామసభ చైర్‌పర్సన్ ఇందిరాసుభాషిణి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా కోడుమూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 1987 నుంచి కోడుమూరు నియోజకవర్గంలో ప్రజల పక్షాన నిలబడి ఎన్నో కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొన్నానన్నారు. ఇటీవలే రోడ్డుప్రమాదంలో మృతి చెందిన రాణెమ్మ పిల్లలకు చంద్రన్న బీమా పథకం కింద రూ. 5 లక్షలు మంజూరు కాగా రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. అలాగే 2వ వార్డులో కూడా జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ ఇందిరాసుభాషిణి, వైస్ చైర్మన్ రామాంజనేయులు, కమిషనర్ నయూమ్ అహమ్మద్, కౌన్సిలర్లు సంజన్న, చిన్న యశోధ, టీడీపీ నాయకులు కరుణాకర్‌రాజు, ఎల్.వెంకటేశ్వర్లు, అనుగొండ గంగాధర్, రేమట వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బూడిదపాడు గ్రామంలో జన్మభూమి - మా ఊరు

మండలంలోని బూడిదపాడు గ్రామంలో మంగళవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ విష్ణువర్దన్‌రెడ్డి పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారు. 302 పింఛన్లకు గాను రూ. 3,23,500, అలాగే స్కాలర్‌షిప్‌ల కింద 96 మంది విద్యార్థులకు రూ. 1200 చొప్పున పంపిణీ చేశారు. 33 పొదుపు గ్రూపులకు రూ. 5,60,000ను అందించినట్లు ఎంపీడీవో నాగేశ్వరరెడ్డి, ఏపీఎం శ్రీనివాసగౌడ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, మండల టీడీపీ అధ్యక్షుడు సురేష్, నోడల్ అధికారి కల్యాణం, తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఏవో మాధురి, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

'సంక్షేమాన్ని సద్వినియోగం చేసుకోండి'

ఓర్వకల్లు, జనవరి 2: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నోడల్ ఆఫీసర్ తాహెరాసుల్తానా కోరారు. మంగళవారం మండల పరిధిలోని కొమరోలు, సోమయాజులపల్లె గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు నాగశేషులు, నాగమల్లేశ్వరి అధ్యక్షత వహించారు. సోమయాజులపల్లె గ్రామంలో తహసీల్దార్ రజనీకుమారి, కొమరోలు గ్రామంలో ఎంపీడీవో మాధవీలత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంతో గర్భిణులకు తహసీల్దార్ రజనీకుమారి, ఈవోఆర్డీ తిమ్మక్క సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో మధుమతి, ఇంజనీర్లు చంద్రశేఖర్‌రెడ్డి, నాగభూషణరావు, ఏపీవో రామకృష్ణ, ఐసీడీఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



గూడూరులో చంద్రన్న బీమా చెక్కులను పంపిణీ చేస్తున్న విష్ణువర్దన్‌రెడ్డి



సోమయాజులపల్లెలో గర్భిణులకు సీమంతం చేస్తున్న ఓర్వకల్లు తహసీల్దార్ రజనీకుమారి, అధికారులు

బండలాగుడు పోటీల్లో విజేత బానుముక్కలపల్లె ఎద్దులు

ఓర్వకల్లు, జనవరి 2: మండల పరిధిలోని పూడిచెర్ల గ్రామంలో సకల జనుల మాతా మహోత్సవాల సందర్భంగా ఆర్‌సీఎం సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు రాష్ట్రాల రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను దాతలు జంబులయ్య, శివన్న ప్రారంభించారు. ఈ పోటీలకు తెలుగు రాష్ట్రాల నుంచి 18 జతల ఎద్దులు పోటీలో పాల్గొన్నాయి. వీటిని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ పోటీల్లో బనగానపల్లె మండలం బానుముక్కల పల్లె గ్రామానికి చెందిన రైతు డేగల రాఘవేంద్ర ఎద్దులు 4,742 అడుగుల దూరం లాగి రూ.30 వేలును దాత పెద్ద జంబులయ్య నగదు అందజేశారు. రెండవ విజేతగా కర్ణాటక రాష్ట్రం పలకందొడ్డి గ్రామానికి చెందిన రైతు ఖాజావుసేన్ ఎద్దులు 4,720 అడుగుల దూరం లాగి రూ.20వేల నగదును దాతలు నరసింహుడు, చిన్న మల్దకల్ అందజేశారు. మూడవ విజేతగా కడప జిల్లా బాలయ్యవారిపల్లె గ్రామానికి చెందిన రైతు విష్ణువర్ధన్‌రెడ్డి ఎద్దులు 4541 అడుగుల దూరం లాగి రూ.10 వేల నగదును దాత కడుమూరు శివన్న అందజేశారు. నాలుగో విజేతగా నందికొట్కూరు మండలం వడ్డెమాను గ్రామానికి చెందిన సరళిక ఎద్దులు 4,457 అడుగుల దూరం లాగి రూ.5 వేల నగదును దాతలు నారాయణ రెడ్డి, లింగాలరెడ్డి, నాగిరెడ్డి, మదర్సాలు అందజేశారు. ఐదవ విజేతగా డోన్ మండలం సీసంగుంతల గ్రామానికి చెందిన సోమిరెడ్డి ఎద్దులు 4,129 అడుగుల దూరం లాగి రూ.3 వేల నగదును దాత ఖాజామియ్యా అందజేశారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా వాడాల రామనాయుడు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు పెద్ద మల్దకల్లు, నాగస్వామి, చిన్నమల్దకల్లు, మునిస్వామి, నారాయణ, వెంకటరమణ, శ్రీనివాసులు, మధు, రైతులు పాల్గొన్నారు.



బండ లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న దాతలు

సంక్షిప్తం

వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

గూడూరు, జనవరి 2: జిల్లా ఎస్పీ గోపినాథ్ జెట్టీ ఆదేశాల మేరకు కే.నాగులాపురం ఎస్ఐ మల్లికార్జున వాహనాలు తనిఖీ చేశారు. మంగళవారం కే.నాగులాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్నూలు-బళ్లారి హైవేపై వాహనాల తనిఖీ నిర్వహించి 90 ఎంవీ కేసులు నమోదు చేసి రూ.20,560 ఈ-చలానా ద్వారా నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే ముగ్గురు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి బైకులను సీజ్ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఓబులేసు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

కోడుమూరు(రూరల్), జనవరి 2: గత ఏడాది డిసెంబరు 27 నుంచి 29వ తేదీ వరకు సింహాచలంలో జరిగిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్‌లో గోరంట్ల గురుకుల పాఠశాల విద్యార్థులు వరుసగా 2వ ఏడాది రన్నరప్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ ధనలక్ష్మి తెలిపారు. హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రన్నరప్‌గా నిలిచి ప్రశంసాపత్రాలు అందుకున్నట్లు తెలిపారు. అలాగే 7వ తరగతి విద్యార్థి ఉపేంద్ర యోగా కార్యక్రమంలో చూపిన విన్యాసాలకు మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి మెమొంటో అందుకున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన పీఈటీ రాజును ఆమె అభినందించారు.

'గూడూరు రోడ్డును వేయించండి'

సి.బెళగల్, జనవరి 2: కొత్తకోట నుంచి గూడూరుకు రోడ్డు వేయించాలని జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో మంగళవారం మండల ప్రజలు మొరపెట్టుకున్నారు. గత 20 ఏళ్ల నుంచి కొత్తకోట, మల్లాపురం, మునగాల గ్రామాల నుంచి వివిధ పనుల నిమిత్తం గూడూరు, కోడుమూరుకు వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం, బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోయారు. ప్రభుత్వం చొరవ తీసుకొని రోడ్డును నిర్మించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

జన్మభూమి షెడ్యూల్ మార్పు: ఎంపీడీవో

ఓర్వకల్లు, జనవరి 2: 5వ విడత జన్మభూమి - మా ఊరు షెడ్యూల్ మార్పు చేసినట్లు ఎంపీడీవో మాధవీలత మంగళవారం తెలిపారు. గ్రామసభ వివరాలు వెల్లడించారు. ఈ నెల 3న కేతవరం, పూడిచర్ల, 4న బ్రాహ్మణపల్లె, శకునాల, 5న లొద్దిపల్లె, బైరాపురం, 6న ఎన్.కొంతలపాడు, గుట్టపాడు, పాలకొలను, 7న నన్నూరు, మీదివేముల, 8న ఉప్పలపాడు, ఉయ్యాలవాడ, 9న హుసేనాపురం, కాల్వ, 10న కన్నమడకల, తిప్పాయపల్లె, 11న ఓర్వకల్లు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలి: ఎమ్మెల్యే మణిగాంధీ



జన్మభూమి - మా ఊరులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

సి.బెళగల్, జనవరి 2: ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందాలని కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ అన్నారు. మంగళవారం సి.బెళగల్ మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వరాలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి 80 దరఖాస్తులు అందాయని ఎంపీడీవో సిద్ధలింగమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే గడ్డం ప్రకాశ్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్‌రావు, తహసీల్దార్ అన్వర్‌హుసేన్, ఎంపీడీవో సిద్ధలింగమూర్తి, ఈవోఆర్డీ సుమిత్రమ్మ, మండల అధికారులు హాజరయ్యారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఏరాసు

కల్లూరు, జనవరి 2: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పాణ్యం టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తహసీల్దార్ వై. నరేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన తడకనపల్లె గ్రామంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రార్థనా గీతం, ముఖ్యమంత్రి సందేశం అనంతరం ప్రజలు మహిళలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమణయ్య, ఎంపీపీ మాధవీ, సిరిగిరి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ రామాంజనేయులు, ఎంపీటీసీ మర్రి శేఖర్, మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరాసు మాట్లాడుతూ అనుభవజ్ఞుడైన చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

చెరువును హంద్రీనీటితో నింపాలి

తడకనపల్లె చెరువుకు హంద్రీనీరు నింపాలని ప్రజలు, రైతులు ఏరాసుకు విన్నవించారు. స్పందించిన ఏరాసు జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కరెంటు కనెక్షన్ పునరుద్ధరించి మోటార్ల ద్వారా చెరువును హంద్రీనీటిని నింపాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఏరాసు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ నూర్జహాన్, పీఆర్, హౌసింగ్ ఏఈలు రవిమోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెలుగు ఏపీఎం చంద్రశేఖర్, ఏవో అనిల్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మరియమ్మ, నాయకులు సింగారం రంగ, మారెన్న, మాదేస్ పాల్గొన్నారు.



రైతు రుణ ఉపశమన పత్రాలు అందజేస్తున్న ఏరాసు

'అధికార వాంఛ లేదు.. పార్టీని బలహీన పరిచే దుష్టశక్తులను తరిమికొట్టాలి'

గూడూరు, జనవరి 2: అధికార వాంఛ తనకు ఎన్నడూ లేదని తెలుగుదేశం పార్టీని బలహీన పరిచేందుకు కొన్ని దుష్టశక్తులు పనిచేస్తున్నాయని, వాటిని ప్రజలే తరిమికొట్టాలని కోడుమూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరు నగర పంచాయతీ పరిధిలో 1వ వార్డులో 5వ విడత జన్మభూమి - మా ఊరు గ్రామసభ చైర్‌పర్సన్ ఇందిరాసుభాషిణి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా కోడుమూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 1987 నుంచి కోడుమూరు నియోజకవర్గంలో ప్రజల పక్షాన నిలబడి ఎన్నో కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొన్నానన్నారు. ఇటీవలే రోడ్డుప్రమాదంలో మృతి చెందిన రాణెమ్మ పిల్లలకు చంద్రన్న బీమా పథకం కింద రూ. 5 లక్షలు మంజూరు కాగా రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. అలాగే 2వ వార్డులో కూడా జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ ఇందిరాసుభాషిణి, వైస్ చైర్మన్ రామాంజనేయులు, కమిషనర్ నయామ్ అహమ్మద్, కౌన్సిలర్లు సంజన్న, చిన్న యశోధ, టీడీపీ నాయకులు కరుణాకర్‌రాజు, ఎల్.వెంకటేశ్వర్లు, అనుగొండ గంగాధర్, రేమట వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బూడిదపాడు గ్రామంలో జన్మభూమి - మా ఊరు

మండలంలోని బూడిదపాడు గ్రామంలో మంగళవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారు. 302 పింఛన్లకు గాను రూ. 3,23,500, అలాగే స్కాలర్‌షిప్‌ల కింద 96 మంది విద్యార్థులకు రూ. 1200 చొప్పున పంపిణీ చేశారు. 33 పొదుపు గ్రూపులకు రూ. 5,60,000ను అందించినట్లు ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, ఏపీఎం శ్రీనివాసగౌడ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, మండల టీడీపీ అధ్యక్షుడు సురేష్, నోడల్ అధికారి కల్యాణం, తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఏవో మాధురి, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'సంక్షేమాన్ని సద్వినియోగం చేసుకోండి'

ఓర్వకల్లు, జనవరి 2: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నోడల్ ఆఫీసర్ తాహెరాసుల్తానా కోరారు. మంగళవారం మండల పరిధిలోని కొమరోలు, సోమయాజులపల్లె గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు నాగశేషులు, నాగమల్లేశ్వరి అధ్యక్షత వహించారు. సోమయాజులపల్లె గ్రామంలో తహసీల్దార్ రజనీకుమారి, కొమరోలు గ్రామంలో ఎంపీడీవో మాధవీలత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు తహసీల్దార్ రజనీకుమారి, ఈవోఆర్డీ తిమ్మక్క సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో మధుమతి, ఇంజనీర్లు చంద్రశేఖర్‌రెడ్డి, నాగభూషణరావు, ఏపీవో రామకృష్ణ, ఐసీడీఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



గూడూరులో చంద్రన్న బీమా చెక్కులను పంపిణీ చేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి



సోమయాజులపల్లెలో గర్భిణులకు సీమంతం చేస్తున్న ఓర్వకల్లు తహసీల్దార్ రజనీకుమారి, అధికారులు

సంక్షిప్తం

వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ

గూడూరు, జనవరి 2: జిల్లా ఎస్పీ గోపీనాథ్ జెట్టి ఆదేశాల మేరకు కే.నాగులాపురం ఎస్‌ఐ మల్లికార్జున వాహనాలు తనిఖీ చేశారు. మంగళవారం కే.నాగులాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్నూలు-బళ్లారి హైవేపై వాహనాల తనిఖీ నిర్వహించి 90 ఎంవీ కేసులు నమోదు చేసి రూ.20,560 ఈ-చలానా ద్వారా నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే ముగ్గురు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి బైకులను సీజ్ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ ఓబులేసు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

కోడుమూరు(రూరల్), జనవరి 2: గత ఏడాది డిసెంబరు 27 నుంచి 29వ తేదీ వరకు సింహాచలంలో జరిగిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్‌లో గోరంట్ల గురుకుల పాఠశాల విద్యార్థులు వరుసగా 2వ ఏడాది రన్నరప్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ ధనలక్ష్మి తెలిపారు. హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రన్నరప్‌గా నిలిచి ప్రశంసాపత్రాలు అందుకున్నట్లు తెలిపారు. అలాగే 7వ తరగతి విద్యార్థి ఉపేంద్ర యోగా కార్యక్రమంలో చూపిన విన్యాసాలకు మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి మెమెంటో అందుకున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన పీఈటీ రాజును ఆమె అభినందించారు.

'గూడూరు రోడ్డును వేయించండి'

సి.బెళగల్, జనవరి 2: కొత్తకోట నుంచి గూడూరుకు రోడ్డు వేయించాలని జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో మంగళవారం మండల ప్రజలు మొరపెట్టుకున్నారు. గత 20 ఏళ్ల నుంచి కొత్తకోట, మల్లాపురం, మునగాల గ్రామాల నుంచి వివిధ పనుల నిమిత్తం గూడూరు, కోడుమూరుకు వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం, బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోయారు. ప్రభుత్వం చొరవ తీసుకొని రోడ్డును నిర్మించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

బండలాగుడు పోటీల్లో విజేత బానుముక్కలపల్లె ఎద్దులు

ఓర్వకల్లు, జనవరి 2: మండల పరిధిలోని పూడిచెర్ల గ్రామంలో సకల జనుల మాత మహోత్సవాల సందర్భంగా ఆర్‌సీఎం సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు రాష్ట్రాల రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను దాతలు జంబులయ్య, శివన్న ప్రారంభించారు. ఈ పోటీలకు తెలుగు రాష్ట్రాల నుంచి 18 జతల ఎద్దులు పోటీలో పాల్గొన్నాయి. వీటిని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ పోటీల్లో బనగానపల్లె మండలం బానుముక్కల పల్లె గ్రామానికి చెందిన రైతు డేగల రాఘవేంద్ర ఎద్దులు 4,742 అడుగుల దూరం లాగి రూ.30 వేలును దాత పెద్ద జంబులయ్య నగదు అందజేశారు. రెండవ విజేతగా కర్ణాటక రాష్ట్రం పలకందొడ్డి గ్రామానికి చెందిన రైతు ఖాజావుసేన్ ఎద్దులు 4,720 అడుగుల దూరం లాగి రూ.20వేల నగదును దాతలు నరసింహుడు, చిన్న మల్లకల్ అందజేశారు. మూడవ విజేతగా కడప జిల్లా బాలయ్యవారిపల్లె గ్రామానికి చెందిన రైతు విష్ణువర్ధన్‌రెడ్డి ఎద్దులు 4541 అడుగుల దూరం లాగి రూ.10 వేల నగదును దాత కడుమూరు శివన్న అందజేశారు. నాలుగో విజేతగా నందికొట్కూరు మండలం వడ్డెమాను గ్రామానికి చెందిన సరళిక ఎద్దులు 4,457 అడుగుల దూరం లాగి రూ.5 వేల నగదును దాతలు నారాయణ రెడ్డి, లింగాలరెడ్డి, నాగిరెడ్డి, మదర్సాలు అందజేశారు. ఐదవ విజేతగా డోన్ మండలం సీసం గుంతల గ్రామానికి చెందిన సోమిరెడ్డి ఎద్దులు 4,129 అడుగుల దూరం లాగి రూ.3 వేల నగదును దాత ఖాజామియ్యా అందజేశారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా వాడాల రామనాయుడు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు పెద్ద మల్లకల్లు, నాగస్వామి, చిన్నమల్లకల్లు, మునిస్వామి, నారాయణ, వెంకటరమణ, శ్రీనివాసులు, మధు, రైతులు పాల్గొన్నారు.



బండ లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న దాతలు

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

గోనెగండ్ల, జనవరి 2: విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గోనెగండ్ల కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి అన్నారు. జన్మభూమి మొదటి రోజు సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులచే ప్రమాణం చేయించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

జోరుగా గుట్కా అమ్మకాలు

» పట్టించుకోని అధికారులు

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 02: ఎమ్మిగనూరు పట్టణంలో గుట్కా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఏ బంకు దగ్గర చూసినా.. టీకొట్టు దుకాణాల వద్ద చూసినా గుట్కాలే దర్శనమిస్తున్నాయి. రకరకాల పేర్లు, ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లతో విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. గుట్కాలపై నిషేధం ఉన్నా.. ఇక్కడ మాత్రం అమ్మకాలు జరుగుతున్నాయి. నెలకు దాదాపు రూ.లక్షల్లో వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా. గుట్కా వ్యాపారంపై చర్యలు తీసుకోవడం లేదనే విమర్శ అధికారులపై వినిపిస్తోంది.

నిషేధం విధించినా..

గుట్కా, జర్దా, ఖైనీ ఆరోగ్యానికి హానికరం. వీటి విక్రయాలను ప్రభుత్వం నిషేధించింది. పొగాకు ఉత్పత్తుల్లో హానిరమైన నికోటిన్ అనే విషపదార్థం ఉంది. దీని వల్ల నోటి క్యాన్సర్ వస్తుంది. అందువల్ల చైనీఖైనీ, రాజా, మధు, హాన్స్ వంటి రకరకాల గుట్కా విక్రయాలను నిషేధించింది. అయితే కొందరు వ్యాపారులు లాభాపేక్షతో వీటిని అక్రమంగా నిమా అధికారుల కళ్లుగప్పి అమ్ముతున్నారు. పైగా వీటి ధరను పదింతలు చేసి మరీ అమ్ముతున్నారు. నిషేధానికి ముందు గుట్కా ప్యాకెట్ రూ.1 ఉండగా ప్రస్తుతం రూ.10కి చేరింది.

మానేస్తేనే శ్రేయస్కరం:

పాన్‌పరాక్, గుట్కా, రాజా, చైనీఖైనీ వంటి ఉత్పత్తులు అతి ప్రమాదకరం. వీటి నుంచి పూర్తిగా దూరంగా ఉంటేనే శ్రేయస్కరం. లేదంటే అవి మనిషి ప్రాణాలనే హరిస్తాయి. ఈ ఉత్పత్తులను ప్రభుత్వం నిషేధించింది. కాని హోల్‌సెల్ దుకాణాల్లోనే కాదు..చిన్నచిన్న అంగళ్లలోను ఇవి దర్శనమిస్తున్నాయి. గుట్కా, పొగాకు తినడం వల్ల దంతాలు పూర్తిగా దెబ్బతింటాయి. చిగుళ్ల వ్యాధి సోకుతుంది. పళ్లు పుచ్చిపోతాయి. తరచూ తినడం వల్ల ఇన్ఫెక్షన్ వస్తుంది. 80శాతం మందిలో తప్పక క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని వైద్యులు పేర్కొంటున్నారు.



దుకాణాల్లో అమ్మకానికి ఉంచిన గుట్కా ప్యాకెట్లు

సంక్షిప్తం

గురుజాలలో పూజలు

నందవరం, జనవరి 2:మండలంలోని శైవక్షేత్రమైన గురుజాల రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు హంపిస్వామి ఉదయమే ఇసుక లింగంతో పాటు పార్వతి, మబ్బు లింగం, ధర్మలింగాలకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

చంద్రన్న బీమా భరోసా - ఎపీఎం

గోనెగండ్ల , జనవరి 2: అసంఘటిత కార్మికులకు చంద్రన్న బీమా భరోసాగా ఉంటుందని ఎపీఎం శివయ్య అన్నారు. మంగళవారం చాంద్‌బీ అనే మహిళ మృతి చెందింది. ఆమె భర్త ఖాజ ఉసేన్‌కు బీమా కింద రూ. 5 వేలు అందజేశారు. ఈసందర్భంగా శివయ్య మాట్లాడుతూ మండలంలో 136 మంది మృతిచెందారన్నారు. సాధరణ మరణానికి రూ. 2 లక్షలు, ప్రమాదవశాత్తు మృతిచెందిందితే రూ. 5 లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు.

నూతన పే- కమీషన్లను అమలు పరచాలి

గోనెగండ్ల, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం నూతన పే- కమిషన్లను వెంటనే అమలు చేయాలని ఏపీటీఎఫ్ నాయకుడు అంపన్న, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అడివన్న డిమాండ్ చేశారు. వారు మంగళవారం వేర్వేరు సమావేశం నిర్వహించి ఆ సంఘాల క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పెషల్ టీచర్లకు నోషనలైజేషన్, ఇంక్రిమెంట్లు అందజేయాలని కోరారు. ఎర్రన్న, రామచంద్ర, యోహాన్, నరసన్న, రమేష్ పాల్గొన్నారు

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ఎమ్మిగనూరు టౌన్ జనవరి 2: యువత ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని గొప్ప స్థానాలకు చేరుకోవాలని కె.ఆర్. గౌడారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కె.ఆర్. మురహరెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని ఏనుగుబాల గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన పోటీలు మంగళవారంతో ముగిసాయి. విజేతగా నిలిచిన ఎమ్మిగనూరు బుల్లెట్ జట్టుకు రూ. 20,116, రన్నర్‌గా నిలిచిన ఏనుగుబాల జట్టుకు రూ. 10,116అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండల అధ్యక్షుడు కేపీ ఉరుకుందు, వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శి యుజీ ప్రకాష్ పాల్గొన్నారు.

అండగా ఉంటా

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 2: నియోజకవర్గంలో నందమూరి అభిమానులకు తాను ఎల్లవేళలా అండగా ఉండి సమస్యలు పరిష్కరిస్తానని టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి అన్నారు. మంగళవారం నందమూరి బాలకృష్ణ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు అభిమానులకు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఎంపీటీసీ కురుగోడు, అభిమాన సంఘం నాయకులు నరసింహనాయుడు, రహీమాన్, బజారి, లవకుమార్, ఈరన్న పాల్గొన్నారు



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న తిక్కారెడ్డి

సభలను జయప్రద ం చేయండి

మంత్రాలయం, జనవరి 2 : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో ఈనెల 9న జరిగే సీపీఐ తాలూకా మహ సభలను జయప్రదం చేయలని వ్యవసాయ సంఘం రాష్ట్ర నాయకులు భీమలింగప్ప కోరారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమలింగప్ప మాట్లుడుతూ నియోజకవర్గంలోని దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోసం నిరంతర పోరాటలు అవసరమన్నారు. బాస్కర్‌యాదవ్, యల్లప్ప, హనుమంతు, గోపాల్ పాల్గొన్నారు

బాధితుడికి ఆర్థిక సాయం

మంత్రాలయం రూరల్ జనవరి, 2: మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో గత నెల 29న అగ్ని ప్రమాదంలో నష్టపోయిన చాకలి రమేష్ కుటుంబానికి టీడీపీ జిల్లా నాయకుడు పాలకుర్తి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఆర్థిక సాయం చేశారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి రమేష్ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. బాధితుడికి రూ. 10 వేలు, 50 కిలోల బియ్యం బస్తాను అందించినట్లు ఆయన తెలిపారు. టీడీపీ నాయకులు అమరనాథ్‌రెడ్డి, చావిడి వెంకటేష్ పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి

'క్రీడలతోనే మానసిక ఉల్లాసం'

ఎమ్మిగనూరు టౌన్ జనవరి,2: క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య చౌదరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వీవర్స్ కాలనీ ఉన్నత పాఠశాలలో ఇటీవల ఆదోని డివిజన్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఆయన బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంపయ్య పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న వైస్ చైర్మన్

ఆరంభమైన నీలకంఠేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ఎమ్మిగనూరు, జనవరి 2:ఎమ్మిగనూరులోని నీలకంఠేశ్వరుని బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో మొదటిరోజు నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుడు మహేశ్వుడి తరపున గడిగె కుటుంబానికి చెందిన వారు, వధువు పార్వతీదేవి తరపున బండ కుటుంబానికి చెందిన వారు పెద్దలుగా వ్యవహరించి వివాహ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వార్లకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు.

ఉత్సవ శోభ : ఎమ్మిగనూరు పట్టణంలో నీలకంఠేశ్వరస్వామి జాతర అంగరంగవైభవంగా ఆరంభమైంది. నీలకంఠేశ్వర ఆలయంతో పాటు తేరుబజారు, మున్సిపల్ కార్యాలయం, సోమప్ప సర్కిల్, శకుంతల సర్కిల్, ఓం శాంతి సర్కిల్, అన్నమయ్య సర్కిల్, శివ సర్కిల్, గోనెగండ్ల సర్కిల్, మార్కెట్ కమిటీలో ఉన్న కూడళ్లను, పదాన రహదారులైన ట్యాంకు బండ్ రోడ్డు, బస్టాండ్ రోడ్డు, పార్కు రోడ్డు, గోనెగండ్ల రోడ్లను విద్యుత్ దీపాలతో అలంకరించారు. వివిధ సర్కిళ్లలో వాటర్‌ఫౌంటెన్లు ఏర్పాటు చేశారు. వివిధ దుకాణాలు పెద్ద ఎత్తున వెలిశాయి. రైతులకు అవసరమైన పనిముట్లను వ్యాపారులు పట్టణానికి తరలించారు.



స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

రాఘవరాయడి సన్నిధిలో అదోని డీఎస్పీ

మంత్రాలయం, జనవరి 2 : రాఘవేంద్రస్వామి మూల బృందావనం దర్శనార్థం అదోని డీఎస్పీ అంకినీడు ప్రసాద్ మంగళవారం రాత్రి మంత్రాలయం వచ్చారు. వీరికి మఠం, పోలీస్ అధికారులు ఘనంగా సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ముందుగా ఆయన గ్రామ దేవత మంచాలమ్మదేవిని దర్శించుకొని కుంకుమార్చన చేశారు. రాఘవేంద్రస్వామి మూల బృందావనం దర్శించుకొని విశేష పూజలు చేశారు. అనంతరం ప్రహ్లాదరాయలు రథోత్సవంలో పాల్గొన్నారు. ఆయనకు మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు స్వామి వారి శేష వస్త్రం, మెమెంటో ఇచ్చి ఆశీర్వాదించారు. ఈయన వెంట సీఐ రాము, ఎస్సైలు శ్రీనివాసనాయక్, రాజారెడ్డి వున్నారు.



శ్రీమఠంలో అదోని డీఎస్పీ అంకినీడు ప్రసాద్

కానుకల పంపిణీ

ఎమ్మిగనూరు టౌన్ జనవరి, 2: పట్టణంలోని 14వ వార్డులో ప్రజలకు ఆ వార్డు కౌన్సిలర్ కామర్తి నాగేశ్వ మంగళవారం చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు సంక్రాతి కానుకలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటేకల్లులో విషాద ఛాయలు

ఎమ్మిగనూరు, జనవరి 2: మండల పరిధిలోని కోటేకల్లు గ్రామానికి చెందిన ఇరువురు మహిళలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన బోయ అంజినమ్మ, కరెమ్మ ఆదోనికి ఆటోలో వెళ్లా కోటేకల్లు క్రాస్ తరువాత 167 హైవేపై లారీ- ఆటో ఢీ కొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతిచెందారు. అదే గ్రామానికి చెందిన ఈరన్న, దేవదాసులతో పాటు మరోకరు గాయాలపాలయ్యారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

కొనసాగుతున్న హుండీ లెక్కింపు



హుండీ ఆదాయంను లెక్కిస్తున్న దృశ్యం

మంత్రాలయం, జనవరి 2 : మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో డిసెంబర్ మాసానికి సంబంధించిన హుండీ ఆదాయం లెక్కింపు మంగళవారం కొనసాగింది. గత నాలుగు రోజులుగా స్వామి వారి హుండీ లెక్కించగా రూ. 1.62 కోట్లు నగదు వచ్చినట్లు మఠం మేనేజర్ గిరిధర్‌రావు తెలిపారు.

నందికొట్కూరు

కేసీకి నీటి సామర్థ్యం తగ్గింపు

నందికొట్కూరు రూరల్, జనవరి 2: మల్యాల హంద్రీ నీవా మొదటి ఎత్తిపోతల నుంచి కేసీ కాల్వకు నీటి విడుదల సామర్థ్యాన్ని మంగళవారం తగ్గించారు. ఒక పంపు ద్వారా 350 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. రెండు రోజుల క్రితం రెండు పంపుల ద్వారా 700క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఒక పంపు ద్వారా కొన సాగుతుండడంతో కేసీ ఎగువకు నీరు అందడం లేదు.



ఒక పంపు ద్వారా కొనసాగుతున్న నీరు

సంక్షిప్తం

భూముల పరిశీలన

నందికొట్కూరు రూరల్, జనవరి 2: పరిశ్రమల స్థాపన కోసం మండలంలోని మల్యాల గ్రామ సమీపంలో ప్రభుత్వ భూములను ఏపీఐఐసీ అధికారులు రఘునాథ్, మాధ్యులు మంగళవారం పరిశీలించారు. మల్యాల ఎత్తిపోతల పథకం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చారని, వారికి కావాల్సిన భూములను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. 25 ఎకరాల భూమిని పరిశ్రమలకు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. 100 ఎకరాల భూమి కావాలని కోరడంతో ఏపీఐఐసీ అధికారులు పరిశీలించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

జూపాడుబంగ్లా, జనవరి 2: జూపాడుబంగ్లా ఎమ్మార్సీ భవనం వద్ద మంగళవారం ఎంఈవో శ్రీనివాసులు పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్‌టీయూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతోందని అన్నారు. పీఆర్‌టీయూ నాయకుడు హనుమంతరెడ్డి మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు జాకీర్‌హుసేన్, సలీంబాషా, జాకీర్, సరళ పాల్గొన్నారు.

మరమ్మతుకు నోచుకోని చేతిపంపు



పగిడ్యాల, జనవరి 2: మండలంలోని నెహ్రూనగర్ మజరా గ్రామమైన ప్రాతకోండ ప్రాగటూరులోని చేతిపంపు బోరుకు మరమ్మతు చేపట్టాలని కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు. గ్రామంలోని చేతిబోరు మరమ్మతుకు గురికావడంతో పాటు శిథిలావస్థకు చేరుకున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు. దీంతో పబ్లిక్ కొళాయిలకు నీరు సరఫరా అయినప్పుడు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని చేతిపంపు బోరుకు మరమ్మతు చేపట్టాలని కోరారు.

పాఠశాలలకు రూ.400కోట్లు



తంగడంచ జన్మభూమిలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ రాజశేఖర్



ఎం.ఘనపురంలో రైతురథం ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్న మాండ్ర

జూపాడుబంగ్లా, జనవరి 2: జిల్లాలో పాఠశాలల అభివృద్ధికి రూ.400 కోట్ల నిధులు మంజూరయ్యాయని జిల్లా పరిషత్ చైర్మన్ మల్లెల రాజశేఖర్ తెలిపారు. మండలంలోని తంగడంచ గ్రామంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి మంజూరైన నిధులతో ప్రహరీలు, నీటి సౌకర్యం, గదులు మరమ్మతు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో చంద్రన్న బాట కింద 700 కి.మీ సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేసీ కాల్వ కింద రెండో పంటకు నీరిచ్చి రైతులను ఆదుకుంటున్నారన్నారు. జన్మభూమిలో ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ పింఛన్లు, రేషన్‌కార్డులు అర్హులందరికీ మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలను పొదుపు మహిళలకు అందజేశారు. తంగడంచ రైతులు పైపులైన్ ద్వారా చెరువును నింపాలని జడ్పీచైర్మన్, మాండ్ర శివానందరెడ్డిలను కోరారు.

'అభివృద్ధికి సీఎం నిరంతరం కృషి'

పగిడ్యాల, జనవరి 2: రాష్ట్ర విభజనతో ఏపీలో ఆర్థిక లోటు ఉన్నప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ అన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఎం.ఘనపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అర్హులైన వారికి పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేశామన్నారు. నియోజక వర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించారన్నారు. ఎం.ఎన్ ఘనపురంలో డ్రైనేజీ ఏర్పాటుకు రూ. 40లక్షలు మంజూరైనట్లు తెలిపారు. గ్రామానికి చెందిన వెంకటస్వామి అనే వ్యక్తి వ్యక్తిగత మరుగుదొడ్డి, గృహాలు నిర్మించుకున్నప్పటికీ బిల్లులు మంజూరు కాలేదని వారి దృష్టికి తీసుకొని వెళ్లారు. అనంతరం మహిళలకు ఉపకార వేతన పత్రాలను, రైతు రథం ట్రాక్టర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి వీరారెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీపీ పుల్యాల దివ్య, జడ్పీటీసీ రాధమ్మ, సర్పంచు రాధకళ్యాణి, టీడీపీ మండల నాయకులు పలుచాని మహేశ్వర రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ ఫలాలు అందరికి అందాలి'

నందికొట్కూరు టౌన్/ నందికొట్కూరు రూరల్ జనవరి 2: ప్రభుత్వం పేద ప్రజలకు ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి అందాలని మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి, నోడల్ అధికారి, మున్సిపల్ డీఈ నాగభూషణం రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 1, 2, 3, 4, 5, 22వ వార్డులలో నిర్వహించిన ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులలో సమస్యలు ఉంటే వినతుల రూపంలో తెలియజేయాలని తెలిపారు. అనంతరం చంద్ర బీమా చెక్కులను పంపిణీ చేసి, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుబ్బమ్మ, వైస్ చైర్మన్ మునాఫ్, కౌన్సిలర్లు సువర్ణమ్మ, సత్తార్ మియ్య, విద్య, వైద్య శాఖాధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమిలో ప్రజా సమస్యలు పరిష్కారం
జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్

మల్యాలలో...

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు ఎంపీపీ ప్రసాదరెడ్డి తెలిపారు. మండలంలోని మల్యాల గ్రామంలో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు చలువతోనే మల్యాల, ముచ్చుమర్రి ఎత్తిపోతల నుంచి కేసీ కాల్వకు నీరు అందించి పంటలను కాపాడుకుంటున్నామని తెలిపారు. జన్మభూమి సభలో బ్యాంకు అధికారులు రుణాలు మంజూరు చేయడంలేదని లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. జన్మభూమి సభలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సుదర్శన్‌కుమార్, తహసీల్దార్ వెంకటేశ్, ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి, ఎంఈవో జీవరత్నం, ఎంపీటీసీ నాగరాజు, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పట్టణంలో చంద్ర బీమాను అందజేస్తున్న కమిషనర్



మల్యాల జన్మభూమిలో మాట్లాడుతున్న నోడల్ అధికారి

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

పగిడ్యాల, జనవరి 2: మండలంలోని నెహ్రూనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారులకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓబులన్న మంగళవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. జోనల్ క్రీడల్లో పాల్గొనే 25మంది విద్యార్థులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్‌బాషా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యం కనబర్చాలన్నారు. దుస్తులు అందజేసిన దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సామినాథం, సురేష్, తదితరులు ఉన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఫుట్‌బాల్ విజేత కొణిదేల జట్టు

నందికొట్కూరు టౌన్, జనవరి 2: నందికొట్కూరు జోనల్ క్రీడలలో భాగంగా నందికొట్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఫుట్‌బాల్ క్రీడల్లో కొణిదేల ప్రభుత్వ ఉన్నత పాఠశాల జట్టు విజయం సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనాథ్ తెలిపారు. ఫైనల్ మ్యాచ్ గడివేములతో తలపడి 1-0తో విజయం సాధించారు. పోటీలలో 9జట్లు పాల్గొనగా వరుసగా విజయం సాధించిన జట్టును పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యాయులు ఖాజా హుసేన్, క్రీడాకారులు పాల్గొన్నారు.



ఫుట్‌బాల్ క్రీడాకారులతో ఉపాధ్యాయ బృందం

వైభవంగా సత్యసాయి వ్రతం

నంద్యాల (కల్చరల్), జనవరి 2: నంద్యాల పట్టణంలోని నాగుల కుంట రోడ్డులో వెలసిన సత్యసాయి బాబా మందిరంలో షిరిడీ సాయి బాబా వారి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సత్యసాయి వ్రతాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రవీణ్‌కుమార్ ఆచారత్వమున సత్యసాయి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు.



మహిళా సంక్షేమంపై దృష్టి సారించాలి: ఎమ్మెల్యే

పాణ్యం, జనవరి 2: ప్రభుత్వం మహిళా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. 5వ విడత జన్మభూమిలో భాగంగా కొనిదేడులో జరిగిన గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో కొన్ని కుటుంబాలకు ఇంటి స్థలాలు కూడా లేవన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలం లేని వారికి సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. గత నాలుగు విడతలు జన్మభూమి కార్యక్రమాల్లో అధికార పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలు అందాయని విమర్శించారు. జన్మభూమి కేవలం పింఛన్లు, రేషన్ కార్డులకే పరిమితమయిందని అన్నారు.





పాణ్యం మండలం కొణిదేడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరిత, బండిఆత్మకూరు మండలం నారాయణపురంలో తహసీల్దార్ సుధాకర్

పాఠశాల సమస్యపై గ్రామస్థుల ఆగ్రహం

కొనిదేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో వర్షాకాలంలో నీరు నిలిచి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్య పరిష్కారం కాలేదని రైతులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టాల్సి ఉండగా ఇప్పటివరకు పనులు చేపట్టలేదని టీడీపీ నాయకుడు రాంపుల్లారెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఫిరోజ్‌ఖాన్, జడ్పీటీసీ నారాయణమ్మ, సర్పంచ్ పద్మావతి, ఎంపీపీ చిన్న సంజీవుడు, ఎంపీటీసీ తిరిపాలు, ఎంపీడీవో చంద్రశేఖర్ రావు, అధికారులు పాల్గొన్నారు.

'జన్మభూమితో సమస్యల పరిష్కారం'

బండిఆత్మకూరు, జనవరి 2: ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరిస్తుందని తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో సుబ్బమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని నారాయణపురం, చిన్నదేవలాపురం గ్రామాల్లో సర్పంచ్‌లు పుల్లమ్మ, సునీతల అధ్యక్షతన అధికారులు జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు జన్మభూమి సభలకు వచ్చి గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, అలాగే ఎన్టీఆర్ గృహాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పింఛన్ మంజూరు పత్రాలు, కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్‌రెడ్డి, మధు, బుగ్గరాముడు, చిన్న పుల్లయ్య, విశ్వరూపం, ఆగ్నోస్, రామకృష్ణుడు, కార్యదర్శులు మొహిద్దీన్, బాలకృష్ణ, వీఆర్వో ఫర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న మహానంది తహసీల్దార్ సుబ్బరాయుడు

'జన్మభూమి రుణం తీర్చుకోవాలి'

నంద్యాల టౌన్, జనవరి 2: ప్రతి ఒక్కరూ జన్మభూమి రుణం తీర్చుకోవాలని మహానంది తహసీల్దార్ సుబ్బరాయుడు అన్నారు. జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా సీతారాంపురంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికి జన్మభూమి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సమస్యలు తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి'

గోస్పాడు, జనవరి 2: గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నోడల్ అధికారి నాగరాజు తెలిపారు. మంగళవారం తేళ్లపురి, రాయపాడు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సబ్సిడీ పథకాలను వివరించారు. సమస్యలు ఉంటే చెప్పాలన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు, పింఛన్, రేషన్‌కార్డు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పొదుపు మహిళల పిల్లలకు ఇచ్చే ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. పింఛన్లు, పక్కా ఇల్లు కావాలని ప్రజలు అధికారులకు అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణశ్రీ, తహసీల్దార్ సుధాకర్, డీటీ రామనాథ్‌రెడ్డి, ఈవో జనార్దన్, ఏపీవో రామేశ్వరమ్మ, ఏపీఎం ఎల్లయ్య, జన్మభూమి కమిటీ సభ్యులు తులసీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

'మౌజాన్ హత్యపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరగాలి'

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 2: రాజమండ్రి లాలా చెరువు నూరానీ మసీదు మౌజాన్ ఫరూఖ్ సాహెబ్ హత్యపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరగాలని ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ముర్తుజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మసీదులపై మతోన్మాద దాడులు, హత్యాకాండలపై నిరసన అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక కుబ్రా షాదిఖానాలో జరిగిన ఈ సమావేశానికి వివిధ ముస్లిం మైనార్టీ సంఘాలు, సీపీఐ, సీపీఎం, అనుబంధ సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎండీ ముర్తుజా మాట్లాడుతూ మౌజాన్ ఫరూఖ్ సాహెబ్‌ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మౌలానా అబ్దుల్ షుకూర్, హఫీజ్ అమ్జద్‌బాషా, మస్తాన్‌వలి, గౌస్, సద్దాం హుసేన్ పాల్గొన్నారు.

6న విద్యాసంస్థల బంద్



మాట్లాడుతున్న నాగన్న

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 2: నంద్యాలలో ప్రభుత్వ డిగ్రీ, పీజీ మహిళా కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 6వ తేదీన నంద్యాలలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఆర్‌వీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీసీ నాగన్న తెలిపారు. రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్, ఎన్‌ఎస్‌యుఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ చేపడుతున్నామన్నారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ, పీజీ కళాశాలలు బంద్ పాటించాలని కోరారు. సుబ్బయ్య, దస్తగిరి, వెంకట్, నబీరసూల్, శంకర్, మునవర్, గిరి, ఖాజా పాల్గొన్నారు.

జిందాల్ పరిశ్రమ సమీపంలో దారి దోపిడీ

రూ.38 వేల నగదు, సెల్‌ఫోన్ అపహరణ

గడివేముల, జనవరి 2: గడివేముల మండలంలోని జిందాల్ పరిశ్రమ సమీపంలో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు దాడి చేసి రూ.38 వేల నగదు, ఒక సెల్‌ఫోన్ అపహరించిన కేసు నమోదైనట్లు ఎస్‌ఐ రామాంజనేయ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు డోన్ పట్టణం శ్రీరాంనగర్‌కు చెందిన మనోహర్ జిందాల్ పరిశ్రమ సమీపంలోని శివ ట్రాన్స్‌పోర్టులో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహించేవాడని, తన విధి నిర్వహణలో భాగంగా సోమవారం రాత్రి బైక్ మీద వెళ్తుండగా జిందాల్ పరిశ్రమ సమీపంలో నలుగురు వ్యక్తులు కత్తితో బెదిరించారు. మనోహర్ వద్ద నుంచి రూ.38 వేల నగదు, ఒక సెల్‌ఫోన్ అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎంసీఏ రద్దును వ్యతిరేకిస్తూ వైద్యుల ఆందోళన

నంద్యాల, జనవరి 2: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఏ)ను రద్దు చేస్తూ ఆ స్థానంలో నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ ఐఎంఏ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. మంగళవారం ఐఎంఏ పిలుపు మేరకు దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా నంద్యాల శాఖ ఆధ్వర్యంలో వైద్యులు తమ తమ ఆసుపత్రుల్లో ఓపీ సేవలను పగలంతా నిలిపివేశారు. మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో వైద్యులు సమావేశమై కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా నిరసించారు. ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ అనిల్‌కుమార్, నంద్యాల శాఖ అధ్యక్షుడు డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, కార్యదర్శి బుడ్డా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ మెడికల్ కమిషన్ బిల్లు దేశంలో ఆరోగ్య రంగాన్ని కలుషితం చేసి ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతోందని అన్నారు. వైద్యుల ప్రమేయం లేకుండా వైద్య, ఆరోగ్య రంగాన్ని కేంద్ర నియంత్రించాలని ప్రయత్నిస్తుండటం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. బిల్లును తక్షణమే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఆసుపత్రులపై జరుగుతున్న దాడులను నిరోధించేందుకు కేంద్ర స్థాయిలో వైద్యుల రక్షణ చట్టం తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. వైద్యుల డిమాండ్‌లను పరిష్కరించాలని, లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ఐఎంఏ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల శాఖ మాజీ అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ గెలివి సహదేవుడు, డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ మధుసూదన్‌రావు, డాక్టర్ హరినాథ్‌రెడ్డి, డాక్టర్ భార్గవవర్ధన్‌రెడ్డి, డాక్టర్ మాదన్న, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ నర్మద, డాక్టర్ శిరీష, డాక్టర్ లక్ష్మీప్రసన్న, భారీ సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.



కేంద్ర నిర్ణయాన్ని నిరసిస్తున్న నంద్యాల ఐఎంఏ నాయకులు

5 నుంచి త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలు

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 2: నంద్యాల పట్టణం కోటవీధిలో వెలసిన పార్వతీ చంద్రమౌళీశ్వర హనుమత్ లక్ష్మణ సీతారామ సహిత త్యాగరాజ స్వామి ఆలయంలో ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు త్యాగరాజ స్వామి 251వ జయంతి, 171వ ఆరాధన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఆర్ త్యాగరాజు తెలిపారు. 5వ తేదీ శుక్రవారం త్యాగరాజ స్వామి ఆలయం నుంచి త్యాగరాజస్వామి స్వర్ణ విగ్రహంతో పురవీధుల గుండా భిక్షాటన, గ్రామోత్సవం ఉంటుందన్నారు. 6న సుప్రభాత సేవ, అభిషేకం, అష్టోత్తర పూజ ఏర్పాటు చేశామన్నారు. 7న స్థానిక విద్వాంసులచే సంగీత కచేరీలు, మహామంగళ హారతితో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. కార్యక్రమాలకు హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు ఉప ముఖ్యమంత్రి పర్యటన

మద్దికెర, జనవరి 2: మండలంలోని బసినేపల్లి, కొత్తపల్లి, పెరవలి గ్రామాల్లో ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి పర్యటిస్తారని ఎంపీపీ పద్మావతి, జడ్పీటీసీ పురుషోత్తంచౌదరి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు తెలిపారు. మంగళవారం విలేఖర్లతో మాట్లాడుతూ బసినేపల్లి గ్రామంలోని జన్మభూమిలో పాల్గొని కొత్తపల్లి రహదారులను పరిశీలించి పెరవలిలో జరిగే దేవర ఉత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు హాజరు కావాలని కోరారు.

సుబ్రహ్మణ్యస్వామికి పూజలు

మద్దికెర, జనవరి 2: మద్దికెర గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. మంగళవారం దేవాలయంలో మూలవిరాట్ సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు విజయప్రసాద్, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేవర

తుగ్గలి, జనవరి 2: మండలంలోని రాంపురం పెద్దమ్మతల్లి, జొన్నగిరి నెల్లూరమ్మ, అంకాలమ్మ, సుంకులమ్మ దేవతల దేవర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయాన్నే భక్తులు బోనాలను, గండాదీపాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

మద్దికెరలో..

గ్రామీణ ప్రాంతాల్లో గ్రామశాంతి కోసమే దేవర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు అన్నారు. ఊొమ్మనపల్లి గ్రామంలోని సుంకులమ్మ దేవర ఉత్సవాల్లో శ్యాంబాబు పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తల సమక్షంలో కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ అశోక్‌కుమార్, జడ్పీటీసీ పురుషోత్తం చౌదరి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు ఎం.అగ్రహారంలో..

మండలంలోని ఎం.అగ్రహారం గ్రామంలో జరిగే సుంకులమ్మవ్వ దేవర ఉత్సవాలకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంబాబు వస్తున్నారని పత్తికొండ మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మన్ పెద్దఈరన్న తెలిపారు.

నూతన సంవత్సర వేడుకలు

పత్తికొండటౌన్, జనవరి 2: 2018 నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని మంగళవారం బార్‌అసోసియేషన్ కార్యాలయంలో కేక్‌కట్‌చేసి న్యాయవాదులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మహమ్మద్‌అబ్దుల్‌జలీల్ హాజరయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాచాని సోమప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి నారాయణస్వామి, న్యాయవాదులు మైరాముడు, మహేష్, సురేష్, దామోదారాచారి తదితరులు పాల్గొన్నారు.

'జయప్రదం చేయండి'

పత్తికొండటౌన్, జనవరి 2: ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఆలూరు పట్టణంలో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి దస్తగిరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఈశ్వరరెడ్డి భవనంలో మహాసభల పోస్టర్లను విడుదల చేశారు.ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే జిల్లా మహాసభల్లో రైతాంగ, కార్మిక, వ్యవసాయ కూలీల, విద్యార్థి, యువజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, రంగారెడ్డి, సీఐటీయూ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, మహబూబ్‌బాషా, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

- జన్మభూమిలో అధికారులు
- పలు గ్రామాల్లో అడ్డుకున్న ప్రజలు
- సమస్యలు పట్టించుకోవడం లేదని మండిపాటు



అలారుదిన్నెలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి తిప్పేనాయక్


పెరవలిలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

మద్దికెర, జనవరి 2: సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు. జన్మభూమి మా ఊరులో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండలంలోని పెరవలి గ్రామ సచివాలయ ఆవరణంలో సర్పంచ్ వెంకటవర్మ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి నారాయణనాయక్, తహసీల్దార్ వేణుగోపాల్‌తో గ్రామస్థులు మాట్లాడుతూ ఆ గ్రామంలో బీసీ కాలనీలో గుక్కెడు నీరు దొరకక అల్లాడుతున్నామని చెప్పారు. తమ కాలనీలో వేసవి కాలం, వర్షాకాలం ఏ కాలంలోనైనా సరి నీటి సమస్య తప్పడం లేదన్నారు. పండుగలు, జాతర్లకు కనీసం ప్రత్యామ్నాయం కూడా పంచాయతీ వారు చూపడం లేదని ఆరోపించారు. లక్షలు వెచ్చించి సీసీ రహదారులు నిర్మిస్తున్నారని కాని ప్రజలకు తాగేందుకు గుక్కెడు నీరు ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. నాయకులు కేవలం తమ స్వలాభం కోసం అభివృద్ధి పనులు చేశారే తప్ప తాగేందుకు నీరు ఎందుకు ఇవ్వలేదంటూ నిలదీశారు. ఉపాధి పనుల కింద వ్యవసాయ రైతులకు పనులు చేపట్టాలని కోరారు. ప్రజలందరు అధికారులను నిలదీయడంతో జన్మభూమి కొద్దిసేపు రసాభాసాగా సాగింది. అధికారులు మాట్లాడుతూ దేవర ఉత్సవాన్ని పురస్కరించుకుని బీసీ కాలనీలో నీటి సమస్య పరిష్కరించేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పురుషోత్తంచౌదరి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు నరసింహులుగౌడ్, ఎంపీడీవో సుధాకర్ రాజు, వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్, ఎంఈవో రంగస్వామి, హౌసింగ్ ఏఈ శివరామ కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎపీవో రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులసమ్మ, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

సమస్యలపై వినతి

పెరవలి గ్రామంలో నెలకొన్న సమస్యలపై సీపీఐ నాయకులు నెట్టికంఠయ్య, బీ.సుధాకర్, కృష్ణ, సుధాకర్‌లు నోడల్ అధికారి నారాయణనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలో శ్మశానానికి వెళ్లడానికి దారి కూడా లేదన్నారు. పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. 2014లో పక్కాగృహాలు నిర్మించుకున్న వారందరికీ బిల్లులు ఇవ్వాలన్నారు.

తుగ్గలిలో..

ప్రతి ఒక్కరి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ఎంపీపీ కొమ్మే వెంకటేష్, స్పెషల్ అధికారి చిన్నయ్య తెలిపారు. ఎద్దులదొడ్డిలో సర్పంచ్ వీరేష్ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌పుట్ సబ్సిడీ సక్రమంగా అందలేదని, అలాగే ఉపాధి బిల్లులు అందక ఇబ్బంది పడుతున్నామని, పనులు సక్రమంగా నిర్వహించలేదని రైతులు అధికారులకు తెలిపారు. అనంతరం రేషన్‌కార్డులు, వివిధ పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. నూతనంగా వచ్చిన రేషన్‌కార్డులను, పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో ఏఈలు నాగరాజు, ఇంతియాజ్‌రాజ్, కార్యదర్శి రాజునాయక్, ఈసీ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెండేకల్లులో..

తమ గ్రామానికి రహదారి నిర్మాణం మాత్రం చేపట్టడం లేదని, అలాంటప్పుడు మా గ్రామాల్లో సమావేశాలు ఎందుకని జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించకూడదని పెండేకల్లు గ్రామస్థులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించడం కోసం తహసీల్దార్ గోపాల్‌రావు, మండల అధికారులు వెళ్లారు. అయితే గ్రామస్థులు సమావేశాన్ని జరగకుండా అధికారులను అడ్డుకుని సమావేశాన్ని నిర్వహిస్తే పెట్రోల్ పోసుకుని ఆత్మాహుతికి పాల్పడతామని హెచ్చరించారు. అధికారులతో వాగ్వివాదానికి దిగి పాఠశాలలో నుంచి బయటకు పంపి పాఠశాల ఎదుట ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న తుగ్గలి ఎస్ఐ కేశవ్‌యాదవ్ తన సిబ్బందితో వచ్చి సమస్యలు ఏవైన ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అయితే గ్రామానికి రహదారి వేసేంత వరకు ఎలాంటి సమావేశాలు వద్దని, తమ ప్రధాన సమస్య రహదారి నిర్మాణమేనని, మరమ్మతులు చేపట్టేంత వరకు ఎలాంటి సమావేశాలు వద్దని చెప్పారు. ఇదిలా ఉండగా సాయంత్రం సర్పంచ్ బర్మావీరేష్ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ మధుభూషణ్‌రావు, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఏపీవో మాధవశంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాబుజాన్ పాల్గొన్నారు.

దేవనకొండలో..

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆలూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి తిప్పేనాయక్, మండల నోడల్ అధికారి పార్వతిదేవి తెలిపారు. మండలంలోని అలారుదిన్నెలో సర్పంచ్ మహేశ్వరమ్మ అధ్యక్షతన ఎంపీడీవో టీం, వెలమకూరులో సర్పంచ్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన తహసీల్దార్ టీం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు వినిపించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాల గణేషయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్ బాషా, ఎంఈవో యోగానంద, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు మహబూబ్‌బాషా, విష్ణువర్ధన్‌రెడ్డి, ఏపీవో కృష్ణమోహన్, ఏపీఎం వందన, ఆర్ఐ హాజీమాలాంగ్‌బాబా పాల్గొన్నారు.

బర్దన్‌కు ఘన నివాళి


చిత్ర పటం వద్ద నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు

పత్తికొండటౌన్, జనవరి 2: సీపీఐ అగ్రనాయకుడు, దివంగతనేత కామ్రేడ్ ఏబీ బరన్ వర్ధంతిని మంగళవారం పట్టణంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రెండో వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక సీఆర్ భవన్‌లో బర్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బర్దన్ సేవలు మరువలేనివని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నబిరసూల్, గురుదాసు, కారన్న, సురేంద్ర, రాజాసాహెబ్, సుధాకర్, వీరన్న, వెంకటరామిరెడ్డి, నెట్టికంఠయ్య, కారుమంచి, మాదన్న, సీపీఎం నాయకులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

'హామీలు నెరవేర్చడంలో విఫలం'


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు

దేవనకొండ, జనవరి 2: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో టీడీపీ విఫలమైందని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు మద్దిలేటిశెట్టి, మండల కార్యదర్శి నర్సారావు ఆరోపించారు. సీపీఐ కార్యాలయంలో వారు విలేఖర్లతో మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేసి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి కార్పొరేట్ శక్తులు, ధనవంతుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయని ఆరోపించారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య విద్వేషాలను పెంచి ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. 2014, 2015లో కర్నూలుకు వచ్చిన ముఖ్యమంత్రి ఇచ్చిన 26అంశాలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీలో రైతుల రుణమాఫీ, డ్వాక్రా రుణాలను పూర్తిగా కుదించి మొక్కుబడిగా మార్చేసేందన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం వేదావతిపై గూళ్యం వద్ద ప్రాజెక్టును నిర్మించి లక్ష ఎకరాలకు సాగునీరు, 382 గ్రామాలకు తాగునీటి అందిస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటి వరకు ఆ ఊసే కనిపించడం లేదన్నారు. ఈనెల 4వతేదీన ఆస్పరిలో జరిగే నియోజకవర్గ మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో పాటు రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజినేయులు, వ్య.కా.సం రాష్ట్ర నాయకుడు బీమలింగప్ప హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు శేఖర్, రమేష్, జనార్దన్, సుల్తాన్, రామాంజనేయులు పాల్గొన్నారు.

నేడు ఉప ముఖ్యమంత్రి పర్యటన

మద్దికెర, జనవరి 2: మండలంలోని బసినేపల్లి, కొత్తపల్లి, పెరవలి గ్రామాల్లో ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి పర్యటిస్తారని ఎంపీపీ పద్మావతి, జడ్పీటీసీ పురుషోత్తంచౌదరి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు తెలిపారు. మంగళవారం విలేఖర్లతో మాట్లాడుతూ బసినేపల్లి గ్రామంలోని జన్మభూమిలో పాల్గొని కొత్తపల్లి రహదారులను పరిశీలించి పెరవలిలో జరిగే దేవర ఉత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు హాజరు కావాలని కోరారు.

సమస్యలు పరిష్కరిస్తాం

- జన్మభూమిలో అధికారులు
- పలు గ్రామాల్లో అడ్డుకున్న ప్రజలు
- సమస్యలు పట్టించుకోవడం లేదని మండిపాటు



అలారుదిన్నెలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి తిప్పేనాయక్



పెరవలిలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

మద్దికెర, జనవరి 2: సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు. జన్మభూమి మా ఊరులో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండలంలోని పెరవలి గ్రామంలో గ్రామ సచివాలయం ఆవరణంలో సర్పంచ్ వెంకటవర్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి నారాయణనాయక్, తహసీల్దార్ వేణుగోపాల్‌తో గ్రామస్థులు మాట్లాడుతూ ఆ గ్రామంలో బీసీ కాలనీలో గుక్కెడు నీరు దొరకక అల్లాడుతున్నామని చెప్పారు. తమ కాలనీలో వేసవి కాలం, వర్షాకాలం ఏ కాలంలోనైనా సరి నీటి సమస్య తప్పడం లేదన్నారు. పండుగలు, జాతర్లకు కనీసం ప్రత్యామ్నాయం కూడా పంచాయతీ వారు చూపడం లేదని ఆరోపించారు. లక్షలు వెచ్చించి సీసీ రహదారులు నిర్మిస్తున్నారని కాని ప్రజలకు తాగేందుకు గుక్కెడు నీరు ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. నాయకులు కేవలం తమ స్వలాభం కోసం అభివృద్ధి పనులు చేశారే తప్ప తాగేందుకు నీరు ఎందుకు ఇవ్వలేదంటూ నిలదీశారు. ఉపాధి పనుల కింద వ్యవసాయ రైతులకు పనులు చేపట్టాలని కోరారు. ప్రజలందరు అధికారులను నిలదీయడంతో జన్మభూమి కొద్దిసేపు రసాభాసాగా సాగింది. అధికారులు మాట్లాడుతూ దేవర ఉత్సవాన్ని పురస్కరించుకుని బీసీ కాలనీలో నీటి సమస్య పరిష్కరించేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పురుషోత్తంచౌదరి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు నరసింహులుగౌడ్, ఎంపీడీవో సుధాకర్ రాజు, వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్, ఎంఈవో రంగస్వామి, హౌసింగ్ ఏఈ శివరామ కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎపీవో రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులసమ్మ, వివిధ శాఖాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలపై వినతి

పెరవలి గ్రామంలో నెలకొన్న సమస్యలపై సీపీఐ నాయకులు నెట్టికంఠయ్య, బీ.సుధాకర్, కృష్ణ, సుధాకర్‌లు నోడల్ అధికారి నారాయణనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలో శ్మశానానికి వెళ్లడానికి దారి కూడా లేదన్నారు. పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. 2014లో పక్కాగృహాలు నిర్మించుకున్న వారందరికీ బిల్లులు ఇవ్వాలన్నారు.

తుగ్గలిలో..

అందరికీ పథకాలు అందేలా చూస్తామని ఎంపీపీ కొమ్మే వెంకటేష్, స్పెషల్ అధికారి చిన్నయ్య తెలిపారు. ఎద్దులదొడ్డిలో సర్పంచ్ వీరేష్ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌పుట్ సబ్సిడీ సక్రమంగా అందలేదని, అలాగే ఉపాధి బిల్లులు అందక ఇబ్బంది పడుతున్నామని, పనులు సక్రమంగా నిర్వహించలేదని రైతులు అధికారులకు తెలిపారు. అనంతరం రేషన్‌కార్డులు, వివిధ పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. నూతనంగా వచ్చిన రేషన్‌కార్డులను, పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో ఏఈలు నాగరాజు, ఇంతియాజ్‌రాజ్, కార్యదర్శి రాజునాయక్, ఈసీ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెండేకల్లులో..

తమ గ్రామానికి రహదారి నిర్మాణం మాత్రం చేపట్టడం లేదని, అలాంటప్పుడు మా గ్రామాల్లో సమావేశాలు ఎందుకని జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించకూడదని పెండేకల్లు గ్రామస్థులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించడం కోసం తహసీల్దార్ గోపాల్‌రావు, మండల అధికారులు వెళ్లారు. అయితే గ్రామస్థులు సమావేశాన్ని జరగకుండా అధికారులను అడ్డుకుని సమావేశాన్ని నిర్వహిస్తే పెట్రోల్ పోసుకుని ఆత్మాహుతికి పాల్పడతామని హెచ్చరించారు. అధికారులతో వాగ్వివాదానికి దిగి పాఠశాలలో నుంచి బయటకు పంపి పాఠశాల ఎదుట ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న తుగ్గలి ఎస్ఐ కేశవ్‌యాదవ్ తన సిబ్బందితో వచ్చి సమస్యలు ఏవైన ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అయితే గ్రామానికి రహదారి వేసేంత వరకు ఎలాంటి సమావేశాలు వద్దని, తమ ప్రధాన సమస్య రహదారి నిర్మాణమేనని, మరమ్మతులు చేపట్టేంత వరకు ఎలాంటి సమావేశాలు వద్దని చెప్పారు. ఇదిలా ఉండగా సాయంత్రం సర్పంచ్ బర్మావీరేష్ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ మధుభూషణ్‌రావు, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఏపీవో మాధవశంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాబుజాన్ పాల్గొన్నారు.

దేవనకొండలో..

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఆలూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి తిప్పేనాయక్, మండల నోడల్ అధికారి పార్వతిదేవి తెలిపారు. అలారుదిన్నెలో సర్పంచ్ మహేశ్వరమ్మ అధ్యక్షతన ఎంపీడీవో టీం, వెలమకూరులో సర్పంచ్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన తహసీల్దార్ టీం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు వినిపించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాలగణేషయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్‌బాషా, ఎంఈవో యోగానంద, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు మహబూబ్‌బాషా, విష్ణువర్ధన్‌రెడ్డి, ఏపీవో కృష్ణమోహన్, ఏపీఎం వందన, ఆర్ఐ హాజీమాలాంగ్‌బాబా ఆయా శాఖల అధకారులు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యస్వామికి పూజలు

మద్దికెర, జనవరి 2: మద్దికెర గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. మంగళవారం దేవాలయంలో మూలవిరాట్ సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు విజయప్రసాద్, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేవర

తుగ్గలి, జనవరి 2: మండలంలోని రాంపురం పెద్దమ్మతల్లి, జొన్నగిరి నెల్లూరమ్మ, అంకాలమ్మ, సుంకులమ్మ దేవతల దేవర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయాన్నే భక్తులు బోనాలను, గండా దీపాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

మద్దికెరలో..

గ్రామీణ ప్రాంతాల్లో గ్రామశాంతి కోసమే దేవర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు అన్నారు. ఊొమ్మనపల్లి గ్రామంలోని సుంకులమ్మ దేవర ఉత్సవాల్లో శ్యాంబాబు పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తల సమక్షంలో కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ అశోక్‌కుమార్, జడ్పీటీసీ పురుషోత్తం చౌదరి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు ఎం.అగ్రహారంలో..

మండలంలోని ఎం.అగ్రహారం గ్రామంలో జరిగే సుంకులమ్మవ్వ దేవర ఉత్సవాలకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంబాబు వస్తున్నారని పత్తికొండ మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మన్ పెద్దఈరన్న తెలిపారు.

నూతన సంవత్సర వేడుకలు

పత్తికొండటౌన్, జనవరి 2: 2018 నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని మంగళవారం బార్‌అసోసియేషన్ కార్యాలయంలో కేక్‌కట్‌చేసి న్యాయవాదులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మహమ్మద్‌అబ్దుల్‌జలీల్ హాజరయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాచాని సోమప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి నారాయణస్వామి, న్యాయవాదులు మైరాముడు, మహేష్, సురేష్, దామోదరాచారి తదితరులు పాల్గొన్నారు.

'జయప్రదం చేయండి'

పత్తికొండటౌన్, జనవరి 2: ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఆలూరు పట్టణంలో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి దస్తగిరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఈశ్వరరెడ్డి భవనంలో మహాసభల పోస్టర్లను విడుదల చేశారు.ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే జిల్లా మహాసభల్లో రైతాంగ, కార్మిక, వ్యవసాయ కూలీల, విద్యార్థి, యువజనలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, రంగారెడ్డి, సీఐటీయూ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, మహబూబ్‌బాషా, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బర్దన్‌కు ఘన నివాళి



చిత్ర పటం వద్ద నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు

పత్తికొండటౌన్, జనవరి 2: సీపీఐ అగ్రనాయకుడు, దివంగతనేత కామ్రేడ్ ఏబీ బర్దన్ వర్ధంతిని మంగళవారం పత్తికొండలో ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. రెండో వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక సీఆర్ భవన్‌లో బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బర్దన్ సేవలను మరువలేనివని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నబిరసూల్, గురుదాసు, కారన్న, సురేంద్ర, రాజాసాహెబ్, సుధాకర్, వీరన్న, వెంకటరామిరెడ్డి, నెట్టికంఠయ్య, కారుమంచి, మాదన్న, సీపీఎం నాయకులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

'హామీలు నెరవేర్చడంలో విఫలం'



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు

దేవనకొండ, జనవరి 2: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో టీడీపీ విఫలమైందని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు మద్దిలేటిశెట్టి, మండల కార్యదర్శి నర్సారావు ఆరోపించారు. సీపీఐ కార్యాలయంలో వారు విలేఖర్లతో మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేసి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి కార్పొరేట్ శక్తులు, ధనవంతుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయని ఆరోపించారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య విద్వేషాలను పెంచి ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. 2014, 2015లో కర్నూలుకు వచ్చిన ముఖ్యమంత్రి ఇచ్చిన 26అంశాలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీలో రైతుల రుణమాఫీ, డ్వాక్రా రుణాలను పూర్తిగా కుదించి మొక్కుబడిగా మార్చేసేందన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం వేదావతిపై గూళ్యం వద్ద ప్రాజెక్టును నిర్మించి లక్ష ఎకరాలకు సాగునీరు, 382 గ్రామాలకు తాగునీటి అందిస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటి వరకు ఆ ఊసే కనిపించడం లేదన్నారు. ఈనెల 4వతేదీన ఆస్పరిలో జరిగే నియోజకవర్గ మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో పాటు రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజినేయులు, వ్య.కా.సం రాష్ట్ర నాయకుడు బీమలింగప్ప హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు శేఖర్, రమేష్, జనార్దన్, సుల్తాన్, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు

'బస్సులు పునరుద్ధరించాలి'

ఎమ్మిగనూరు టౌన్‌జనవరి,2: ఎమ్మిగనూరు డిపోలో రద్దు చేసిన 23 బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమలింగప్ప డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం గత 14 రోజులుగా దీక్షలు చేస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులకు ఆయన మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు సర్వీసులను రద్దు చేసిన కర్నూలు సీటీ ఎంను సస్పెండ్ చేయాలన్నారు. జిల్లా తాలుక నాయకులు భాగ్యలక్ష్మి, బీఎన్ రాముడు పాల్గొన్నారు.

సంక్షిప్తం

'అర్హులకు చంద్రన్న కిట్లు ఇవ్వాలి'

మంత్రాలయం జనవరి,1 : అర్హులందరికీ చంద్రన్న సంక్రాంతి కిట్లను అందజేయాలని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని చిలకలడోణ గ్రామంలో ఆమె చంద్రన్న కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చౌక దుకాణాల డీలర్లు ప్రతి ఒక్కరు కిట్లను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, ఏఎస్‌వో రామాంజినేయులు, సీఎస్‌డీటీ రామన్నబాబు, హనుమంతు పాల్గొన్నారు

బాధితులకు సాయం


నగదు అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి

మంత్రాలయం, జనవరి 2 : మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో మూడు రోజల క్రితం ప్రమాదవశాత్తు గుడిసె కాలిపోయి సర్వం కోల్పోయిన నరసింహులు కుటుంబానికి టీడీపీ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అర్థిక సాయం అందించారు. రూ. 10 వేలు నగదుతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు.

'సోదర భావంతో మెలగాలి'


ఎస్ఐను సత్కరిస్తున్న గ్రామస్తులు

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 2 : కక్షలు కార్పణ్యాలు వీడి సోదరభావంతో మెలుగుతూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎస్ఐ సుబ్రహ్మణ్యంరెడ్డి కోరారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కాత్రికి గ్రామస్థులు ఆయన్ను పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు. సర్పంచ్ చంద్ర, ఎంపీటీసీ మారెన్న, గ్రామ పెద్ద ఈరన్నగౌడ్ పాల్గొన్నారు.

డీలర్‌పై చర్యలు తీసుకోండి

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 2 : కౌతాళంలోని 3వ రేషన్‌షాపు డీలర్ అక్రమాలపై రెవిన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు మండల తహశీల్దార్ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. బియ్యం తూకం తక్కువ వేస్తున్నారని, సక్రమంగా రేషన్‌ను పంపిణీ చేయడం లేదని పలువురు తహశీల్దార్‌కు విన్నవించారు. ఈ ఫిర్యాదుపై విచారణ చేసి డీలర్‌పై తగిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ప్రజలకు హామీ ఇచ్చారు.

పథకాలు అందించాల్సిందే

లేకపోతే ఉద్యోగాలు పోతాయ్ : ఎమ్మెల్యే

నందవరం జనవరి, 2: సంక్షేమ పథకాలు ప్రజలకు అందించకపోతే ఉద్యోగాలు పోతాయని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఐదో విడత జన్మభూమిలో భాగంగా టి. సోమలగూడూరు, పోనకలదిన్నె గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. రేషన్ సక్రమంగా వేయకపోయినా, సంక్షేమ పథకాలు అందించకపోయినా ఎవర్నీ ఉపేక్షించనని పేర్కొన్నారు. ఆహర భద్రత కింద సోమలగూడూరులో 1603 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. పేద వారిని మోసం చేసి రాజకీయం చేస్తే సహించేది లేదన్నారు. పోనకలదిన్నె గ్రామంలో 2014కు ముందు కరెంట్ వచ్చేది కాదని అన్నారు. సంక్షేమ పథకాలు, సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఈరన్న, ఎంపీడీవో వేణుగోపాల్‌నాయుడు, జెడ్పీ వైస్‌చైర్మన్ పుష్పావతి, ఎంపీపీ నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ రఘుమూర్తి స్వామి తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్లలో : గ్రామాల అభివృద్ధే జన్మభూమి లక్ష్యంగా పనిచేస్తోందని ఎంపీడీవో నాగరాజు, తహశీల్దార్ బాలగణేష్‌లు అన్నారు. మంగళవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కున్నూరు, లింగందిన్నె గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికారిక మిత్రను ఏర్పాటు చేస్తున్నామని, ఆ గృహాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వారు సాధికార మిత్ర దృష్టికి తీసుకోస్తే పరిష్కరించేందుకు ఉన్నతాధికారులు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ మల్లయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మునెయ్య, ఎపీవో మల్లికార్జున, ఎపీఎం శివయ్య, ఏవో సరిత, ఇతర పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


ఫించన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే

మద్యం స్వాధీనం

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 2: మండలంలోని బదినేహల్ గ్రామంలో మంగళవారం బెల్టుషాపులపై పోలీసులు దాడులు నిర్వహించారు. కటికె బాషా అనే వ్యక్తి మద్యం అమ్ముతుండగా అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుబ్రహ్మణ్యం రెడ్డి విలేఖర్లకు తెలిపారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించినా, మట్కా, పేకాట ఆడినా చర్యలు తీసుకుంటామన్నారు.

చంద్రన్న బీమా పంపిణీ


ఆర్థిక సహాయం అందిస్తున్న ఉలిగయ్య

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 2 : చంద్రన్న బీమా పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య కోరారు. మంగళవారం మండల పరిధిలోని నదిచాగి గ్రామంలో ఇటీవలనే లాలమ్మ అనే మహిళ మృతిచెందగా, కుమారుడు రమేష్‌కు తక్షణ సాయంగా రూ. 5 వేల నగదును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఉలిగయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో చంద్రన్న బీమా కింద వంద మందికి పైగా బీమా మొత్తాన్ని చెల్లించామన్నారు. ఎంపీటీసీ లక్ష్మి, ఎంపీడీవో బంగారమ్మ, సర్పంచ్ మారెన్న పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

పెద్దకడుబూరు, జనవరి 2: మండలంలోని హనుమాపురం గ్రామంలోని చౌడేశ్వరి దేవి రథోత్సవాన్ని భక్తులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి పుష్పార్చన, కుంకుమార్చన, జలాభిషేకం, ఆకుపూజ, మహా మంగళహరతి వంటి పూజలు నిర్వహించారు. దర్శనానికి చుట్టుపక్కల గ్రామాల భక్తులు హాజరయ్యారు. సాయంత్రం గ్రామ పెద్దలు పూర్ణకుంభంతో వచ్చి రథం ముందు నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని రథంలో ఉంచి ఊరేగించారు. ఎస్ఐ శివాంజిల్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. టీడీపీ జిల్లా కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస రెడ్డి, వైసీపీ నాయకుడు ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు


పూజలందుకున్న చౌడేశ్వరి దేవి

'టీడీపీతోనే సంక్షేమం'

ఎమ్మిగనూరు టౌన్‌జనవరి,2: తెలుగు దేశం పార్టీతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ సాయసరస్వతి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 1,2,3,4వ వార్డుల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ 50 ఏళ్లు నిండిన చేనేత కుటుంబాలకు ఫించన్ అందిస్తున్న ఘనత టీడీపీదేనన్నారు. అందరికి పక్కా గృహాలు నిర్మిస్తామన్నారు. కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, వైస్ చైర్మన్ వైపీఎం కొండయ్య చౌదరి, కౌన్సిలర్ కామార్తి నాగేశప్ప పాల్గొన్నారు.

పథకాలు వినియోగించుకోండి


మాట్లడుతున్న అధికారి సుదాకర్ రెడ్డి

మంత్రాలయం జనవరి 2 : రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ అబివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని కాచాపురం, నారాయణపురం, కగ్గలు గ్రామాల్లో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. చంద్రన్న బీమా బాధిత కుటుంబాలకు ఆడుకుంటుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చౌక దుకాణలకు బదులుగా చంద్రన్న మాల్స్‌లను ఏర్పాటు చేసి తక్కువ ధరలకే నిత్యావసర వస్తువులను అందిస్తుందన్నారు. అరోగ్య బీమాతో లక్షలు విలువ చేసే వైద్యం పొందవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి బాలునాయక్, ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, తహశీల్దార్ పద్మనాభరావు, ఎంఈవో ఈరన్న, ఏవో శివశంకర్ పాల్గొన్నారు.

నేడు బసాపురం, రాంపురంలో జన్మభూమి

మండలంలోని 52 బసాపురం, రాంపురం గ్రామంలో బుధవారం ఐదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కాబట్టి ఆయా గ్రామాల ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసికెళ్లి పరిష్కరించుకోవాలన్నారు.

ఘనంగా బర్దన్‌కు నివాళి

ఎమ్మిగనూరు రూరల్, జనవరి 2: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ నాయకుడు ఏబీ బర్దన్ రెండో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి భాగ్యలక్ష్మి, మండల కార్యదర్శి సత్యన్నలతో పాటు సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏబీ బర్దన్ పార్టీలో ఉండి బడుగు, బలహీన వర్గాల కోసం పోరాటాలు చేశారని కొనియాడారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగన్న, మద్దిలేటినాయుడు, పంపన్న గౌడు, దాదావలి, భాస్కర్‌యాదవ్, రాముడు, బాలరాజు పాల్గొన్నారు.

జలసిరి రైతులకు వరం

నందవరం జనవరి,2: జలసిరి పథకం రైతులకు వరం లాంటిదని టీడీపీ నాయకులు, పూలచింత బండెగురు మఠం ఉపపీఠాధిపతి బండెగురు స్వామి పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో 20 మంది రైతులకు 20 జలసిరి బోర్లు మంజూరయ్యాయి. వీటిని ఆ గ్రామంలో వేసేందుకు అధికారులు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి సహకారంతో గ్రామంలో 20 మంది రైతులకు ఉచితంగా 20 జలసిరి బోర్లు మంజూరైయ్యాయని అన్నారు. చైర్మన్ బంగారి పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

కోసిగి రూరల్ జనవరి,2: క్రీడలతోనే మానసిక ఉల్లాసం వస్తుందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోసిగి సర్పంచ్ ముత్తురెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ అయ్యన్న, ఈవో రామాంజినేయులు పాల్గొన్నారు.

వేముగోడులో ఎంవీఎస్ స్కీమ్

గోనెగండ్ల జనవరి,2: గోనెగండ్ల మండలంలో పది గ్రామాలల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎంవీఎస్ స్కీమ్ కింద రూ. 13.50 కోట్ల నిధుల విడుదలయ్యాయని సాగునీటి సంఘం అధ్యక్షుడు రవిప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ ఉరుకుందురెడ్డి తెలిపారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఆ స్కీమ్‌లో వేముగోడు గ్రామాన్ని కూడా చేర్చాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి దృష్టికి పత్రికముఖంగా కోరారని గుర్తు చేశారు. ఈ గ్రామంలో వేసవికాలం వచ్చిందంటే తాగునీటి సమస్య తీవ్రంగా ఉంటుందని, గ్రామ శివారుల్లో ఉన్న హంద్రిలో రింగు బోర్లు అడుగంటిపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడుతుందన్నారు. కావున పది గ్రామాలకు ఏర్పాటు చేసే స్కీమ్‌లో వేముగోడు గ్రామాన్ని కూడా చేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాపిరెడ్డి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు

'బస్సులు పునరుద్ధరించాలి'

ఎమ్మిగనూరు టౌన్‌జనవరి,2: ఎమ్మిగనూరు డిపోలో రద్దు చేసిన 23 బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమలింగప్ప డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం గత 14 రోజులుగా దీక్షలు చేస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులకు ఆయన మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు సర్వీసులను రద్దు చేసిన కర్నూలు సీటీఎం ను సస్పెండ్ చేయాలన్నారు. జిల్లా తాలుక నాయకులు భాగ్యలక్ష్మి, బీవీన్ రాముడు పాల్గొన్నారు.

పథకాలు అందించాల్సిందే

లేకపోతే ఉద్యోగాలు పోతాయ్ : ఎమ్మెల్యే

నందవరం జనవరి, 2: సంక్షేమ పథకాలు ప్రజలకు అందించకపోతే ఉద్యోగాలు పోతాయని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఐదో విడత జన్మభూమిలో భాగంగా టి. సోమలగూడూరు, పోనకలదిన్నె గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. రేషన్ సక్రమంగా వేయకపోయినా, సంక్షేమ పథకాలు అందించకపోయినా ఎవర్నీ ఉపేక్షించనని పేర్కొన్నారు. ఆహార భద్రత కింద సోమలగూడూరులో 1603 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. పేద వారిని మోసం చేసి రాజకీయం చేస్తే సహించేది లేదన్నారు. పోనకలదిన్నె గ్రామంలో 2014కు ముందు కరెంట్ వచ్చేది కాదని అన్నారు. సంక్షేమ పథకాలు, సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఈరన్న, ఎంపీడీవో వేణుగోపాల్‌నాయుడు, జెడ్పీ వైస్‌చైర్మన్ పుష్పావతి, ఎంపీపీ నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ రఘుమూర్తి స్వామి తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్లలో : గ్రామాల అభివృద్ధే జన్మభూమి లక్ష్యంగా పనిచేస్తోందని ఎంపీడీవో నాగరాజు, తహశీల్దార్ బాలగణేషలు అన్నారు. మంగళవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కున్నూరు, లింగందిన్నె గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికారిక మిత్రను ఏర్పాటు చేస్తున్నామని, ఆ గృహాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వారు సాధికార మిత్ర దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు ఉన్నతాధికారులు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ మల్లయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మునెయ్య, ఏపీవో మల్లికార్జున, ఏపీఎం శివయ్య, ఏవో సరిత, ఇతర పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


పింఛన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే

మద్యం స్వాధీనం

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 2: మండలంలోని బదినెహాల్ గ్రామంలో మంగళవారం బెల్టుషాపులపై పోలీసులు దాడులు నిర్వహించారు. కటికె బాషా అనే వ్యక్తి మద్యం అమ్ముతుండగా అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సుబ్రహ్మణ్యంరెడ్డి విలేకర్లకు తెలిపారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించినా, మట్కా, పేకాట ఆడినా చర్యలు తీసుకుంటామన్నారు.

చంద్రన్న బీమా పంపిణీ


ఆర్థిక సహాయం అందిస్తున్న ఉలిగయ్య

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 2 : చంద్రన్న బీమా పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య కోరారు. మంగళవారం మండల పరిధిలోని నదిచాగి గ్రామంలో ఇటీవలనే లాలమ్మ అనే మహిళ మృతిచెందగా, కుమారుడు రమేష్‌కు తక్షణ సాయంగా రూ. 5 వేల నగదును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఉలిగయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో చంద్రన్న బీమా కింద వంద మందికి పైగా బీమా మొత్తాన్ని చెల్లించామన్నారు. ఎంపీటీసీ లక్ష్మి, ఎంపీడీవో బంగారమ్మ, సర్పంచ్ మారెన్న పాల్గొన్నారు.

సంక్షిప్తం

'అర్హులకు చంద్రన్న కిట్లు ఇవ్వాలి'

మంత్రాలయం జనవరి,1 : అర్హులందరికీ చంద్రన్న సంక్రాంతి కిట్లను అందజేయాలని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని చిలకలడోణ గ్రామంలో ఆమె చంద్రన్న కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చౌక దుకాణాల డీలర్లు ప్రతి ఒక్కరు కిట్లను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, ఏఎస్‌వో రామాంజినేయులు, సీఎస్‌డీటీ రామన్నబాబు, హనుమంతు పాల్గొన్నారు

బాధితులకు సాయం


నగదు అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి

మంత్రాలయం, జనవరి 2 : మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు గుడిసె కాలిపోయి సర్వం కోల్పోయిన నరసింహులు కుటుంబానికి టీడీపీ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సాయం అందించారు. రూ. 10 వేలు నగదుతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు.

'సోదర భావంతో మెలగాలి'


ఎస్‌ఐను సత్కరిస్తున్న గ్రామస్తులు

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 2 : కక్షలు కార్పణ్యాలు వీడి సోదరభావంతో మెలుగుతూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎస్‌ఐ సుబ్రహ్మణ్యంరెడ్డి కోరారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కాత్రికి గ్రామస్తులు ఆయన్ను పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు. సర్పంచ్ చంద్ర, ఎంపీటీసీ మారెన్న, గ్రామ పెద్ద ఈరన్నగౌడ్ పాల్గొన్నారు.

డీలర్‌పై చర్యలు తీసుకోండి

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 2 : కౌతాళంలోని 3వ రేషన్‌షాపు డీలర్ అక్రమాలపై రెవిన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు మండల తహశీల్దార్ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. బియ్యం తూకం తక్కువ వేస్తున్నారని, సక్రమంగా రేషన్‌ను పంపిణీ చేయడం లేదని పలువురు తహశీల్దార్‌కు విన్నవించారు. ఈ ఫిర్యాదుపై విచారణ చేసి డీలర్‌పై తగిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ప్రజలకు హామీ ఇచ్చారు.

వైభవంగా రథోత్సవం

పెద్దకడుబూరు, జనవరి 2: మండలంలోని హనుమాపురం గ్రామంలోని చౌడేశ్వరి దేవి రథోత్సవాన్ని భక్తులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి పుష్పార్చన, కుంకుమార్చన, జలాభిషేకం, ఆకుపూజ, మహా మంగళహారతి వంటి పూజలు నిర్వహించారు. దర్శనానికి చుట్టుపక్కల గ్రామాల భక్తులు హాజరయ్యారు. సాయంత్రం గ్రామ పెద్దలు పూర్ణకుంభంతో వచ్చి రథం ముందు నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని రథంలో ఉంచి ఊరేగించారు. ఎస్‌ఐ శివాంజల్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. టీడీపీ జిల్లా కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకుడు ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు


పూజలందుకున్న చౌడేశ్వరి దేవి

'టీడీపీతోనే సంక్షేమం'

ఎమ్మిగనూరు టౌన్‌జనవరి,2: తెలుగుదేశం పార్టీతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ సాయసరస్వతి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 1,2,3,4వ వార్డుల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ 50 ఏళ్లు నిండిన చేనేత కుటుంబాలకు పింఛన్ అందిస్తున్న ఘనత టీడీపీదేనన్నారు. అందరికి పక్కా గృహాలు నిర్మిస్తామన్నారు. కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, వైస్ చైర్మన్ వైపీఎం కొండయ్య చౌదరి, కౌన్సిలర్ కామర్తి నాగేశప్ప పాల్గొన్నారు.

పథకాలు వినియోగించుకోండి

మంత్రాలయం జనవరి 2 : రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని కాచాపురం, నారాయణపురం, కగ్గలు గ్రామాల్లో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. చంద్రన్న బీమా బాధిత కుటుంబాలకు ఆదుకుంటుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చౌక దుకాణాలకు బదులుగా చంద్రన్న మాల్స్‌లను ఏర్పాటు చేసి తక్కువ ధరలకే నిత్యావసర వస్తువులను అందిస్తుందన్నారు. ఆరోగ్య బీమాతో లక్షలు విలువ చేసే వైద్యం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి బాలునాయక్, ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, తహశీల్దార్ పద్మనాభరావు, ఎంఈవో ఈరన్న, ఏవో శివశంకర్ పాల్గొన్నారు.


మాట్లడుతున్న అధికారి సుధాకర్ రెడ్డి

నేడు బసాపురం, రాంపురంలో జన్మభూమి

మండలంలోని 52 బసాపురం, రాంపురం గ్రామంలో బుధవారం ఐదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కాబట్టి ఆయా గ్రామాల ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసికెళ్లి పరిష్కరించుకోవాలన్నారు.

జలసిరి రైతులకు వరం

నందవరం జనవరి,2: జలసిరి పథకం రైతులకు వరం లాంటిదని టీడీపీ నాయకులు, పూలచింత బండెగురు మఠం ఉపపీఠాధిపతి బండెగురు స్వామి పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో 20 మంది రైతులకు 20 జలసిరి బోర్లు మంజూరయ్యాయి. వీటిని ఆ గ్రామంలో వేసేందుకు అధికారులు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి సహకారంతో గ్రామంలో 20 మంది రైతులకు ఉచితంగా 20 జలసిరి బోర్లు మంజూరయ్యాయని అన్నారు. చైర్మన్ బంగారి పాల్గొన్నారు.

ఘనంగా బర్ధన్‌కు నివాళి

ఎమ్మిగనూరు రూరల్, జనవరి 2: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ నాయకుడు ఏబీ బర్దన్ రెండో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి భాగ్యలక్ష్మి, మండల కార్యదర్శి సత్యన్నలతో పాటు సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏబీ బర్ధన్ పార్టీలో ఉండి బడుగు, బలహీన వర్గాల కోసం పోరాటాలు చేశారని కొనియాడారు. ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగన్న, మద్దిలేటినాయుడు, పంపన్నగౌడు, దాదావలి, భాస్కర్‌యాదవ్, రాముడు, బాలరాజు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

కోసిగి రూరల్ జనవరి,2: క్రీడలతోనే మానసిక ఉల్లాసం వస్తుందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోసిగి సర్పంచ్ ముత్యరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ అయ్యన్న, ఈవో రామాంజినేయులు పాల్గొన్నారు.

వేముగోడులో ఎంవీఎస్ స్కీమ్

గోనెగండ్ల జనవరి,2: గోనెగండ్ల మండలంలో పది గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎంవీఎస్ స్కీమ్ కింద రూ. 13.50 కోట్ల నిధుల విడుదలయ్యాయని సాగునీటి సంఘం అధ్యక్షుడు రవిప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీ ఉరుకుందురెడ్డి తెలిపారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఆ స్కీమ్‌లో వేముగోడు గ్రామాన్ని కూడా చేర్చాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి దృష్టికి పత్రికాముఖంగా కోరారని గుర్తు చేశారు. ఈ గ్రామంలో వేసవికాలం వచ్చిందంటే తాగునీటి సమస్య తీవ్రంగా ఉంటుందని, గ్రామ శివారుల్లో ఉన్న హంద్రిలో రింగు బోర్లు అడుగంటిపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడుతుందన్నారు. కావున పది గ్రామాలకు ఏర్పాటు చేసే స్కీమ్‌లో వేముగోడు గ్రామాన్ని కూడా చేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాపిరెడ్డి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదోని టౌన్

మహిళలకు ఆటల పోటీలు

ఆలూరు, జనవరి 2: మండలంలోని మొళగవల్లి కొట్టాల గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా సీఎస్ఐ చర్చి ఆవరణలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. మంగళవారం ఈ ఆటలపోటీల్లో పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిలర్ రాష్ట్ర అధ్యక్షుడు కోటమనిగే ఆనంద్, పాస్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.


ఆటల పోటీల్లో పాల్గొన్న మహిళలు

సంక్షిప్తం

'ఎస్సీ జాబితాలో చేర్చాలి'

ఆదోని, జనవరి 2: కురువలను ఎస్సీ జాబితాలో చేర్చాలని కురువ సంఘం నాయకులు దేవేంద్రప్ప, వీరేష్, గోవిందు, నాగరాజు, మరో 100మంది దిబ్బనకల్లులో నిర్వహించిన జన్మభూమిలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దేవేంద్రప్ప మాట్లాడుతూ మాదాసి, మాదారి కురువలను ఎస్సీ జాబితాలో చేరుస్తామని వస్తున్నా మీకోసం పాదయాత్రలో సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో అయ్యాలి, వెంకటేష్, వంశికృష్ణ, రాణి, ఈరన్న, పద్మ, సింహాద్రి పాల్గొన్నారు.

ఏఎస్ఐకి సన్మానం

ఆదోని టౌన్, జనవరి 2: పట్టణంలోని 1వ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పని చేసి పదవీ విరమణ పొందిన చిదంబరంను బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్ మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలు నెలకొల్పడంలో తన సేవలు అందించిన చిదంబరంను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యూసీ మునిస్వామి, యువరాజ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'రైతును ఆదుకోవాలి'


జొన్న పంటను పరిశీలిస్తున్న రామాంజనేయులు

ఆలూరు, జనవరి 2: జొన్న పంటకు నిప్పంటించిన వారిని శిక్షించి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని సిద్ధేశ్వర కాలనీకి చెందిన రైతు వన్నూర్‌స్వామి మూడెకరాల్లో రూ.లక్ష పెట్టుబడి పెట్టి జొన్న పంట సాగు చేశారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడం వల్ల పంట మొత్తం బూడిదైపోయిందన్నారు. ప్రభుత్వమే విచారణ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సీపీఐ నాయకుడు గిడ్డయ్య, మండల కార్యదర్శి భూపేష్, ఏఐటీయూసీ నాయకులు బాషా, సీనియర్ నాయకుడు భూపేష్ పాల్గొన్నారు.

'పోలీస్ సేవలు అభినందనీయం'

ఆలూరు, జనవరి 2: నూతన సంవత్సర వేడుకల్లో ఈసారి ప్రమాదాల నివారణకు పోలీసులు చేసిన సేవలు అభినందనీయమని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఖలందర్ కొనియాడారు. మంగళవారం సీఐ అబ్దుల్‌గౌస్, ఎస్ఐ ధనుంజయ్‌ను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ప్రమాదాలు జరగకుండా రోడ్లపై గస్తీ ఏర్పాటు చేసి ముందస్తుగా చైతన్యం చేశారన్నారు. దీంతో పండుగలు ప్రశాంతంగా జరుపుకునేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు అరికెర లక్ష్మి పాల్గొన్నారు.

జన్మభూమితోనే సమస్యలు పరిష్కారం

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందిస్తాం

జన్మభూమి-మాఊరులో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు


దిబ్బనకల్లు జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, అధికారులు

ఆదోని: డివిజన్‌లోని అన్ని గ్రామాల్లో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం ఇప్పటి వరకు చేపట్టిన పథకాల గురించి వివరించారు. అర్హులై ఉండి రేషన్ కార్డు, పింఛన్ రాని వారికి మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆదోని మండలంలో..

మండలంలోని దిబ్బనకల్లు, సలకలకొండ, బసరకోడు, విరుపాపురం గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. దిబ్బనకల్లులో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, డ్వామా పీడీ పుల్లారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు, మండల అధ్యక్షుడు దేవేంద్రప్ప, రామస్వామి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. వారందరూ ముందుగా ప్రభుత్వ పథకాలపై ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మీనాక్షినాయుడు మాట్లాడుతూ దిబ్బనకల్లులో 23 ఎకరాల్లో రూ.12 కోట్లతో ఎస్ఎస్ ట్యాంక్ ఏర్పాటు చేసి దిబ్బనకల్లుతో పాటు మండగిరి, సాదాపురం, గోనబావి, హువ్వనూరు, విరుపాపురం గ్రామాలకు నీటిని అందించేందుకు పని చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమస్యలను జన్మభూమిలో పరిష్కరించాలనే ఉద్దేశంతోటే ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనాథ్, సర్పంచ్ పెద్దలక్ష్మి, సీడీపీవో శాంతిదుర్గ, హౌసింగ్ ఏఈ వర్మ, ఐకేపీ ఏపీఎం నల్లన్న, ఏఈలు రామచంద్ర, వెంకటేశ్వరరెడ్డి, ఇరిగేషన్ ఏఈ షఫీ, అధికారులు పాల్గొన్నారు.

ఆదోని టౌన్‌లో..

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ అన్నారు. మంగళవారం పట్టణంలో జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని పట్టణంలో 2,960 కొత్త రేషన్ కార్డులు, 1460 పింఛన్లు మంజూరయ్యాయని, వాటిని త్వరలో పంపిణీ చేస్తామన్నారు. ఫరీద్‌సాబ్ వీధిలో బాలింతలకు కౌన్సిలర్ షనాబాను పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఆర్ఆర్ లేబర్ కాలనీలో కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అభివృద్ధి పనులు చేపట్టకపోవడంపై అధికారులను నిలదీశారు. న్యూగాంధీనగర్‌లో రూ.13లక్షలతో వేసిన డ్రైనేజీ, పైపులైన్ పనులు ప్రారంభానికి నోచుకోకపోవడంపై ప్రశ్నించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ విశ్వనాథ్, డీఈలు రామచంద్ర, సత్యనారాయణ, మెప్మా అధికారి శేకన్న, టీపీవో రంగస్వామి, ఏఎస్‌డబ్ల్యూవో గోవిందప్ప, టీడీపీ నాయకులు నల్లన్న, గడ్డా ఫకృద్దీన్, షఫి, రఫిక్‌అహమ్మద్, ఎంఐఎం నాయకులు అబ్దుల్‌అజీమ్, దిలావర్ పాల్గొన్నారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని నోడల్ అధికారి లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ సతీష్, ఎంపీడీవో దాసరి మేరి, ఏపీడీ లోకేశ్వర్ అన్నారు. మంగళవారం మార్లమడికి, హొన్నూర్ గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. మార్లమడికి, హొన్నూర్ గ్రామాల ప్రజలు ఉపాధి వేతనాలు, పింఛన్లు ఇవ్వాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో మహబూబ్ జాన్, ఏఈలు బాలచంద్ర, నాగరాజు, మాణిక్యరావు, సీనియర్ అసిస్టెంట్ రుద్రగౌడ్, ఏపీఎం ఆంజనేయులు, వెటర్నరీ డా.క్రాంతికుమార్, డీటీ రమేష్, ఆర్ఐ దీప పాల్గొన్నారు.

ఆలూరు రూరల్‌లో..

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే నవ్యాంధ్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్, జన్మభూమి పరిశీలకుడు తుగ్గలి నాగేంద్ర అన్నారు. ఆలూరు మండలం హత్తిబెళగల్ గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుగ్గలి నాగేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన వారికి 48 లక్షల పింఛన్లు ప్రభుత్వం అందిస్తుందన్నారు.. జడ్పీటీసీ రాంభీంనాయుడు, నోడల్ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్, ఎంపీడీవో విజయభాస్కర్, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ ధనుంజయ్, ఏపీవో చక్రవర్తి, ఈవోపీఆర్‌డీ మంజుల, ఏఈ చౌడారెడ్డి, సంతోష్, ఎంపీటీసీ నాగేంద్ర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవిజయమ్మ, టీడీపీ నాయకులు నారాయణరెడ్డి, నర్సప్ప, నారాయణ, ఈరన్న, భాస్కర్, తులసిమూర్తి, షేక్షావలి, వార్డు మెంబర్ కమలాకర్‌నాయుడు, ఆర్టికల్చర్ ఏఈ శ్రీవాణి, ఏపీఎం అశోక్ పాల్గొన్నారు.

హాలహర్విలో..

మండలంలో నిర్వహించిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో గ్రామాల ప్రజలు తమ సమస్యలను అధికారులకు వివరించారు. మంగళవారం నిట్రవట్టి, విరుపాపురం గ్రామాల్లో నోడల్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి సమక్షంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పేదలకు అందించడమే జన్మభూమి ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అక్బర్‌బాషా, తహసీల్దార్ హుసేన్‌సాబ్, ఈవోఆర్‌డీ రవికిశోర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌభాగ్యలక్ష్మి, ఏవో షేక్షావలి, ఈవో రమాదేవి, వెలుగు ఏపీఎం దాసన్న, ఏపీవో రాజునాయక్, సర్పంచ్‌లు బసప్ప, బసవ, పాల్గొన్నారు.

ఆస్పరిలో..

జన్మభూమి-మాఊరుతో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఎంపీపీ ఎం.రత్నమ్మ, ప్రత్యేకాధికారి చెంగల్‌రాయుడు, ఎంపీడీవో సలీమ్‌బాషా అన్నారు. మంగళవారం తంగరడోన, తొగలగల్, తుర్వగల్, దొడగొండ గ్రామాలలో సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, కృష్ణ అధ్యక్షతన జరిగిన జన్మభూమిలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కృష్ణాయాదవ్, ఈవోఆర్‌డీ వీరరాజు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఏఈ లు ఖాదర్‌బాషా, విజయ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి, ఏవో మునెమ్మ, ఎంఈవో లక్ష్మణరావు, ఏఈవో జయరాముడు, విద్యా కమిటీ చైర్మన్ శివప్ప, టీడీపీ నాయకులు కృష్ణమూర్తియాదవ్ మల్లేషప్ప, మునిస్వామి, అనీఫ్, నర్సప్ప పాల్గొన్నారు.

చిప్పగిరిలో..

పేదలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి బాటలో తీర్చిదిద్దడమే టీడీపీ ధ్యేయమని జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు మీనాక్షినాయుడు, ఎంపీపీ పద్మావతి, సొసైటీ అధ్యక్షుడు నిరంజన్‌ప్రసాద్, టీడీపీ మండల కన్వీనర్ భీమలింగప్ప, రామదుర్గం తిమ్మయ్య అన్నారు. మంగళవారం రామదుర్గంలో సర్పంచ్ రోహిణి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో స్పెషల్ అధికారి రామచంద్రారెడ్డి, తహసీల్దార్ వలిబాషా, ఎంపీడీవో అల్లాబకాష్, ఎంఈవో నారాయణస్వామి, పీఆర్ఏఈ అన్వర్‌హుసేన్, టీడీపీ కన్వీనర్ భీమలింగప్ప, తిమ్మయ్య, ఎంపీటీసీ నర్సింహులు, తిమ్మప్ప, విశ్వన, ఈవోఆర్డీ భాస్కర్‌రావు, వీఆర్వో మల్లికార్జున, కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.


ఫరీద్‌సాబ్ వీధిలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్


మార్లమడికిలో పాల్గొన్న తహసీల్దార్ సతీష్


హత్తిబెళగల్‌లో మాట్లాడుతున్న నాగేంద్ర


హాలహర్విలో గర్భిణులకు సీమంతం


ఆస్పరిలో మాట్లాడుతున్న చెంగల్‌రాయుడు


రామదుర్గంలో మాట్లాడుతున్న మీనాక్షినాయుడు

'పీఎఫ్ రుణం మంజూరు చేయాలి'

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 2: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు పీఎఫ్ రుణం మంజూరు చేయాలని ఎంటీఎఫ్ పట్టణ నాయకుడు బసవరాజు అన్నారు. మంగళవారం మున్సిపల్ హైస్కూల్‌లో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఉపాధ్యాయులకు వ్యక్తిగత అవసరాల కోసం దాచుకున్న పీఎఫ్ నుంచి రుణం మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. అధికారులు స్పందించి రుణం మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు సురేష్, నాగరాజు, ముజాహిద్దీన్, అనిల్‌కుమార్, చంద్రమౌళి, మహేంద్రరెడ్డి పాల్గొన్నారు.

చెరువుల అభివృద్ధి జరిగేనా?



ముళ్లకంపలతో నిండిపోయిన హత్తిబెళగల్ చెరువు

ఆలూరు రూరల్, జనవరి 2: రైతులకు చెరువులు గుండెకాయ లాంటివి. అయితే ప్రతి ఏటా చెరువు కింద ఉన్న సాగు భూములకు నీరందక ఇబ్బంది పడుతున్నారు. చెరువుల్లో అభివృద్ధి జరగకపోవడంతో నీరు నిల్వ లేకుండా పోతున్నాయి. మండల పరిధిలోని హత్తిబెళగల్ చెరువు 250 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దాదాపు 300 ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి ఉంది. అయితే చెరువులో పూడిక నిండిపోవడంతో ప్రతి ఏటా వర్షపునీరు నిల్వ లేకుండా వృథాగా పోతున్నాయి. దీంతో చెరువు కింద ఉన్న భూములకు సాగునీరు ప్రశ్నార్థకంగా మారుతుంది. అలాగే ముళ్లకంపలు, పిచ్చిమొక్కలు, రబ్బరుమొక్కలు నిండిపోయాయి. చెరువు కట్ట సైతం కోతకు గురైంది. పంట పొలాలకు వెళ్లే పిల్లకాల్వ పూడికతో నిండిపోయింది. కాల్వ చుట్టూ ముళ్లకంపలతో నిండిపోయింది. అధిక వర్షాలు కురిస్తే చెరువుకు భారీ వరదనీరు చేరుతుంది. అయితే పూడికతో నీరు నిల్వ లేకుండా పోతుంది. ఏబీసీ కాల్వ చెరువు సమీపంలో ఉండడంతో హంద్రీ నీవా కాల్వ ద్వారా చెరువుకు నీటిని మళ్లించాలని రైతులు కోరుతున్నారు. హంద్రీ నీవా నీరు వస్తే అగ్రహారం, హత్తిబెళగల్, కురువళ్లి గ్రామాల చెరువులకు నీరందే అవకాశం ఉంది. ఇప్పటికైనా చెరువులో పూడికతీత పనులు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

చెరువును అభివృద్ధి చేయాలి



హత్తిబెళగల్ చెరువు కింద నాలుగు ఎకరాల భూమి ఉంది. ప్రతి ఏటా పంటలకు నీరందడం లేదు. చెరువులో మట్టి పూడుకుపోవడంతో నీరు నిల్వ లేకపోతోంది. ముళ్లకంపలు, రబ్బరుచెట్లతో నిండిపోయాయి. అధికారులు స్పందించి చెరువును అభివృద్ధి చేయాలి.

- చిన్నహనుమంతు, రైతు, అగ్రహారం

పూడికతో నిండిన హత్తిబెళగల్ చెరువు

బీడుగా మారిన ఆయకట్టు

హంద్రీ నీవా నీటితో చెరువును నింపాలి



హత్తిబెళగల్ చెరువుకు హంద్రీ నీవా కాల్వ ద్వారా నీటిని నింపితే చెరువు కింద ఉన్న పంటలకు ఉపయోగపడుతుంది. ఏబీసీ కాల్వ పక్కనే ఉండడం ద్వారా చెరువుకు నీందిస్తే దాదాపు 500 ఎకరాలకు సాగు చేసుకోవచ్చు. పిల్వకాల్వ అధ్వాన స్థితికి మారింది. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపాలి.

- అంజినయ్య, రైతు, అగ్రహారం

'చంద్రబాబుతోనే పేదలకు న్యాయం'



మాట్లాడుతున్న తుగ్గలి నాగేంద్ర

ఆలూరు, జనవరి 2: బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా చంద్రబాబు పాలన సాగుతుందని రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పార్టీలకు అతీతంగా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికి పింఛన్లు, రేషన్ కార్డులు, ఎన్టీఆర్ గృహాలు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో టీడీపీ జెండాను ఎగురవేసి చంద్రబాబుకు కానుకగా ఇస్తామన్నారు. సమావేశంలో జడ్పీటీసీ రాంభీంనాయుడు, టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నారాయణరెడ్డి, వైస్ సర్పంచ్ శివప్రసాద్‌శెట్టి, ఎంపీటీసీ భాస్కర్, నాయకులు నర్సప్ప, రామాంజనేయులు, కొమ్ముురామాంజనేయులు, శేఖర్, ఈరప్ప, వెంకటేష్, కేశన్న, ముద్దురంగయ్య పాల్గొన్నారు.

'సీపీఎం మహాసభలను జయప్రదం చేయండి'



మాట్లాడుతున్న రాధాకృష్ణ

ఆలూరు రూరల్, జనవరి 2: ఆలూరులో 10, 11, 12వ తేదీల్లో జరిగే సీపీఎం 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాధాకృష్ణ అన్నారు. మంగళవారం జ్యోతిబసు భవనంలో జిల్లా మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు ముఖ్యమంత్రి అనేక హామీలు ఇచ్చారని, ఇంత వరకు నెరవేర్చలేదని విమర్శించారు. వేదవతి, నగరడోన జలాశయాల నిర్మాణానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మహాసభల సందర్భంగా నియోజకవర్గంలో 4, 5, 6వ తేదీల్లో జీపుజాతా, 7వ తేదీ బైక్ ర్యాలీ, 10వ తేదీ మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నా రు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి హనుమంతు, సీపీఎం నాయకులు నారాయణస్వామి, రామాంజనేయులు, తిమ్మప్ప, ఈశ్వర్‌గౌడ్, ఈరన్న పాల్గొన్నారు.

ఆస్పరిలో..

ఆలూరులో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తాలుకా నాయకుడు హనుమంతు, మండల కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పోస్టర్లను విడుదల చేశారు. కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీలు, రైతుల సమస్యలపై నిరంతరం సీపీఎం పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శేషప్ప, రంగప్ప, ఈరన్న, రామానాయుడు, వీరశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి: మాజీ ఎమ్మెల్యే



డైరీలను ఆవిష్కరిస్తున్న మీనాక్షినాయుడు

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 2: ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీలో తమ దినచర్యను పాటిస్తూ ఓ మిత్రుడుగా అన్నింటిని గుర్తు చేస్తుందని సూచించారు. కార్యక్రమంలో ఏపీటీజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్‌కే చిన్నప్ప, జోన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వెంకటేష్, కేశవయ్య, రంగారెడ్డి, శివకుమార్, మధుసూధన్, రత్న, ఈరలింగప్ప, బసవరాజు, కిశోర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యోగా ఫౌండేషన్‌లో..

మనిషి జీవన విధానం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండడానికి యోగా చక్కటి మార్గమని యోగా మాస్టర్ డా.బి.వేణుగోపాల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్కేడీ కాలనీలో ఓం యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను పారిశ్రామికవేత్త శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ శారద పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ చేతుల మీదుగా యూటీఎఫ్ డైరీని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డైరీలు ఎంతో విలువైన సమాచారాన్ని పొందుపరిచారని, ఉపాధ్యాయులకు ఉపయోగపడే సమాచారం పొందుపరచడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సునీల్‌రాజ్‌కుమార్, మల్లికార్జున, ఫయాజుద్దీన్, రెహమాన్, రామకృష్ణుడు, సిద్దప్ప, నాగేష్, హనుమంతు, అమానుల్లా, రాముడు పాల్గొన్నారు.

సెపక్‌తక్రా పోటీలకు విద్యార్థులు ఎంపిక

ఆలూరు, జనవరి 2: కర్నూలులో 16 నుంచి 20వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలకు ఆలూరు మండలంలోని పెద్ద హోతూరు ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులు మనోజ్, బాలికల విభాగం నుంచి మహేశ్వరి, ఉమా పాల్గొంటారని హెచ్‌ఎం అబ్దుల్‌సలామ్, పీఈటీ చిన్నబాబు మంగళవారం తెలిపారు. 29 రాష్ట్రాలు పాల్గొనే ఈ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని విద్యార్థులను అభినందించారు.

సంక్షిప్తం

జోనల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

హొళగుంద(ఆలూరు రూరల్), జనవరి2: మంత్రాలయంలో జరిగిన డివిజన్ స్థాయి అండర్-17 కబడ్డీ పోటీల్లో హెబ్బటం విద్యార్థినులు ప్రతిభ చాటారు. మొదటి బహుమతి గెలుపొంది షీల్డ్, ప్రశంసాపత్రాలను అందుకున్నారు. మంగళవారం విద్యార్థినులను హెచ్‌ఎం శివన్న, ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగప్రసాద్, మౌలాలి, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సెయింట్‌జోసఫ్ విద్యార్థినులు..

ఆదోని(అగ్రికరల్చర్), జనవరి 2: పట్టణంలోని సెయింట్‌జోసఫ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఆదోని డివిజన్ జోనల్ క్రీడల్లో ప్రతిభ చాటారు. మంగళవారం విద్యార్థినులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సునీత మాట్లాడుతూ మంత్రాలయంలో జరిగిన డివిజన్ బాలికల క్రీడల పోటీల్లో తమ పాఠశాల విద్యార్థినులు హాకీలో డివిజన్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. ఇందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయు డు నర్సన్నను, క్యాప్టెప్ ఇందుమతిని అభినందించారు.

బేస్‌బాల్ పోటీల్లో..

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 2: డివిజన్ స్థాయి బాలికల జోనల్ క్రీడల్లో మండల పరిధిలోని మదిరె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరచినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం విద్యార్థినులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయంలో జరిగిన జోనల్ క్రీడల్లో బేస్‌బాల్‌లో విన్నర్‌గా, త్రోబాల్‌లో రన్నర్స్‌గా గెలుపొందారన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు దివాకర్, అంజినమ్మ, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శేకన్న, రాజశ్రీ, శ్రీకాంత్ పాల్గొన్నారు.



మహిళలకు ఆటల పోటీలు

ఆలూరు, జనవరి 2: మండలంలోని మొళగవల్లి కొట్టాల గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా సీఎస్ఐ చర్చి ఆవరణలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. మంగళవారం ఈ ఆటలపోటీల్లో పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిలర్ రాష్ట్ర అధ్యక్షుడు కోటమనిగే ఆనంద్, పాస్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.



ఆటల పోటీల్లో పాల్గొన్న మహిళలు

సంక్షిప్తం

'ఎస్సీ జాబితాలో చేర్చాలి'

ఆదోని, జనవరి 2: కురువలను ఎస్సీ జాబితాలో చేర్చాలని కురువ సంఘం నాయకులు దేవేంద్రప్ప, వీరేష్, గోవిందు, నాగరాజు, మరో 100మంది దిబ్బనకల్లులో నిర్వహించిన జన్మభూమిలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దేవేంద్రప్ప మాట్లాడుతూ మాదాసి, మాదారి కురువలను ఎస్సీ జాబితాలో చేరుస్తామని వస్తున్నా మీకోసం పాదయాత్రలో సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో అయ్యాలి, వెంకటేష్, వంశికృష్ణ, రాణి, ఈరన్న, పద్మ, సింహాద్రి పాల్గొన్నారు.

ఏఎస్ఐకి సన్మానం

ఆదోని టౌన్, జనవరి 2: పట్టణంలోని 1వ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పని చేసి పదవీ విరమణ పొందిన చిదంబరంను బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్ మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలు నెలకొల్పడంలో తన సేవలు అందించిన చిదంబరంను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యూసీ మునిస్వామి, యువరాజ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'రైతును ఆదుకోవాలి'



జొన్న పంటను పరిశీలిస్తున్న రామాంజనేయులు

ఆలూరు, జనవరి 2: జొన్న పంటకు నిప్పంటించిన వారిని శిక్షించి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని సిద్ధేశ్వర కాలనీకి చెందిన రైతు వన్నూర్‌స్వామి మూడెకరాల్లో రూ.లక్ష పెట్టుబడి పెట్టి జొన్న పంట సాగు చేశారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడం వల్ల పంట మొత్తం బూడిదైపోయిందన్నారు. ప్రభుత్వమే విచారణ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సీపీఐ నాయకుడు గిడ్డయ్య, మండల కార్యదర్శి భూపేష్, ఏఐటీయూసీ నాయకులు బాషా, సీనియర్ నాయకుడు భూపేష్ పాల్గొన్నారు.

'పోలీస్ సేవలు అభినందనీయం'

ఆలూరు, జనవరి 2: నూతన సంవత్సర వేడుకల్లో ఈసారి ప్రమాదాల నివారణకు పోలీసులు చేసిన సేవలు అభినందనీయమని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఖలందర్ కొనియాడారు. మంగళవారం సీఐ అబ్దుల్‌గౌస్, ఎస్ఐ ధనుంజయ్‌ను పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ప్రమాదాలు జరగకుండా రోడ్లపై గస్తీ ఏర్పాటు చేసి ముందస్తుగా చైతన్యం చేశారన్నారు. దీంతో పండుగలు ప్రశాంతంగా జరుపుకునేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు అరికెర లక్ష్మి పాల్గొన్నారు.

జన్మభూమితోనే సమస్యలు పరిష్కారం

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందిస్తాం

జన్మభూమి-మాఊరులో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



దిబ్బనకల్లు జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, అధికారులు

ఆదోని: డివిజన్‌లోని అన్ని గ్రామాల్లో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం ఇప్పటి వరకు చేపట్టిన పథకాల గురించి వివరించారు. అర్హులై ఉండి రేషన్ కార్డు, పింఛన్ రాని వారికి మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆదోని మండలంలో..

మండలంలోని దిబ్బనకల్లు, సలకలకొండ, బసరకోడు, విరుపాపురం గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. దిబ్బనకల్లులో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, డ్వామా పీడీ పుల్లారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు, మండల అధ్యక్షుడు దేవేంద్రప్ప, రామస్వామి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. వారందరూ ముందుగా ప్రభుత్వ పథకాలపై ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మీనాక్షినాయుడు మాట్లాడుతూ దిబ్బనకల్లులో 23 ఎకరాల్లో రూ.12 కోట్లతో ఎస్ఎస్ ట్యాంక్ ఏర్పాటు చేసి దిబ్బనకల్లుతో పాటు మండగిరి, సాదాపురం, గోనబావి, హువ్వనూరు, విరుపాపురం గ్రామాలకు నీటిని అందించేందుకు పని చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమస్యలను జన్మభూమిలో పరిష్కరించాలనే ఉద్దేశంతోటే ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనాథ్, సర్పంచ్ పెద్దలక్ష్మి, సీడీపీవో శాంతిదుర్గ, హౌసింగ్ ఏఈ వర్మ, ఐకేపీ ఏపీఎం నల్లన్న, ఏఈలు రామచంద్ర, వెంకటేశ్వర్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ షఫీ, అధికారులు పాల్గొన్నారు.

ఆదోని టౌన్‌లో..

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ అన్నారు. మంగళవారం పట్టణంలో జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని పట్టణంలో 2,960 కొత్త రేషన్ కార్డులు, 1460 పింఛన్లు మంజూర య్యాయని, వాటిని త్వరలో పంపిణీ చేస్తామన్నారు. ఫరీద్‌సాబ్ వీధిలో బాలింతలకు కౌన్సిలర్ షనాబాను పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఆర్ఆర్ లేబర్ కాలనీలో కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అభివృద్ధి పనులు చేపట్టకపోవడంపై అధికారులను నిలదీశారు. న్యూగాంధీనగర్‌లో రూ.13లక్షలతో వేసిన డ్రైనేజీ, పైపులైన్ పనులు ప్రారంభానికి నోచుకోకపోవడంపై ప్రశ్నించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ విశ్వనాథ్, డీఈలు రామచంద్ర, సత్యనారాయణ, మెప్మా అధికారి శేకన్న, టీపీవో రంగస్వామి, ఏఎస్‌డబ్ల్యూవో గోవిందప్ప, టీడీపీ నాయకులు నల్లన్న, గడ్డా ఫకృద్దీన్, షఫి, రఫిక్‌అహమ్మద్, ఎంఐఎం నాయకులు అబ్దుల్‌అజీమ్, దిలావర్ పాల్గొన్నారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని నోడల్ అధికారి లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ సతీష్, ఎంపీడీవో దాసరి మేరి, ఏపీడీ లోకేశ్వర్ అన్నారు. మంగళవారం మార్లమడికి, హొన్నూర్ గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. మార్లమడికి, హొన్నూర్ గ్రామాల ప్రజలు ఉపాధి వేతనాలు, పింఛన్లు ఇవ్వాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో మహబూబ్ జాన్, ఏఈలు బాలచంద్ర, నాగరాజు, మాణిక్యరావు, సీనియర్ అసిస్టెంట్ రుద్రగౌడ్, ఏపీఎం ఆంజనేయులు, వెటర్నరీ డా.క్రాంతికుమార్, డీటీ రమేష్, ఆర్ఐ దీప పాల్గొన్నారు.

ఆలూరు రూరల్‌లో..

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే నవ్యాంధ్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్, జన్మభూమి పరిశీలకుడు తుగ్గలి నాగేంద్ర అన్నారు. ఆలూరు మండలం హత్తిబెళగల్ గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుగ్గలి నాగేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన వారికి 48 లక్షల పింఛన్లు ప్రభుత్వం అందిస్తుందన్నారు.. జడ్పీటీసీ రాంభీంనాయుడు, నోడల్ అధికారి రాజశేఖర్ మాట్లాడు తూ పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్, ఎంపీడీవో విజయభాస్కర్, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ ధనుంజయ్, ఏపీవో చక్రవర్తి, ఈవోపీఆర్డీ మంజుల, ఏఈ చౌడారెడ్డి, సంతోష్, ఎంపీటీసీ నాగేంద్ర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవిజయమ్మ, టీడీపీ నాయకులు నారాయణరెడ్డి, నర్సప్ప, నారాయణ, ఈరన్న, భాస్కర్, తులసిమూర్తి, షేక్షావలి, వార్డు మెంబర్ కమలాకర్‌నాయుడు, ఆర్టికల్చర్ ఏఈ శ్రీవాణి, ఏపీఎం అశోక్ పాల్గొన్నారు.

హాలహర్విలో..

మండలంలో నిర్వహించిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో గ్రామాల ప్రజలు తమ సమస్యలను అధికారులకు వివరించారు. మంగళవారం నిట్రవట్టి, విరుపాపురం గ్రామాల్లో నోడల్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి సమక్షంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పేదలకు అందించడమే జన్మభూమి ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అక్బర్‌బాషా, తహసీల్దార్ హుసేన్‌సాబ్, ఈవోఆర్డీ రవికిశోర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌభాగ్యలక్ష్మి, ఏవో షేక్షావలి, ఈవో రమాదేవి, వెలుగు ఏపీఎం దాసన్న, ఏపీవో రాజునాయక్, సర్పంచ్‌లు బసప్ప, బసవ, పాల్గొన్నారు.

ఆస్పరిలో..

జన్మభూమి-మాఊరుతో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఎంపీపీ ఎం.రత్నమ్మ, ప్రత్యేకాధికారి చెంగల్‌రాయుడు, ఎంపీడీవో సలీమ్‌బాషా అన్నారు. మంగళవారం తంగరడోన, తొగలగల్, తుర్వగల్, దొడగొండ గ్రామాలలో సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, కృష్ణ అధ్యక్షతన జరిగిన జన్మభూమిలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కృష్ణాయాదవ్, ఈవోఆర్డీ వీరరాజు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఏఈ లు ఖాదర్‌బాషా, విజయ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి, ఏవో మునెమ్మ, ఎంఈవో లక్ష్మణరావు, ఏఈవో జయరాముడు, విద్యా కమిటీ చైర్మన్ శివప్ప, టీడీపీ నాయకులు కృష్ణమూర్తియాదవ్ మల్లేషప్ప, మునిస్వామి, అనీఫ్, నర్సప్ప పాల్గొన్నారు.

చిప్పగిరిలో..

పేదలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి బాటలో తీర్చిదిద్దడమే టీడీపీ ధ్యేయమని జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు మీనాక్షినాయుడు, ఎంపీపీ పద్మావతి, సొసైటీ అధ్యక్షుడు నిరంజన్‌ప్రసాద్, టీడీపీ మండల కన్వీనర్ భీమలింగప్ప, రామదుర్గం తిమ్మయ్య అన్నారు. మంగళవారం రామదుర్గంలో సర్పంచ్ రోహిణి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లా డారు. కార్యక్రమంలో స్పెషల్ అధికారి రామచంద్రారెడ్డి, తహసీల్దార్ వలిబాషా, ఎంపీడీవో అల్లాబకాష్, ఎంఈవో నారాయణస్వామి, పీఆర్ఏఈ అన్వర్‌హుసేన్, టీడీపీ కన్వీనర్ భీమలింగప్ప, తిమ్మయ్య, ఎంపీటీసీ నర్సింహులు, తిమ్మ ప్ప, విశ్వన, ఈవోఆర్డీ భాస్కర్‌రావు, వీఆర్వో మల్లికార్జున, కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.



ఫరీద్‌సాబ్ వీధిలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్



మార్లమడికిలో పాల్గొన్న తహసీల్దార్ సతీష్



హత్తిబెళగల్‌లో మాట్లాడుతున్న నాగేంద్ర



హాలహర్విలో గర్భిణులకు సీమంతం



ఆస్పరిలో మాట్లాడుతున్న చెంగల్‌రాయుడు



రామదుర్గంలో మాట్లాడుతున్న మీనాక్షినాయుడు

శ్రీశైలం

శ్రీశైలంలో నేటి పూజలు

స్వామివారి ఆలయం: బుధవారం ఉదయం 4.30 గంటలకు మంగళవాయిద్యాలు, 5గంటలకు సుప్రభాతం, 5,30 గంటలకు మహామంగళహారతి, తదుపరి 6 గంటల నుంచి స్వామివారి దర్శనాలు, ఆర్జితసేవలు ఉంటాయి.

అమ్మవారి ఆలయం: ఉదయం 6 గంటలకు మహామంగళహారతి 6.30 గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7 గంటలకు ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారి వెండి పల్లకీ సేవ జరుగుతుంది. - **శ్రీశైలం, జనవరి 2:**

జన్మభూమిలో వినతుల వెల్లువ

- శ్రీశైలంలో ఐదో విడత జన్మభూమి సభ
- హాజరైన ప్రభుత్వ శాఖల అధికారులు

శ్రీశైలం, జనవరి 2: శ్రీశైలంలో మంగళవారం జరిగిన ఐదో విడత జన్మభూమి కార్యక్రమానికి ప్రజల నుంచి వినతి పత్రాలు వెల్లువలా వచ్చాయి. ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో తహసీల్దార్ శ్రీనివాసు అధ్యక్షతన జరిగిన జన్మభూమి సభలో నోడల్ అధికారి, ఐటీడీఏ పీవో రామశేషుతోపాటు రెవె న్యూ, గృహనిర్మాణ, వైద్య, విద్య, ఐసీడీఎస్ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. జన్మభూమిలో ప్రజల నుంచి అధిక శాతం రేషన్‌కార్డులు, వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్ల మంజూరు కోరుతూ వినతిపత్రాలు అందాయి. దేవస్థానంలో స్వీపర్ పోస్టులకు అవకాశం కల్పించాలని చెంచులు అధికారులకు విన్నవించారు. ముందుగా సీఎం చంద్రబాబు సందేశాన్ని వినిపించారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రభుత్వ పథకాలు పొందడం, వినియోగించడంలో సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. మండలానికి కొత్తగా 230 మంది లబ్ధిదారులకు రేషన్‌కార్డులు మంజూరు కాగా కొత్త పింఛన్లు ఏవీ మంజూరు కాలేదని అధికారులు తెలిపారు. రేషన్‌కార్డులు, పింఛన్లపై ప్రజల నుంచి అందిన వినతి పత్రాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా సభ ప్రాంగణంలో వైద్యాధికారులు ఉచిత వైద్యశిబిరం, ఐసీడీఎస్ అధికారులు పౌష్ఠికాహార స్టాల్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, పొదుపు మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీశైలంప్రాజెక్టులో..

సున్నిపెంటలోని రాజీవ్‌గాంధీనగర్ కాలనీ ప్రజలకు జన్మభూమి మా ఊరు కార్యక్రమంపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అవగాహన కల్పించారు. మంగళవారం డిగ్రీ కళాశాలలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ పి.మాల్యాద్రి అధ్యక్షతన జరి గింది. ప్రిన్సిపాల్ జన్మభూమి ప్రాధాన్యం గురించి వివరించారు. మొదటిరోజు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల దత్తత గ్రామమైన రాజీవ్ నగర్‌కు జన్మభూమి కో-ఆర్డినేటర్ బి.శ్రీనివాస్, అధ్యాపకులు ఉన్నూర్ సాహెబ్, రాజన్న విద్యార్థులతో వెళ్లి ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు వాటి ప్రాధాన్యం గురించి వివరించారు.




అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ప్రజలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



గాయపడిన రామయ్య

శ్రీశైలంప్రాజెక్టు జనవరి 2: శ్రీశైలం డ్యాం సమీపంలోని మలుపు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. లింగాలగట్టు గ్రామానికి చెందిన రాతం రామయ్య అనే వ్యక్తి సున్నిపెంటలో వ్యక్తిగత పనిచూసుకుని తిరిగి గ్రామానికి వెళ్తుండగా డ్యాం సమీపంలో మలుపు వద్ద తెలంగాణ ప్రాంతానికి చెందిన యువకుల ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో రామయ్యకు తీవ్రంగా గాయపడటంతో సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యచికిత్సలు నిర్వహించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు.

భ్రమరాంబకు లక్ష కుంకుమార్చన

శ్రీశైలం, జనవరి 2: శ్రీశైల క్షేత్రంలో మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకుని భ్రమరాంబదేవికి లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. సాయంత్రం ప్రదోశకాల పూజలు ముగిశాక ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులు అమ్మవారికి లక్షనామాలతో విశేష క్రతువులు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన మహిళా కబడ్డీ పోటీలు

పాములపాడు, జనవరి 2: మండలంలోని వేంపెంట గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో మహిళలకు కబడ్డీ పోటీలు మంగళవారం ముగిసాయి. ఈ పోటీల్లో వేంపెంట హైస్కూల్ బాలికల జట్టు ప్రథమ బహుమతి రూ.5016, రెండో బహుమతి సీఎస్ఐ చర్చి బాలికల జట్టు రూ. 2016 గెలుచుకున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో థామస్‌బాబు, సీఎస్ఐ సంఘ పెద్దలు, రాజు, చిన్ననాగన్న, వినయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ముగిసిన పొట్టేళ్ల పోటీలు



బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

పాములపాడు, జనవరి 2: మండలంలోని వానాల గ్రామంలో నిర్వహించిన పొట్టేళ్ల పందేళ్లు మంగళవారం హోరాహోరిగా సాగాయి. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 28 పొట్టేళ్లు పాల్గొన్నాయి. వాడాల గ్రామానికి చెందిన శివ అనే యజమాని పొట్టేళ్లు విజేతగా నిలిచి పది తులాల వెండిని కైవసం చేసుకుంది. వెలుగోడుకు చెందిన రాణి అనే యజమాని పొట్టేళ్లు రెండో బహుమతి 5 తులాలు, మూడో బహుమతి గడివేములకు చెందిన శేష అనే యజమాని పొట్టేళ్లు 3 తులాల వెండిని గెలుచుకున్నాయి.

869.80 అడుగులుగా డ్యాం నీటిమట్టం



శ్రీశైలంప్రాజెక్టు జనవరి 2: శ్రీశైలం డ్యాం నీటిమట్టం మంగళవారం సాయంత్రం 6గంటల సమయానికి 869.80 అడుగులుగా జలాశయ నీటినిల్వలు 140.9890 టీఎంసీలుగా నమోదయ్యాయి. ఇదే సమయానికి శ్రీశైలం కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో, ఎడమగట్టు భూగర్భజల విద్యుత్ కేంద్రంలో ఎటువంటి విద్యుదుత్పత్తి చేయడం లేదు. జలాశయ బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 2,000 క్యూసెక్కులు, హంద్రీ-నీవా సుజల స్రవంతికి 2,363 క్యూసెక్కుల నీరు, తెలంగాణ ప్రాంతంలోని మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 1,600 క్యూసెక్కుల నీటిని మొత్తం జలాశయం నుంచి ఔట్‌ఫ్లోగా 5,963 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గడిచిన 24గంటల వ్యవధిలో ఎడమగట్టు నుంచి పంప్ మోడు పద్ధతిలో 2.873 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేసి జలాశయానికి 4,398 క్యూసెక్కుల నీటిని చేరవేశారు. గడిచిన 24 గంటల వ్యవధిలో ఎడమగట్టు నుంచి 0.595 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి గ్రిడ్‌కు అందించారు. ఈ ఉత్పాదనకుగాను జలాశయం నుంచి 1,095 క్యూసెక్కుల నీటిని వినియోగించుకుని అనంతరం దిగువ సాగర్‌కు విడుదల చేశారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి: సీపీఎం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరురూరల్, జనవరి 2: సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు ఆలూరులో జరిగే 21వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు రాజశేఖర్, ఏసురత్నం పిలుపునిచ్చారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్రం ఇంత వరకు పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. జిల్లాలో సాగు, తాగునీరు, వలసల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వీటన్నింటిపై ఆలూరులో జరిగే జిల్లా మహాసభల్లో నాయకులు చర్చించనున్నట్లు వివరించారు. నాయకులు వెంకటేశ్వర్లు, మాబాషా, మల్లికమ్మ, సత్యబాబు, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

పద్మశాలీయుల క్యాలెండర్ అవిష్కరణ



క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

శ్రీశైలంప్రాజెక్టు జనవరి 2: శ్రీశైలం మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీ-2018 క్యాలెండర్‌ను అవిష్కరించారు. మంగళవారం సున్నిపెంటలోని కృష్ణవేణి కళ్యాణ మండపంలో మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు నాగశేషు ఆధ్వర్యంలో కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగశేషు మాట్లాడుతూ మండలంలో నూతన సంఘాన్ని ఏర్పాటు చేసిన ఏడు నెలల్లోనే అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మండల పద్మశాలీ సంఘం గౌరవాధ్యక్షులు గంజి రాఘవయ్య, కోశాధికారి జి.గోవిందరాజు, రామలక్ష్మయ్య, కమిటీ సభ్యులు సాంబశివరావు, నాగార్జున, బాలకృష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'దళితులకు రక్షణ కల్పించాలి'

వెలుగోడు, జనవరి 2: రుద్రవరం మండలం నక్కలదిన్నెలో గ్రామబహిష్కరణకు గురైన దళితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా రక్షణ కల్పించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు రామదాస్, సంపత్, తిరుపతయ్య అన్నారు. మంగళశారం వారు మాట్లాడుతూ గ్రామంలోని అగ్రవర్ణాలకు చెందిన ఓ మృతదేహానికి ఖననం చేసేందుకు గుంత తవ్వలేదన్న కారణంతో దళితులపై వివక్ష చూపడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం దళితుల రక్షణ కోసం అనేక చట్టాలు ప్రవేశపెట్టినప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు. నక్కలదిన్నె గ్రామ దళితుల పట్ల వివక్ష వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలస్వామి, నాగేంద్రలు పాల్గొన్నారు.

హిందూ ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ల వాహనాల అడ్డంగింపు

ఆత్మకూరు, జనవరి 2: సిద్ధాపురం చెరువు ఎత్తిపోతల పథకాన్ని సీఎం చంద్రబాబు ఈనెల 7న ప్రారంభించనున్న నేపథ్యంలో పనులను పరిశీలించేందుకు కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్‌జెట్టితోపాటు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మంగళవారం వచ్చారు. ట్రయల్ రన్ ద్వారా వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి జలాలు సిద్ధాపురం చెరువులోకి చేరుతుండటాన్ని వారందరు పరిశీలించారు. అనంతరం స్టేజ్-2 పంప్‌హౌస్ దగ్గరికి నాలుగు వాహనాల్లో మా త్రమే వెళ్లాలని నిర్ణయించారు. అయితే పనులను చేపడుతున్న హిందూ ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లను అక్కడికి వెళ్లనీయకుండా పోలీసు సిబ్బంది అడ్డుకున్నారు. తాము పనులను చేయించే వారమని చెప్పిన పట్టించుకోకపోవడంతో వారుకొంత అసహనానికి గురయ్యారు.

'ఆలయ భూములకు రిజిస్ట్రేషన్ చేయరాదు'

కొత్తపల్లి, జనవరి 2: దేవాలయాలకు సంబంధించి భూములకు రిజిస్ట్రేషన్ చేయరాదని దేవాదాయశాఖ మండల ఇన్‌చార్జ్ నారాయణ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయశాఖ అనుమతి లేకుండా ఎలాంటి రిజిస్ట్రేషన్ శాఖ చట్టం 1908లోని సెక్షన్ 22 (ఏ)1(బీ) కింద నిషేధించినట్లు చెప్పారు. వీటిపై గ్రామాల్లో నోటీసులు కూడా అంటించామన్నారు. వీటిపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న 10.1.2018లోగా 9441508315 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఎన్నాళ్లీ.. నిర్లక్ష్యం?

- రక్షణ గోడలు లేని ట్రాన్స్‌ఫార్మర్లు
- పొంచివున్న ప్రమాదం
- పట్టించుకోని విద్యుత్‌శాఖాధికారులు

ఆత్మకూరురూరల్, జనవరి 2: విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ముప్పు పొంచి ఉంది. ఆత్మకూరు పట్టణంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ గోడలు లేకపోవడంతో ఏ రోజు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పట్టణంలో మొత్తం 54 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. అయితే వీటిలో చాలా ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ గోడలు లేవు. అంతేకాకుండా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసే దిమ్మెలు కూడా తగ్గులో ఉండటంతో మరింత ప్రమాదం పొంచి ఉంది. పట్టణంలోని ప్రధాన రహదారుల పక్కనే ఇలాంటి ట్రాన్స్‌ఫార్మర్లు దర్శనమిస్తున్నాయి. పొరపాటున వాహనాలు అదుపుతప్పి ఆయా ట్రాన్స్‌ఫార్మర్లను ఢీకొంటే పెను ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ గోడలు లేకపోవడంతో ఇప్పటికే అనేక మార్లు పాడిపశువులు ట్రాన్స్‌ఫార్మర్లకు తగిలి మృత్యువాతపడ్డాయి. కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై, తిక్కయ్యస్వామి దర్గా, తోటగేరి, అప్పారావు వీధి, స్టేట్‌బ్యాంక్, నంద్యాల టర్నింగ్, కొత్తపేట, దుద్యాలరోడ్, గొల్లపేట, ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్, ఎంపీడీవో కార్యాలయం ఎదుట తదితర ప్రదేశాల్లో రక్షణ గోడలు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని అనేక మార్లు విద్యుత్‌శాఖ అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదు.



తిక్కయ్యస్వామి దర్గా వద్ద రక్షణ గోడలేని ట్రాన్స్‌ఫార్మర్

ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ గోడలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



కేజీ రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

రక్షణ గోడల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం



పట్టణంలో ప్రమాదకరంగా వున్న ట్రాన్స్‌ఫార్మర్ల వివరాలను సేకరించి రక్షణ గోడల ఏర్పాటు కోసం అంచనాలు తయారు చేసి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. ఇప్పటి వరకు ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. నిధులు విడుదలైన వెంటనే పనులు చేపడతాం.

- రమేష్, విద్యుత్‌శాఖ ఏఈ, ఆత్మకూరు

'ఉపాధ్యాయుల సంక్షేమానికి తోడ్పడాలి'



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

ఆత్మకూరు, జనవరి 2: ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమానికి యూటీఎఫ్ అన్నివిధాలుగా తోడ్పాటు నందించాలని మండల విద్యాశాఖాధికారి జానకీరామ్ పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఆ సంఘం డైరీ, క్యాలెండర్లను ఎంఈవో చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జనార్దన్‌రావు, ఎం.జాకీర్, ఈశ్వరరెడ్డి, రఘుస్వామి, సాయిప్రసాద్, శ్రీనివాసులు, రాముడు, రవీంద్ర నాయక్, నిజాముద్దీన్, కృష్ణుడు పాల్గొన్నారు.

'అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం'



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి

పాములపాడు, జనవరి 2: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే జన్మభూమి-మాఊరు ముఖ్య ఉద్దేశమని మండల నోడల్ అధికారి మస్తాన్‌వలి అన్నారు. మంగళవారం ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం భానుముక్కల, కొత్తభానుకచర్ల గ్రామాల్లో జరిగింది. రేషన్‌కార్డులు, గృహ నిర్మాణాలు, పెన్షన్లు, ఇంటి స్థలాలకు భానుముక్కలలో 80, కొత్తభానుకచర్లలో 117 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు, సంక్రాంతి చంద్రన్న కానుకలను ఎంపీపీ బండ్లమూరి కృష్ణవేణి, జడ్పీటీసీ దుష్యంత్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం రైతులకు రుణవిముక్తి పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో దశరథరామయ్య, తహసీల్దార్ నాగేంద్రరావు, ఎంఈవో బాలాజీనాయక్, ఏవో విష్ణువర్ధన్‌రెడ్డి, వైద్యాధికారులు నాగలక్ష్మీదేవి, పూజారారాణి, పశువైద్యాధికారి శేఖర్ పాల్గొన్నారు.

'ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకుందాం'

ఆత్మకూరు, జనవరి 2: ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకునేందుకు రెడ్డి సామాజిక సంఘం నాయకులు పాటుపడాలని ఆ సంఘం నాయకులు చిట్యాల వెంకటరెడ్డి, రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని చిట్యాల వీధిలో ఆ సంఘం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి కులంలో కూడా చాలా మంది నిరుపేదలు ఉన్నారని అన్నారు. అయితే ఇంత వరకు ఏ ఒక్క ప్రభుత్వం కూడా రెడ్ల సంక్షేమానికి పాటుపడలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు చిట్యాల రమణారెడ్డి, పుల్లారెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, అంబటి రామిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- హజ్ కమిటీ చైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్



మాట్లాడుతున్న హజ్ కమిటీ చైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్

ఆత్మకూరు, జనవరి 2: ప్రజాసంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్, మున్సిపల్ చైర్మన్ శివపురం నూర్‌మహ్మద్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 1, 2వ వార్డుల్లో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. అంతకుముందు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని వినిపించారు. ప్రజలంతా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా ఆయా వార్డుల ప్రజలు తమ వార్డు సమస్యలను సభ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసనం చేశారు. అనంతరం రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అలాగే గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వరాల మాలిక్, కౌన్సిలర్లు నూర్జహాన్, నబిరసూల్, వైద్యులు మోతిలాల్‌నాయక్, టీపీఎస్ రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ లోకేష్, పశువైద్యాధికారి అరుణ పాల్గొన్నారు.

'జన్మభూమి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి'

వెలుగోడు, జనవరి 2: ప్రతి విద్యార్థి జన్మభూమి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు అన్నారు. మంగళవారం కళాశాలలో జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. 9 రోజులు నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి'



మాట్లాడుతున్న కొత్తపల్లి తహసీల్దార్ రామకృష్ణుడు

కొత్తపల్లి, జనవరి 2: ప్రజాసమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి - మాఊరు ముఖ్య ఉద్దేశమని నోడల్ అధికారి సుబ్బారావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఎర్రమఠం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోని ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఎత్తిపోతలకు డీసీలు సక్రమంగా పనిచేయకపోవడంతో పంటలకు సక్రమంగా నీరు అందడం లేదని, ఆత్మకూరు నుంచి ఎర్రమఠానికి రాత్రివేళల్లో బస్సు సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు వివరించారు. అంతకుముందు ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, లబ్దిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణుడు, ఎంపీడీవో కమలాకర్, ఏవో నాగేంద్రప్రసాద్, పీఆర్ ఏఈ రామచంద్రయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ పక్కిరయ్య, ఏపీఎం ఉమామహేశ్వరీ, ఏపీవో ఉషారాణి, హౌసింగ్ ఏఈ రంగస్వామి, సర్పంచ్ పుల్లయ్యగౌడ్ పాల్గొన్నారు.

'పట్టాలిచ్చిన వారికి ఇళ్లస్థలాలు చూపాలి'

ఆత్మకూరురూరల్, జనవరి 2: పట్టణంలో గతంలో ఇళ్లపట్టాలిచ్చిన వారికి స్థలాలు చూపించాలని సీపీఎం నాయకులు ఏసురత్నం, రణధీర్, రజాక్ డిమాండ్ చేశారు. మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో అధికారులను కలిసి ఈ సమస్యను విన్నవించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్లస్థలాలు ఉన్న వారికి ఎన్టీఆర్ గృహాలు వర్తింపజేయడం తో వాటికి తక్షణమే స్థలాలు చూపించాలని కోరారు. వాకిటిపేటలో సామాహిక మరుగుదొడ్డికి నీటి వసతి కల్పించాలన్నారు. ఇందుకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ లోకేష్ ఆయా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఇస్మాయిల్, రామ్‌నాయక్, గణపతి, జబివుల్లా పాల్గొన్నారు.

బనగానపల్లె టౌన్

ఆకట్టుకున్న ప్రదర్శన

కొలిమిగుండ్ల, జనవరి 2: ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని కనకాద్రిపల్లెలో సోమవారం రాత్రి ఏర్పాటుచేసిన అష్టమాంకముల పౌరాణిక నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. కళాప్రవంతి సాహితీ సంస్థ అధ్యక్షుడు ఎస్‌వీ పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున వరకు కొనసాగిన ప్రదర్శనలో మాయసభ, చింతామణి భవాని సీను, సుబ్బిశెట్టి సీను, గయోపాఖ్యానం, సుబ్బిరెడ్డి దుప్పట్ల సీను, హరిశ్చంద్ర వారణాసి నాటకాలను కళాకారులు ప్రదర్శించారు.

నేడు కమలపురికి ఎమ్మెల్యే రాక

సంజామల, జనవరి 2: ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మండలంలోని కమలపురి గ్రామానికి బుధవారం హాజరవుతున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ మద్దిలేటి మంగళవారం తెలిపారు. జన్మభూమి- మాఊరు సమావేశానికి హాజరై పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని పేర్కొన్నారు.

సావిత్రిబాయి పూలే అవార్డుకు రాజేశ్వరి ఎంపిక



అవుకు, జనవరి 2: అవుకు మండలం వేములపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని సి రాజేశ్వరి సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికైనట్లు ఎంఈవో శ్రీధర్‌రావు మంగళవారం తెలిపారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అమరావతిలో రాజేశ్వరి అవార్డు అందుకుంటారని ఆయన పేర్కొన్నారు.

'5న కలెక్టరేట్ ముట్టడి'

బనగానపల్లె, జనవరి 2: జిల్లాలోని గిరిజనుల ఆధ్వర్యంలో ఈ నెల 5న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బనగానపల్లె నియోజకవర్గ గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి రాముడు పిలుపునిచ్చారు. బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రతిపాదనను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజనుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు.

'దాడులు అరికట్టాలి'

బనగానపల్లె, జనవరి 2: ముస్లింలపై దాడులను అరికట్టాలని బనగానపల్లె ఎంఐఎం పార్టీ ఇన్‌చార్జి ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో మౌజమ్ మహ్మద్ ఫారుఖ్‌ను హత్య చేయడం దారుణమన్నారు. ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

బలిజ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

బనగానపల్లె, జనవరి 2: బలిజ సంఘం క్యాలెండర్‌ను స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌ను బలిజ సంఘం గౌరవాధ్యక్షుడు ఎస్ రామసుబ్బయ్య, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నీలి పుల్లన్న, వెంకటయ్య, బలిజ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో అధికసంఖ్యలో బలిజ సంఘం కులస్థులు పాల్గొన్నారు.

మరో 15 రోజులు

- నాపరాతి గనుల నిలిచిపోయిన వర్షం
- తోడేయిస్తున్న యజమానులు
- వలస బాటన కూలీలు

బనగానపల్లె, జనవరి 2: బనగానపల్లె సబ్ డివిజన్‌లో అక్టోబర్‌లో కురిసిన వర్షాలకు సుమారు 60 శాతం గనులు వర్షం నీళ్లలో నిండిపోయాయి. దీంతో మూడు నెలలుగా గని కార్మికులు పనుల్లోకి వెళ్లలేదు. నంద్యాల, మద్దూరు ప్రాంతాలకు వలస వెళ్లారు.

మోటార్ల ద్వారా నీటి తోడివేత

గని యజమానులు గనుల్లోని వర్షం నీళ్లను తోడేసి పనుల్లో నిమగ్నమయ్యారు. ఇందుకోసం వారికి భారీగా ఖర్చు అవుతోంది. ఒక్కో గని యజమానికి సుమారు రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు నీటిని తోడి వేసేందుకు ఖర్చు అవుతోంది. నీటిని పూర్తిగా తోడేయడానికి ఇంకా 15 రోజులు పడుతుందని గనుల యజమానులు పేర్కొంటున్నారు.

కూలీల వలసలు

పనులు లేకపోవడంతో గని కార్మికులు పలుకూరు, రామకృష్ణాపురం గ్రామాల నుంచి నంద్యాల ఎస్పీవైరెడ్డి ఫ్యాక్టరీల్లో పని చేయడానికి వెళ్లారు. కొందరు గుంటూరు జిల్లాకు వెళ్లారు. సంక్రాంతి పండగ నాటికి పూర్తి స్థాయిలో నీటి తోడివేత పూర్తవుతుంది.

రూ.2లక్షల వరకు ఖర్చు



మోటార్లు, ట్రాక్టర్ ఇంజన్ల ద్వారా గనుల్లోని నీటిని తోడిస్తున్నాం. ఇందుకు రూ.2లక్షల దాకా ఖర్చవుతుంది.
- గుండం శేషిరెడ్డి

మూడు నెలలుగా పనులు లేవు

మూడు నెలలుగా గని పనులు లేక ఇబ్బందులు పడుతున్నాం. పనుల కోసం ఇతర గ్రామాలకు వెళ్తున్నాం. **- వెంకటయ్య, కూలి**



పైపుల ద్వారా నీటిని బయటికి తోడేస్తున్న దృశ్యం

జాతీయ స్థాయి పోటీలకు
వాసవీ పాలిటెక్నిక్ విద్యార్థులు



విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

బనగానపల్లె రూరల్, జనవరి 2: బనగానపల్లె వాసవీ పాలిటెక్నిక్ విద్యార్థులు మార్చిలో జరిగే జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమణారెడ్డి మంగళవారం తెలిపారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో డిసెంబర్ 27 నుంచి 31వ తేదీ వరకు జరిగిన రాష్ట్ర స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో తమ విద్యార్థులు కేఎల్‌వీ సాయి సురేష్, కె దినేష్ రెడ్డి, మహేష్, బీవీ ఫణీంద్రరెడ్డి, ఎం. నశీర్, ఎం.శ్రీనివాసులు, పి ఉమామహేష్ విజేతలుగా నిలిచారన్నారు. క్రీడాకారులను, ఫిజికల్ డైరెక్టర్ పీఆర్ పార్థసారధిరెడ్డిని ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది అభినందించారు.

చౌడేశ్వరీ దేవిని దర్శించుకున్న బైరెడ్డి



అమ్మవారికి నమస్కరిస్తున్న బైరెడ్డి

బనగానపల్లె రూరల్, జనవరి 2: మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి నందవరం చౌడేశ్వరీ దేవిని మంగళ వారం దర్శించుకున్నారు. శ్రీచక్రం వద్ద కుంకుమార్చన చేశారు. అనంతరం కొత్త సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బైరెడ్డి వెంట ఆలయ పాలక మండలి సభ్యుడు వెంగన్న, టీడీపీ నాయకుడు బీవీ ప్రసాదరెడ్డి ఉన్నారు.

'గ్రాసం క్షేత్రాలు ఏర్పాటు చేసుకోండి'

కోవెలకుంట్ల, జనవరి 2: పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేసుకొని సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ డీడీ వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని రేవనూరులో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ఊరూరా పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద ఎకరాకు రూ.70వేలు సబ్సిడీ ఇస్తోందన్నారు. కౌలు కింద ఎకరాకు రూ.30వేలు చొప్పున రెండు విడతలుగా రెండు సంవత్సరాలు చెల్లిస్తుందన్నారు. పండించిన గడ్డిని కేజీ రూ.1 చొప్పున స్వయం సహాయక సంఘాల ద్వారా విక్రయించుకొని రైతే తీసుకోవచ్చన్నారు. అనంతరం జీవాలకు నట్టల నివారణ ద్రావణం తాపించారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడీ కొండారెడ్డి, కలుగొట్ల, బిజినవేముల పశువైద్యాధికారులు మల్లేశ్వరి, హరిత, వీఎల్‌వో నారాయణ, జేబీవోలు శ్రీనివాస రెడ్డి, శ్రీనివాసులు, పుల్లమ్మ, వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు.



పశువుకు వైద్యం చేస్తున్న వైద్యుడు

యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె, జనవరి 2: ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో యూటీఎఫ్ 2018 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చేందుకు సహకరిస్తానన్నారు.

కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు శంకర్ రెడ్డి, కార్యదర్శి సత్యప్రకాష్, మండల గౌరవాధ్యక్షుడు రామిరెడ్డి, మండల అధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున సభ్యులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

బనగానపల్లె, జనవరి 2: ఎంఈవో స్వరూప ఏపీటీఎఫ్ జిల్లా అదనపు కార్యదర్శి మాధవస్వామి ఆధ్వర్యంలో స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాధవస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేలా శాసనసభ సమావేశాల్లో తీర్మానించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, ఓబులేసు, లింగమయ్య, నాగరాజు, రాజునాయక్, రమేష్, నరసింహ పాల్గొన్నారు.

బనగానపల్లె

క్రీడాభివృద్ధికి కృషి: బీసీ రాజారెడ్డి

బనగానపల్లె, జనవరి 2: క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని బనగానపల్లె మాజీ సర్పంచు బీసీ రాజారెడ్డి మంగళవారం తెలిపారు. కోవెలకుంట్ల జోన్ పరిధిలో అవుకులో జరిగిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో బనగానపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడాకారులు వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. ఫిబ్రవరిలో జరిగే సెంట్రల్ జోన్‌లో కూడా ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే బీసీ



కమ్మవారిపల్లె జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

కొలిమిగుండ్ల, జనవరి 2: ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే జన్మభూమి-మా ఊరు ప్రధాన ధ్యేయమని బనగానపల్లె ఎమ్మెల్యే బీసీజనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెద్దవెంతుర్లలో తహసీల్దారు అంజనేయులు, కమ్మవారిపల్లెలో ఎంపీడీవో శోభారాణి ఆధ్వర్యంలో మంగళవారం జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. కమ్మవారిపల్లె గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని ఆదేశించారు. గ్రామంలో రూ.25 లక్షలతో సీసీ రోడ్లు, గ్రామం నుంచి లక్ష్ముంపల్లెకు రూ.1.50 కోట్లతో తారురోడ్డు నిర్మిస్తామని తెలిపారు. సభలో ఇంటి పట్టా ఇవ్వడానికి అధికారులు రూ.2వేలు లంచం అడుతున్నారని గ్రామస్థుడు వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. విచారించాలని తహసీల్దారును ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా పొందిన పైపులను ఓ రైతు ఇతర రైతులకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నాడని ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో విచారించాలని వ్యవసాయాధికారి సురేష్‌రెడ్డిని ఆదేశించారు.

కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దారు పకూర్‌అహ్మద్, ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మి, హౌసింగ్ ఏఈ వాసుదేవ రెడ్డి, విద్యుత్ ఏఈ సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

బనగానపల్లె మండలంలో..



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె, జనవరి 2: అర్హులందరికి పింఛన్లు, రేషన్‌కార్డులు ఇస్తామని ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బీరవోలులో ఆయన జన్మభూమి గ్రామ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి రూ.22 లక్షలతో సీసీ రోడ్లు వేయించానని, మరో రూ.75 లక్షలతో వందశాతం సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. గ్రామ వీధుల్లో తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.7లక్షలు సొంత నిధులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించారు.

కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సోమశేఖర రెడ్డి, తహసీల్దారు నూకరాజు, ఎంపీడీవో వెంకటరెడ్డి, బనగానపల్లె మాజీ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు వెంకటరెడ్డి, గుర్రెడ్డి, పాపారాయుడు, చిరంజీవి, సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

పలుకూరు గ్రామంలో..

బనగానపల్లె, జనవరి 2: మండల ప్రత్యేకాధికారి సోమశేఖర రెడ్డి మండలంలోని పలుకూరు గ్రామంలో మాట్లాడారు. 45 మంది పింఛన్లు, 108 మంది రేషన్‌కార్డులు, 28 మంది ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. సంక్షేమ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ కులాంతర వివాహాలు చేసుకుంటే ప్రభుత్వం ఆర్థిక సాయంగా ఎస్సీ, ఎస్టీలకు రూ.50వేలు, బీసీలకు రూ.10వేలు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్లమ్మ, వ్యవసాయ విస్తరణాధికారి నరసింహులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సోమశేఖర రెడ్డి

కోవెలకుంట్ల మండలంలో..

కోవెలకుంట్ల, జనవరి 2: మండలంలోని రేవనూరులో హుస్సేనిస్వామి దర్గా ఆవరణలో ఎంపీడీవో రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షుడు నాగిరెడ్డి మాట్లాడారు. రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తున్నాడని పేర్కొన్నారు. గ్రామానికి మంజూరయిన 40 రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచు మహాలక్ష్మి, టీడీపీ నాయకులు చిన్న నరసింహారెడ్డి, ఏవీ సుబ్బారెడ్డి, పార్థసారధిరెడ్డి, ఎంఈవో గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



రేషన్‌కార్డుకు దరఖాస్తు అందజేస్తున్న మహిళ

అవుకు మండలంలో..



కొండమనాయునిపల్లెలో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

అవుకు, జనవరి 2: మండలంలోని జూనుంతలలో తహసీల్దారు సంజీవయ్య, కొండమనాయునిపల్లెలో ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ కొండమనాయునిపల్లెలో రేషన్‌కార్డుల కోసం 15, గృహాల కోసం 87, పింఛన్ల కోసం 15 దరఖాస్తులురాగా, జూనుంతల గ్రామంలో రేషన్, హౌసింగ్, పింఛన్ల కోసం 126 దరఖాస్తులు వచ్చాయన్నారు. కొండమనాయునిపల్లెలో ఉపాధి హామీ పథకం కింద రూ.18లక్షల రూపాయల బిల్లులు కాలేదని ఫిర్యాదు చేశారు. కొండమనాయునిపల్లె నుంచి మర్రికుంట తాండా వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని అధికారులను గ్రామస్థులు కోరారు.

కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు సుభద్ర, ఈవోపీఆర్డీ వెంకటరంగనాయక్, వ్యవసాయాధికారి శ్రీకృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈ మహబూబ్ బాషా, ఎంఈవో శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

బేతంచెర్ల మండలంలో..



రంగాపురం గ్రామ సభలో మాట్లాడుతున్న తహసీల్దారు అంజనాదేవి

బేతంచెర్ల, జనవరి 2: మండల పరిధిలోని అంబాపురం, ఆర్ఎస్ రంగాపురం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. అంబాపురం గ్రామంలో నోడల్ అధికారి వెంకట రమణబ్బందం, ఆర్ఎస్‌రంగాపురం గ్రామంలో తహసీల్దారు అంజనాదేవి బృందం గ్రామ సభలు నిర్వహించారు. ఆర్ఎస్ రంగాపురం లో 77 మంది విద్యార్థులకు, అంబాపురంలో 33 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ పత్రాలను అందజేశారు. రంగాపురంలో 33 మందికి కొత్త రేషన్‌కార్డులు, అంబాపురంలో 15 మందికి రేషన్‌కార్డులు మంజూరయ్యాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ ఎల్ల నాగయ్య, అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సంజామల మండలంలో..

సంజామల, జనవరి 2: మండలంలోని నొస్సం, అక్కంపల్లె గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎన్టీఆర్ గృహాలు, పింఛన్లు, మరుగుదొడ్లు, తదితర సమస్యలపై 237 మంది వినతులను అందజేశారు. గ్రామ సభల్లో నోడల్ అధికారి సత్యనారాయణ రావు మాట్లాడారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలను అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మురళీకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

బేతంచెర్ల, జనవరి 2: బేతంచెర్ల పట్టణంలోని దుర్గాపేటలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జాయ్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బేతంచెర్ల ఎస్ఐ తిరుపాలు హాజరయ్యారు. చిన్నారులతో ఆయన కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపాలు మాట్లాడుతూ సమాజంలోని పేద విద్యార్థినీ, విద్యార్థుల అభివృద్ధి కోసం జాయ్ ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చంద్రశేఖరావతి, జాయ్ ఫౌండేషన్ అధ్యక్షుడు సుధీర్‌బాబు, ఉపాధ్యాయురాళ్లు మంగమ్మ, రమాదేవి, తిరుమల దేవి, ఉపాధ్యాయులు వెంగళరావు, జాయ్ ఫౌండేషన్ సభ్యులు నవీన్, మహేష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఈవోకు శుభాకాంక్షలు



ఎంఈవోకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్టీయూ నాయకులు

బేతంచెర్ల, జనవరి 2: బేతంచెర్ల మండల విద్యాధికారి సోమశేఖర్‌కు ఎస్టీయూ ఉపాధ్యాయ శాఖ నాయకులు మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో బొకేలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ పాఠశాలల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎంఈవో సేవలు ప్రశంసనీయమని పలువురు ఆయన సేవలను కొనియాడారు. ఎస్టీయూ నాయకులు ఆజాంబేగ్, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, పాపారాయుడు, బ్రహ్మం, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

శబరిమలకు అయ్యప్పస్వాములు

బేతంచెర్ల, జనవరి 2: బేతంచెర్ల పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 35 మంది అయ్యప్పస్వాములు ఇరుముడులు ధరించి మంగళవారం శబరిమలైకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వాములు ఆయిన పెద్ద సత్యం, చిన్నికృష్ణ, నరేంద్ర, చంద్రశేఖర్ గురుస్వాములు 35 మంది అయ్యప్పస్వాములకు ఇరుముడులు కట్టి శబరిమలైకు తరలివెళ్లారు. మధ్యాహ్నం దేవాలయం చైర్మన్ జయచంద్ర, సుబ్రమణ్యంల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

అనారోగ్యంతో కండక్టర్ మృతి

కోవెలకుంట్ల, జనవరి 2: కోవెలకుంట్ల ఆర్టీసీ డిపోలో పనిచేసే కండక్టర్, ఎన్ఎంయూ డిపో సెక్రటరీ ఎల్ దస్తగిరి (50) మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. దస్తగిరి 1992లో ఆర్టీసీ కండక్టర్‌గా విధుల్లో చేరి కర్నూలు, నంద్యాల, కోవెలకుంట్ల డిపోల్లో పనిచేశాడు. డీఎం శ్రీనివాస రావు, ఎస్‌టిఐ నాగేశ్వరుడు, డిపో గౌరవ అధ్యక్షుడు భూమా బ్రహ్మానందరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాధాకృష్ణ, విశ్వనాథ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ఎంయూ నాయకులు శివరాం,

'ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించండి'

డోన్(రూరల్), జనవరి 2: బాలాజీనగర్‌లో నిర్మాణంలో ఉన్న రుక్మిణిపాండురంగస్వామి ఆలయ అభివృద్ధికి భావసారక్షత్రియులు తోడ్పాటు అందించాలని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గణేశన్‌రావు, శ్రీనాథరావు కోరారు. మంగళవారం బాలాజీనగర్‌లోని పాండురంగస్వామి ఆలయ నిర్మాణ పనులను సంఘం నాయకులు పరిశీలించారు. అనంతరం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతలు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పుల్లోజీరావు, లల్లిరావు, నాగరాజురావు, వెంకోబరావు, చంద్రశేఖర్‌రావు, బాబు రావు, ఉమాజీరావు, సభ్యులు లక్ష్మణరావు, సురేష్‌రావు, పాండురంగారావు, శ్రీనివాసరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

పేద ఆడపడుచులకు పెళ్లి కానుక

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుటుంబాలకు ప్రభుత్వం చేయూత
- ఎమ్మెల్సీ శమంతకమణి

ప్యాపిలి, జనవరి 2: పేద ఆడపడుచులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెళ్లి కానుకను అందజేయనున్నట్లు ఎమ్మెల్సీ శమంతకమణి తెలిపారు. వచ్చే నెల ఫిబ్రవరి నుంచి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పెద్దపూదిళ్ళ, చిన్నపూదిళ్ళ, వెంగళాంపల్లి గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చెందిన ఆడపడుచులకు వివాహమైతే వారికి ప్రభుత్వం తరపున రూ.40వేల నగదును అందజేస్తారన్నారు. ప్రభుత్వం ప్రతి కుటుంబానికి నెలకు రూ.10వేల ఆదాయం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. చిన్నపూజర్లలో స్వచ్ఛంద సంస్థ ద్వారా వివిధ సేవలు అందిస్తున్న పారిశ్రామికవేత్త తూర్పులింగారెడ్డిని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శమంతకమణి అభినందించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రజలకు చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, ఎంపీపీ టి.సరస్వతి, జడ్పీటీసీ దిలీప్‌చక్రవర్తి, డోన్ మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ ధర్మవరం సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీట టి.శ్రీనివాసులు, నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, ఎంపీడీవో అమృతరాజ్, తహసీల్దార్ గోవింద్‌సింగ్, ప్రసాద్‌రెడ్డి, తూర్పు విష్ణువర్ధన్‌రెడ్డి, రంగారెడ్డి, కాంతారెడ్డి, లక్ష్మన్న, కోదండరామయ్య, దస్తగిరి, దేవేంద్ర, భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శమంతకమణి

'ఈవ్‌టీజింగ్‌తో జీవితాలు నాశనం'

డోన్(రూరల్), జనవరి 2: ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌తో జీవితాలను నాశనం చేసుకోవద్దని షీ టీమ్ సభ్యులు శ్రీనివాసులు, పవన్‌కుమార్, లక్ష్మి, లక్ష్మిరంగమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని యు.కొత్తపల్లి గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈవ్‌టీజింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి విద్యార్థులతో స్నేహంగా మెలగాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

6న పేద ముస్లిం బాలికలకు నిఖా

డోన్, జనవరి 2: పట్టణంతోపాటు గ్రామాల్లోని పేద ముస్లిం బాలికలకు ఈ నెల 6న నిఖా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. డోన్ ముస్లిం ఈద్గా, మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గుత్తిరోడ్డులో నూతనంగా నిర్మించిన మదరసా కాంపౌండ్‌లో కమిటీ నిర్వహకులు రహీంఖాన్, అక్బర్‌బాషా, అల్లాబకాష్, ఖాదర్, ఫరూక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్త జంటలకు ముస్లిం సంప్రదాయం ప్రకారం నిఖా చేయనున్నారు.

అధికారుల తీరుపై ఎమ్మెల్సీకి ఫిర్యాదు

ప్యాపిలి, జనవరి 2: జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి తమకు అధికారులు ఎటువంటి సమాచారం అందించలేదని మండలంలోని చిన్నపూదిళ్ళ జన్మభూమి కమిటీ సభ్యులు గురుస్వామి, హైమావతి, లక్ష్మీదేవి మంగళవారం ఎమ్మెల్సీ శమంతకమణికి ఫిర్యాదు చేశారు. కేవలం రాజకీయాల కారణంగానే తమకు సమాచారం ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్సీ అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. జన్మభూమి కమిటీలకు, ప్రజాప్రతినిధులకు తప్పకుండా సమాచారం అందించాలని సూచించారు.

రూ.25కే ఈ-పాస్ పుస్తకం : తహసీల్దార్ మునిక్రిష్ణయ్య

డోన్, జనవరి 2: రైతులకు రూ.25కే ఈ-పాస్‌పుస్తకం ఇచ్చేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని డోన్ తహసీల్దార్ మునిక్రిష్ణయ్య మంగళవారం తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకాలలు కలిగిన రైతులు ఆన్‌లైన్ అడంగళ్‌లో పేర్లు నమోదై ఉంటే ఈ-పాస్ పుస్తకానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మీ-సేవ కేంద్రంలో రూ.25లు చెల్లించి ఈ-పాస్ పుస్తకం పొందవచ్చని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వైభవంగా ముగింపు ఉత్సవాలు

డోన్(రూరల్), జనవరి 2: శ్రీనివాసనగర్‌లో ఉన్న కేదారగౌరీశ్వరస్వామి ఆలయంలో మండల దీక్ష ముగింపు మహోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం గణపతి పూజ, రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళహారతి నిర్వహించారు.

ముగిసిన మహిళా కబడ్డీ పోటీలు

పాములపాడు, జనవరి 2: మండలంలోని వేంపెంట గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో మహిళలకు కబడ్డీ పోటీలు మంగళవారం ముగిసాయి. ఈపోటీల్లో వేంపెంట హైస్కూల్ బాలికల జట్టు ప్రథమ బహుమతి రూ.5016, రెండో బహుమతి సీఎస్ఐ చర్చి బాలికల జట్టు రూ. 2016 గెలుచుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రజా సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం: ఎంపీపీ


రేషన్‌కార్డులను అందజేస్తున్న ఎంపీపీ

వెల్దుర్తి, జనవరి 2: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని ఎంపీపీ శైలజాసుబ్బరాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని అల్లుగుండు, మల్లెపల్లి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదల అభివృద్ధి టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జుబేదాబేగం, ఎంపీడీవో అబ్దుల్‌వహీద్, తహసీల్దార్ రామాంజులునాయక్, ఆయా శాఖల అధికారులు, టీడీపీ నాయకులు సుబ్బరాయుడు, మురళీరెడ్డి, అల్లుగుండు శివయాదవ్ పాల్గొన్నారు.

డోన్(రూరల్)లో.. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని డోన్ ఎంపీపీ టీఈ లక్ష్మీదేవి అన్నారు. మంగళవారం మండలంలోని వెంకటనాయునిపల్లె, ఆవులదొడ్డి, కామగానికుంట్ల గ్రామాలలో ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభల్లో ప్రజల నుంచి వచ్చిన వినతులను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మీదేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునిక్రిష్ణయ్య, ఎంపీడీవో క్యాథరిన్, మండల ఏఈ నారాయణ, ఉపాధి హామీ పథకం ఏపీవో మద్దిశ్వరమ్మ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

'ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే'

డోన్(రూరల్), జనవరి 2: అందరికీ ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే అని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య డోన్ నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మణసాయి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణసాయి మాట్లాడుతూ దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే కీర్తిగడించారన్నారు. మహిళల చదువు కోసం ఆమె ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఏఈ నాగరాజు, మహమ్మద్‌రఫి, వెంకటప్ప, శివ, లోకనాథ్, మనోహర్, లోకేష్‌నాయుడు, మోహన్ పాల్గొన్నారు.

'కొత్త రేషన్‌కార్డులకు సంక్రాంతి కానుకలు'

డోన్, జనవరి 2: ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన రేషన్‌కార్డులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు ఇస్తామని డోన్ తహసీల్దార్ మునిక్రిష్ణయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ డోన్ మండలానికి కొత్తగా 1,436 రేషన్‌కార్డులు మంజూరయ్యాయని, పట్టణానికి 530 రేషన్‌కార్డులు మంజూరైనట్లు తెలిపారు. జన్మభూమి-మాఊరులో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామన్నారు.

జన్మభూమిలో 20 వినతులు

పట్టణంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో 20 వినతులు వచ్చాయి. 1వ వార్డులో ప్రజల నుంచి 4 వినతులు, 12వవార్డులో 12 వినతులు వచ్చినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రిదేవి తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు: చైర్‌పర్సన్


లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న గాయత్రిదేవి

డోన్, జనవరి 2: టీడీపీ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తోందని డోన్ మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్రికె గాయత్రిదేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని 1, 12వ వార్డులలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి టీడీపీ ప్ర భుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలు, చంద్రన్న బీమా కార్డులను అందజేశారు. కమిషనర్ రమేష్‌బాబు, కౌన్సిలర్లు కోట్రికె ఫణిరాజ్, గోపాల్, ట్రాన్స్‌కో ఏఈ సుబ్బన్న పాల్గొన్నారు.

క్రిష్ణగిరిలో.. ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తామని క్రిష్ణగిరి మాజీ జడ్పీటీసీ సభ్యుడు కేఈ జయన్న అన్నారు. మంగళవారం మండలంలోని ఎస్.హెచ్.ఎర్రగుడి గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం సర్పంచ్ వై.సురేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రత్యేకాధికారి రఘునాథరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా కేఈ జయన్న మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులు అందుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ శాఖ పనితీరును వివరించారు. అనంతరం చంద్రన్న బీమా కార్డులను, 53కొత్త రేషన్ కార్డులను, చంద్రన్న బీమా లబ్ధిదారుడు రూ.1.95లక్షల ఆర్థిక సాయం చెక్కును కేఈ జయన్న పంపిణీ చేశారు. మండల స్క్రీనింగ్ కమిటీ సభ్యుడు ఆలంకొండ నబిసాహెబ్, మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు కటారుకొండ మర్రి శ్రీరాములు తహసీల్దార్ రామసుబ్బయ్య, ఎంపీడీవో మురళీమోహనమూర్తి, వ్య వసాయాధికారి అబ్దుల్‌షఫి, ఎంఈవో కె.రామ్మోహన్, ఏఈలు వహీద్ సాహెబ్, ఇర్ఫాన్, అసిస్టెంట్ సీడీపీవో మద్దమ్మ, సూపర్‌వైజర్ శ్రీదేవి, వెలుగు ఏపీఎం వెంకటస్వామి, ఉపాధి ఏపీవో సీవీ రమణ, టీడీపీ నాయకులు నాయకులు బోయబొంతిరాళ్ళ రఫి, మాదాపురం గురుస్వామి, దస్తగిరి, టి.సుంకన్న, మండల కో-ఆప్షన్ సభ్యుడు మహబూబ్‌బాషా పాల్గొన్నారు.


రేషన్‌కార్డులు అందజేస్తున్న కేఈ జయన్న

'ధర్నాను విజయవంతం చేయండి'

వెల్దుర్తి, జనవరి 2: కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఈనెల 5న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోటారాముడు పిలుపునిచ్చారు. మంగళవారం వెల్దుర్తి పట్టణంలోని జడ్పీ అతిథి గృహం ఆవరణలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటారాముడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు గిరిజనులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రయత్నిస్తుండటం దారుణమన్నారు. ఈ సమావేశంలో గిరిజన సమాఖ్య మండల అధ్యక్షుడు శోభన్‌బాబు, కార్యదర్శి ఎల్లరాముడు, గౌరవ అధ్యక్షుడు సుంకన్న, ఉపాధ్యక్షుడు చిన్నరాజు, వెంకటేష్, పరశురాముడు పాల్గొన్నారు.

కర్నూలు సిటీ

'ఆర్ కృష్ణయ్యను తొలగించాం'

కర్నూలు(రాజ్‌విహార్), జనవరి 2: ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్యను విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడి స్థానం నుంచి తొలగించినట్లు సంఘం రాష్ట్ర జిల్లా కార్యదర్శులు ఉపేంద్ర, రామరాజు, కార్యదర్శులు సాయిబాబులు తెలిపారు. సంఘం కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. ఒక పార్టీ ఎమ్మెల్యేగా ఆయన ఉన్నందున ఉద్యోగుల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. అందుకే పదవి నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం

గ్లోబల్ ఎడ్జ్‌కు జీ పుల్లయ్య విద్యార్థులు


ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 2: గ్లోబల్ ఎడ్జ్ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో స్థానిక జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు ముగ్గురు ఉద్యోగాలు పొందారు. ఏడాదికి రూ.3 లక్షల వేతనం వీరు అందుకోనున్నట్లు కళాశాల కార్పొరేట్ వ్యవహారాల అధికారి గిరిధర్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు విడతలుగా పలు ప్రక్రియ ద్వారా జరిపిన నియామకాల్లో ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థినులు ప్రణతి, శిల్ప, తేజశ్విని ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కళాశాల చైర్మన్ జీవీఎం మోహన్‌కుమార్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, డీన్ ప్రేమ్‌కుమార్ ఎంపికైనవారిని అభినందించారు.

రంగన్న ఎన్నిక పట్ల హర్షం

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 2: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జి.రంగన్న ఎన్నిక కావడం పట్ల ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్ర, వర్సిటీ అధక్ష, కార్యదర్శులు రమేష్, కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జి.రంగన్న ఏఐఎస్ఎఫ్ నాయకుడుగా అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం హర్షణీయమని అన్నారు.

7న 5కే రన్: డీఎస్‌డీవో

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 2: ఈ నెల7వ తేదీన నిర్వహించే 5కే రన్ జయప్రదం చేయాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి కోరారు. డీఎస్ఏ స్టేడియంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ, జిల్లా స్థాయిలో సంప్రదాయ క్రీడాపోటీలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని ఆయన మంగళవారం తెలిపారు. కర్రాబిళ్ల, కోతికొమ్మచ్చి, తొక్కుడుబిళ్ల, ఒప్పులకుప్ప వయ్యారి భామ, బొంగరాలు, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, కారమ్స్, చెస్, త్రోబాల్, తాడాట, అథ్లెటిక్స్ పోటీలు జన్మభూమి కార్యక్రమంలో నిర్వహించాలని డీఎస్‌డీవో సూచించారు. 25 సంవత్సరాల లోపు, 25-50 సంవత్సరాల వరకు, 50 సంవత్సరాలు పైబడిన వారు మూడు విభాగాల్లో పాల్గొనవచ్చన్నారు. ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ నెల 7వ తేదీన జిల్లాలోని ప్రతి మండలంలో 5కే రన్ ఉంటుందని తెలిపారు. నోడల్ ఆఫీసర్, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, పీఈటీ, పీడీలు, క్రీడాసంఘాల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీఓ తెలిపారు. అలాగే కర్నూల్‌లో జరిగే 5కే రన్‌కు 1-10 వరకు స్థానాలు సాధించిన విజేతలకు చక్కని నగదు బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు.

ఆరు నెలలకే శిథిలం

కర్నూలు(ఎక్రైజ్): జనవరి, 2: నగరంలోని రాజ విహార్‌లో ఏర్పాటు చేసిన బస్ షెల్టర్లు ప్రయాణికులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. కుర్చీల కింద వున్న సిమెంట్ పరుపు శిథిలమైంది. కూర్చునేందుకు వీలు లేకుండా పోయింది. లక్షలాది రూపాయలు ఖర్చుచేసి ఏర్పాటు చేసినా.. ఆరు నెలలు గడవకనే ధ్వంసమయ్యాయి. రద్దీగా ప్రాంతంమైన రాజవిహార్ సెంటర్ వద్ద పాత బస్‌స్టాండ్‌లో అన్ని బస్‌లు ఆగుతాయి. కడప, విజయవాడ, నంద్యాల, ఆత్మకూరు, శ్రీశైలం, నందికొట్కూరు, డోర్నాల తదితర ప్రాంతాలతో

» అధ్వానంగా బస్ షెల్టర్లు

పాటు మరిన్ని మండలాలకు ఈ వైపునుండే బస్సులు వెళ్లాలి. రోజూ ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులు అక్కడే బస్సుల కోసం ఎదురు ఎదురు చూస్తారు. వారి కోసం ఏర్పాటు చేసిన షెల్టర్లు దెబ్బతినడంతో ఇబ్బంది ఎదురవుతోంది. కిడ్స్ వరల్డ్ సమీపంలో కూడా బస్ షెల్టర్ ఎందుకూ ఉపయోగ పడటం లేదు. పాడైపోయిన సిమెంటు పలకలను తొలగించి కొత్తవి వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.


బస్ షెల్టర్‌లో దెబ్బతిన్న ఫ్లోరింగ్

మరమ్మతులు చేయాలి

బస్‌షెల్టర్లను మరమ్మతులు చేయాలి. కూర్చునేందుకు సక్రమంగా కుర్చీలు లేవు. వృద్ధులు వస్తే కింద పడతారు. పిల్లలు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ఎవరూ కూర్చోవడం లేదు. ఉదయం సమయంలో కాలేజీలకు వెళ్లే విద్యార్థులు ఎక్కువగా వస్తారు. వారు కూడా ఇబ్బందులు పడుతున్నారు.

- హరిచంద్ర, ప్రయాణికుడు



ఇబ్బందులు పడుతున్నాం

రాజవిహార్‌లో ఏర్పాటు చేసిన బస్ షెల్టర్లలో ఇబ్బందులు తప్పడం లేదు. ఫ్లోరింగ్ దెబ్బతిన్న కారణంగా కూర్చోనేందుకు ఇబ్బందిగా ఉంటోంది. మహిళలు మరింత ఇబ్బంది పడుతున్నారు. అధికారులు మరమ్మతు చేయాలి.

- దానమయ్య, ప్రయాణికుడు



తక్షణమే జీతాలు ఇవ్వాలి: సీఐటీయూ


మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర నాయకుడు షడ్రక్

కర్నూలు(హాస్పిటల్), జనవరి 2: సెక్యూరిటీ గార్డులకు బకాయిపడ్డ వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు షడ్రక్ డిమాండ్ చేశారు. కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో నిరాహార దీక్షలు చేస్తున్న సెక్యూరిటీ గార్డులకు ఆయన మంగళవారం సంఘీభావం తెలిపారు. 6 నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, కాంట్రాక్టర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సమస్యను పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ మాణిక్యం డిమాండ్ చేశారు.

సీఈకి శుభాకాంక్షలు


చీఫ్ ఇంజనీరు పీరయ్యను కలిసిన విద్యుత్ ఉద్యోగులు

కర్నూలు(రాజ్‌విహార్), జనవరి 2: విద్యుత్ భవన్‌లో చీఫ్ ఇంజనీరు పీరయ్యను విద్యుత్ ఉద్యోగులు మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఈ టెక్నికల్ అయూబ్‌ఖాన్, డీఈఈలు వినాయక్ ప్రసాద్, సాదిక్, ఏడీఈ రంగస్వామి, ఏఈలు ఆనంద్‌దేవపాల్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి: సీపీఎం

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 2: గడియారం ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించి ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు నిర్మల, రశీద, అలివేలమ్మ, అరుణ కోరారు. జన్మభూమి - మా ఊరు గ్రామ సభలో ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కమిషనర్ హరినాథ్‌రెడ్డికి వారు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ ఆసుపత్రిలో కాన్పుల డాక్టర్ లేక మహిళలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్యులు, మందులు ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, కమిషనర్ హామీ ఇచ్చారు.


ఎమ్మెల్యే ఎస్వీ, కమిషనర్ హరినాథ్‌రెడ్డికి వినతిపత్రం

దళితులను బహిష్కరించిన వారిపై కేసు నమోదు చేయాలి: కేవీపీఎస్

కర్నూలు(ఎక్రైజ్), జనవరి 2: దళితులను గ్రామబహిష్కరణ చేసినవారిపై కేసు నమోదు చేయాలని కుల వివక్ష పోరాట సమితి నాయకులు ఆనంద్‌బాబు, నరసింహులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట మంగళవారం వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ రుద్రవరం మండలం నాగుల దిన్నె గ్రామంలో దళితులు శ్మశానవాటికలో గొయ్యి తీయలేదన్న కారణంగా గ్రామబహిష్కరణ చేశారని అన్నారు. దళితులు నివసించే కాలనీకి నీటి పైపులైను కట్ చేశారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులాల మధ్య చిచ్చు పెడుతున్నాయని అన్నారు. కాలనీకి కరెంటు కట్ చేయడం, నిత్యావసర సరుకులు దళితులకు అమ్మకూడదని చెప్పడం దారుణమని అన్నారు. ఈ విషయంలో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జయన్న, ఉరుకుందు, రంగస్వామి, నాగరాజు, అబ్బుత్, ప్రతాప్, రోషి, విజయ్, జనార్దన్ పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న కుల వివక్ష పోరాట సమితి నాయకులు

మూతబడ్డ క్లినిక్‌లు

కర్నూలు(హాస్పిటల్), జనవరి 2: కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేయనున్న జాతీయ వైద్య కమిషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఐఎంఏ చేపట్టిన సమ్మె విజయవంతమైంది. నగరంలో 400 క్లినిక్‌లు ఉదయం 6



నుంచి సాయంత్రం 6 గంటల వరకు మూతపడ్డాయి. వైద్య సేవలు బంద్ కావడంతో రోగులు ఇబ్బందిపడ్డారు. అయితే అత్యవసర కేసులకు మినహాయింపు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కర్నూలు బ్రాంచ్ కార్యదర్శి డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 2.77 లక్షల మంది ఐఎంఏ వైద్యులు సభ్యత్వం కల్గి ఉన్నారని వివరించారు. వీరందరు సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ప్రస్తుతం తీసుకొచ్చిన నేషనల్ మెడికల్ కమిషన్ యాక్ట్-2017లో 28 మంది సభ్యులు ఉంటారని, ఇందులో వైద్యంపై అవగాహన లేని వారిని సభ్యులుగా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఐఎంఏ సలహాలను స్వీకరించి ఎన్ఎంసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఐఎంఏ సూచించిన విధంగా సవరణ చేయాలని కోరారు. మంగళవారం పార్లమెంట్ ఆమోదించాల్సిన జాతీయ వైద్య కమిషన్ బిల్లు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటికి అప్పజెప్పినట్లు తెలిపారు. ఇది ఐఎంఏ విజయమని అన్నారు.